


epaper.vaartha.com WWW.VAARTHA.COM

తెలుగు జాతీయ దినపత్రిక

# వార్త

హైదరాబాద్ : fb.com/vaartha

PUBLISHED FROM HYDERABAD, VIJAYAWADA, VISAKHAPATNAM, RAJAHMUNDRY, KADAPA, NIZAMABAD, ONGOLE, WARANGAL, TIRUPATHI, ANANTAPUR, KURNOOL, KARIMNAGAR, MAHABUBNAGAR, KHAMMAM, NELLORE, NALGONDA, GUNTUR, TADEPALLIGUDEM,SRIKAKULAM

15-10-2022 శనివారం సంపుటి : 28 సంచిక : 255, పేజీలు : 10+4 వెల : 6.50


**కేంద్ర ఉద్యోగులకు 15% డిఎ పెంపు**

**టిడిపిలో చేరిన కాసాని జ్ఞానేశ్వర్**

2లో



## మాజీ ఎంపి బూర నర్సయ్య గౌడ్ బిజెపిలోకి!

### టిఆర్ఎస్ నుంచి మునుగోడు టిక్కెట్ దక్కకపోవడంపై అసంతృప్తి

### అమిత్‌షాతో భేటీ తర్వాత చేరే అవకాశం

**ప్రభాతవార్త ప్రధాన ప్రతినిధి, హైదరాబాద్,అక్టోబరు 14:** మునుగోడు ఉపఎన్నితో తెలంగాణలో పొలిటికల్ హీట్ మొదలైంది. ప్రధాన పార్టీల కన్నంతా మునుగోడుపైనే ఉంది. అసెంబ్లీ ఎన్నికలకు ఏడాది ముందుగానే రాష్ట్రంలో హైవోల్టేజ్ రాజకీయం నడుస్తోంది. ఇప్పుడు తాజాగా అధికార పార్టీ టిఆర్ఎస్‌కు భారీ షాక్ తగిలింది. టిఆర్ఎస్ నేత, భువనగిరి మాజీ ఎంపీ బూర నర్సయ్యగౌడ్ టిఆర్ఎస్ పార్టీకి గుడ్ బై చెప్పేలా ఉన్నారు. మునుగోడు ఉప ఎన్నికల్లో టిఆర్ఎస్ టికెట్‌ను ≫7

### మావోయిస్టులతో లింక్‌ల కేసు :

## మాజీ ప్రొఫెసర్ సాయిబాబా నిర్దోషి

### మరో ఐదుగురి విడుదలకు బాంబే హైకోర్టు ఆదేశం



**న్యూఢిల్లీ:** మావోయిస్టులతో సంబంధాలున్నాయనే ఆరోపణలతో జీవితఖైదు అనుభవిస్తున్న ఢిల్లీ యూనివర్సిటీ మాజీ ప్రొఫెసర్ డాక్టర్ జీఎన్ సాయిబాబాను బాంబే హైకోర్టు నాగ్‌పూర్ ధర్మాసనం నిర్దోషిగా తేల్చింది. ప్రస్తుతం నాగ్‌పూర్ సెంట్రల్ జైలులో శిక్ష అనుభ విస్తున్న ఆయనను తక్షణమే విడుదలచేయాలని అధికారులను ధర్మాసనం ఆదేశించింది. సాయిబాబాతోపాటు మరో ఐదుగురిని కూడా ఈ కేసులో నిర్దోషులుగా తేలుస్తూ న్యాయస్థానం తీర్పు ఇచ్చింది. ≫2



### ఆయిల్ కంపెనీ నష్టాలేగాని ఆడబిడ్డల కష్టాలు కేంద్రానికి కనిపించవా?

### సిలిండర్ ధర మూడురెట్లు పెంచి, సబ్సిడీలకు మంగళం పాడారు

### బిజెపి అంటే భారం అంతా జనంపై మోపే పార్టీ

### నిప్పులు చెరిగిన మంత్రి కెటిఆర్

# ప్రజలపై ఇంత భారమా?

**ప్రభాతవార్త ప్రధాన ప్రతినిధి, హైదరాబాద్,అక్టోబరు14:** కేంద్రంలోని నరేంద్ర మోడీ ప్రభుత్వం ఆడబిడ్డలపై మోపిన 42వేల కోట్ల రూపాయలకు పైగా గ్యాస్ సిలిండర్ భారానికి తగిన పరిహారం చెల్లించాలని టిఆర్ఎస్ వర్కింగ్ ప్రెసిడెంట్, మున్సిపల్ శాఖ మంత్రి కల్వకుంట్ల తారక రామారావు డిమాండ్ చేశారు. అంతర్జాతీయ మార్కెట్లో ధరల పెరుగుదలతో ఆయిల్ కంపెనీలకు నష్టం వస్తుందంటూ 22,000 కోట్ల రూపాయల ప్రత్యేక ప్యాకేజీని తాజాగా ప్రకటించిన ప్రధాని మోడీ అడ్డగోలుగా సబ్సిడీ ఎత్తేసి, గ్యాస్ సిలిండర్ ధరను పెంచి ఆడబిడ్డలపై మోపిన ఆర్థిక భారానికి ప్రత్యేక ప్యాకేజీ ఎందుకు ఇవ్వరని కెటిఆర్ ప్రశ్నించారు. ఈమేరకు శుక్రవారం ఓ ప్రకటన విడుదల చేశారు. నరేంద్రమోడీ ప్రధానమంత్రి కాక ముందు సుమారు 400 రూపాయల సిలిండర్ ధర ఉంటే ఈ రోజు అది 1100 దాటి పరుగులు తీస్తుందని కెటిఆర్ విమర్శించారు. 2014లో కేంద్రం ఒక్క సిలిండర్‌పైన 827 రూపాయలకు పైగా సబ్సిడీ ఇచ్చేదన్న కెటిఆర్, మోడీ పరిపాలనలో ఈరోజు సబ్సిడీ గుండు సున్నాగా మారిందన్నారు. మోడీ సారథ్యంలోని బిజెపి ప్రభుత్వం అధికారంలోకి వచ్చిన నాటినుంచి ఇప్పటిదాకా 170శాతం గ్యాస్ బుడ్డి రేట్లు పెంచి సబ్సిడీని సంపూర్ణంగా రద్దు చేసిందన్నారు. గత రెండు సంవత్సరాలలోనే సుమారు 42వేల కోట్లకు పైగా సబ్సిడీ భారాన్ని సామాన్య జనంపైకి నెట్టిన కేంద్రం, తాజాగా ఆయిల్ కంపెనీలకు మాత్రం ప్రత్యేక ప్యాకేజీని ప్రకటించిందన్నారు. 2014కి ముందు కేవలం నాలుగువందల సిలిండర్ ధర ఉంటేనే అప్పటి ప్రధానిపైన విమర్శలు చేసిన ప్రధాని, ఇప్పుడు మోడీ దేశ ప్రజలకు ఏమని సమాధానం చెప్తారని కెటిఆర్ ప్రశ్నించారు. ప్రపంచంలోనే అత్యధిక ధరకు సిలిండర్‌ను దేశ ప్రజలకు అమ్ముతున్న ప్రధాని మోడీ అని, సిలిండర్ ధర విషయంలో విశ్వగురువుగా ≫2



## నవంబర్ 12న హిమాచల్ ఎన్నికలు

### డిసెంబరు 8న ఓట్లలెక్కింపు

### సిఇసి రాజీవ్ కుమార్

**న్యూఢిల్లీ, అక్టోబరు 14:** దేశంలోని రెండురాష్ట్రాలకు ఎన్నికల షెడ్యూలు ప్రకటించాల్సిన కేంద్ర ఎన్నికల సంఘం శుక్రవారం ఒకే ఒక్కరాష్ట్రానికి ఎన్నికల షెడ్యూలును ప్రకటించింది. హిమాచల్‌ప్రదేశ్ అసెంబ్లీకి ఎన్నికలు వచ్చేనెల 12వ తేదీ జరుగుతాయని, డిసెంబరు 8వ తేదీ ఓట్లలెక్కింపు జరుగుతుందని కేంద్ర ఎన్నికల ప్రధాన కమిషనర్ రాజీవ్‌కుమార్ తెలిపారు. అయితే ఈ రాష్ట్రంతోపాటే 2017లో గుజరాత్ అసెంబ్లీకి కూడా ఎన్నికలు జరిగాయి. రెండు రాష్ట్రాలకు కలిపి ఎన్నికల ≫2

## మహిళల నైట్‌షిఫ్ట్‌లకు ప్రభుత్వం అనుమతి

### 17 నుంచి అమలులోకి

**హైదరాబాద్, అక్టోబరు 14, ప్రభాతవార్త:** తెలంగాణలోని ప్రైవేటు కంపెనీలు, సంస్థలు, దుకాణాల్లో నిర్ధేశిత షరతులకు అనుగుణంగా మహిళా ఉద్యోగులు రాత్రి పూట విధులు నిర్వర్తించేందుకు రాష్ట్రప్రభుత్వం అనుమతినిస్తూ నిర్ణయం తీసుకుంది. ఈ నెల 17వ తేదీ నుండి ఇది అమల్లోకి రానుంది. సరళతర వాణిజ్య విధానంలో భాగంగా రాత్రి 8.30 గంటల నుండి ఉదయం 6 గంటల వరకూ మహిళా ఉద్యోగులు ≫2

# పెండింగ్ ఓటర్ జాబితా నిలిపివేత

### • హైకోర్టు ఆదేశం • మునుగోడు ఎన్నికల జాబితా నివేదిక కోర్టుకు సమర్పించిన ఎన్నికల అధికారి • విచారణ 21కి వాయిదా



**ప్రభాతవార్త ప్రధాన ప్రతినిధి, హైదరాబాద్, అక్టోబరు14 :** మునుగోడులో చేపట్టిన ఓటర్ల నమోదు ప్రక్రియలో అక్రమాలు జరిగాయని దాఖలైన పిటీషన్‌పై హైకోర్టులో విచారణ జరిగింది. మునుగోడులో ఓటర్లు అసాధారణంగా పెరిగినట్లు కనిపించడం లేదని ఉన్నత న్యాయస్థానం అభిప్రాయం వ్యక్తం చేసింది. మునుగోడు ఉపఎన్నిక నేపథ్యంలో ఆ నియోజకవర్గంలో చేపట్టిన ఓటర్ల నమోదు ప్రక్రియలో అక్రమాలు చోటు చేసుకున్నాయని బిజెపి దాఖలు చేసిన పిటీషన్‌పై హైకోర్టులో విచారణ జరిగింది. మునుగోడు ఓటర్ల జాబితా సవరణపై రాష్ట్ర ప్రధానఎన్నికల అధికారి హైకోర్టుకు నివేదిక సమర్పించారు. 2018 అక్టోబర్ 12న మునుగోడులో 2,14,847 ఓటర్లు ఉన్నారు. ఈనెల 11వ తేదీ నాటికి మునుగోడు ఓటర్ల సంఖ్య 2,38,759కి చేరింది. 25,013 మంది కొత్త ఓటర్లు దరఖాస్తు చేసుకున్నారు. ఎన్నికల సంఘం పేర్కొన్న ప్రకారం, కొత్తగా దరఖాస్తు చేసుకున్న వాటిలో 12,249 కొత్త ఓటర్లకు ఓటుహక్కు కల్పించి.. మిగతా 7247 తిర ≫2






శుక్రవారం అహ్మదాబాద్‌లోని సబర్మతి ఆశ్రమంలో గాంధీజీ విగ్రహం వద్ద నివాళులర్పిస్తున్న ఉపరాష్ట్రపతి జగ్‌దీప్ ధన్‌ఖడ్

# జాబితా నిలిపివేత

>> స్కరించారు. మరో 5517 ఫారం-6లు పెండింగ్‌లో ఉన్నాయి.మునుగోడు ఓటరు జాబితా సవరణ నేటితో పూర్తవుతుందని రాష్ట్ర ఎన్నికల అధికారి నివేదికలో పేర్కొన్నారు. వాదనలు విన్న ధర్మాసనం...మునుగోడులో ఓటర్లు అసాధరణంగా పెరినట్లు కలిపించడం లేదని అభిప్రాయం వ్యక్తం చేసింది. పెండింగ్‌లో ఉన్న ఓటర్ల ప్రక్రియను నిలిపేయాలని పిటీషనర్ కోరారు. పిటీషనర్ వాదనలతో ఏకీభవించిన న్యాయస్థానం పెండింగ్‌లో ఉన్న ఓటరు జాబితా ప్రక్రియను నిలిపివేయాలని ఎన్నిల సంఘాన్ని ఆదేశించింది. ఇదే సమంలో ఓటర్ల జాబితా ప్రకటించకుండా ఆదేశాలివ్వాలన్న అంశంపై ఉన్నత న్యాయస్థానం నిరాకరించింది. సవరించిన ఓటరు జాబితాను సమర్పించాలని రాష్ట్ర ఎన్నికల సంఘాన్ని ఆదేశిస్తూ... విచారణను ఈనెల 21కి వాయిదా వేసింది. మునుగోడు కొత్త ఓటర్ల నమోదుపై హైకోర్టు ఇచ్చిన తీర్పును రాష్ట్ర బిజెపి నేతలు స్వాగతించారు. బిజెపి అధికార ప్రతినిధి రచనా రెడ్డి మాట్లాడుతూ అధికార పార్టీ తీరుపై విమర్శలు చేశారు. ఉప ఎన్నికలో 25వేల ఓట్లను ఒకేసారి డంపు చేయాలని టిఆర్ఎస్ కుట్ర చేసిం దని ఆరోపించారు. నియోజకవర్గంతో సంబంధం లేనివారిని ఓటర్లుగా నమోదు చేయించారని, అధికార యంత్రాంగంపై ఒత్తిడి చేస్తోంద న్నారు. బిజెపి అడ్డుకోకుండే 25వేల బోగస్ ఓట్లు నమోదు అయ్యేవని ఆమె పేర్కొన్నారు.



శుక్రవారం మునుగోడులో నామినేషన్ పత్రాలు దాఖలు చేస్తున్న కాంగ్రెస్ అభ్యర్థి పాల్వాయి స్రవంతి

# ఇంత భారమా?

>> నిలిచారని ఎద్దేవా చేశారు.

మోడీ హయాంలో అడ్డగోలుగా పెరిగిన సిలిండర్ ధరతో దేశంలో రెండు కోట్ల 11 లక్షల వినియోగ దారులు కనీసం ఒక్క సిలిండర్ కూడా తీసుకోలేక పోతున్నారని కెటిఆర్ చెప్పారు. దేశంలో ఉన్న రూ.39 కోట్ల గ్యాస్ కనెక్షన్దారులపై గత సంవత్సరంలోనే 42వేల కోట్ల రూపాయల సబ్సిడీ భారాన్ని కేంద్రంలోని బిజెపి ప్రభుత్వం మోపిందన్నారు. దురదృష్ట వశాత్తు గత రెండు సంవత్సరాలు కరోనా సంక్షోభం,లాక్డౌన్‌తో మధ్య తరగతి ప్రజల ఆదాయాలు భారీగా తగ్గినా పట్టించుకోని బిజెపి ప్రభుత్వం ధరలను పెంచి ఆయా వర్గాలను దోచుకోవడం ఆపలేదన్నారు. ద్రవ్యోల్బణాన్ని కట్టడి చేయలేని దౌర్భాగ్యపు బిజెపి పాలనలో ధరలు దండయాత్ర చేస్తూ ప్రజల జీవితాలను అతలాకుతలం చేస్తున్నాయని కెటిఆర్ మండిపడ్డారు.

అంతర్జాతీయంగా ధరలు పెరిగిన నేపథ్యంలో కార్పొరేట్ కంపెనీలకు ప్రత్యేక ప్యాకేజీ ఇచ్చిన కేంద్ర ప్రభుత్వం అలాంటి సమాంతర ప్యాకేజీ లేదా సబ్సిడీని సిలిండర్ వినియోదారులకు కూడా చేయాలని కెటిఆర్ కోరారు.

ఆర్థిక సహాయం కేవలం అయిల్ కంపెనీలకేనా, ఆడబిడ్డలపై కనికరం లేదా అని కేంద్రంలోని బిజెపి ప్రభు త్వాన్ని కెటిఆర్ ప్రశ్నించారు. కార్పొరేట్ కంపెనీ లకు దేశ సంపదను దోచి పెట్టడాన్నే ఆశయంగా మార్చుకున్న బిజెపికి ఆయిల్ కంపెనీల నష్టాలే తప్ప ఆడబిడ్డల కష్టాలు కనిపించడం లేదా? అని కెటిఆర్ ప్రశ్నించారు. అడ్డగోలుగా పెంచిన సిలిండర్ ధరలు, అడ్డూ అదుపు లేని పెట్రో ధరలతో పాటు ఆకాశాన్నంటుతున్న నిత్యావసరాల ధరలతో దేశ ప్రజలకు మోడీ సారథ్యంలోని బిజెపి ప్రభుత్వం నరకం చూపిస్తోందన్నారు. నరేంద్ర మోడీ అసమర్థ విధానాలను అర్థం చేసుకున్న దేశ మహిళల కోసం మోయలేని భారం మోపే వాడే మోడీ అని బలంగా నమ్ముతున్నారని కెటిఆర్ ఎద్దేవా చేశారు.

మోడీ కావాలో, సబ్సిడీ కావాలో దేశ ప్రజలు తెలుసుకోవాల్సిన తరుణం ఇదే అని కెటిఆర్ అన్నారు. గ్యాస్ బండ పైన సబ్సిడీ అడిగితే ఏడాదికి మూడు సిలిండర్లు సరిపోవా? అని కేంద్ర మంత్రి నిర్మలా సీతారామన్ వెక్కిరించినట్లు మాట్లాడటం మధ్యతరగతి ప్రజలు ముఖ్యంగా మహిళా లోకంపై బిజెపికి ఉన్న చులకన భావానికి అద్దం పడుతుందని కెటిఆర్ విమర్శించారు. దేశ జనాభాలో సగం ఉన్న మహిళలు తలచుకుంటే బిజెపి ప్రభుత్వానికి నూకలు చెల్లుతాయని,గ్యాస్ భారాన్ని ధరల భారాన్ని ఇంకా భరించలేమంటూ బిజెపి ఘోరాలను ఇక సహించమంటూ మహిళలు తీర్మానం చేయాలని పిలుపునిచ్చారు. బీహార్ నుంచో,బెంగాల్ నుంచో కాదు, పేద మధ్యతరగతి మహిళల వంటింట్లో నుంచే బిజెపి పతనం' షురూ కావాలన్నారు.

భారతీయ జనతా పార్టీ అంటేనే భారం అంతా జనంపై మోపే పార్టీగా మారిందని కెటిఆర్ విమర్శించారు.

# కేంద్ర ఉద్యోగులకు 15% డిఎ పెంపు

## దీపావళి కానుక

**న్యూఢిల్లీ:** కేంద్ర ప్రభుత్వ ఉద్యోగులకు దీపావళికి ముందే శుభవార్త. 15 శాతంమేర డియర్‌నెస్ అలవెన్స్(డిఎ) పెంచుతున్నట్లు కేంద్ర డిపార్ట్‌మెంట్ ఆఫ్ ఎక్స్ పెండీచర్(డిఒఇ) ఓ ప్రకటనలో తెలిపింది. 5వ,6వ వేతన కమిషన్ వేతనాలు పొందుతున్న ఉద్యోగులకు ఈ పెంపు వర్తిస్తుంది. ఈ ఏడాది జులై 1 నుంచే పెంచిన డిఎ అమలులోకి రానున్నది. డిఒఇ ఇచ్చిన వివరాలమేరకు 6వ వేతన సంఘం పేస్కేల్ పొందుతున్నవారికి ప్రస్తుత మూలవేతనంపై లభిస్తున్నది 203 శాతం కాగా, అది ఇప్పుడు 212 శాతంగా ఉండనున్నది. 5వ వేతన సంఘం పేస్కేల్ పొందుతున్నవారికి ప్రస్తుత మూలవేతనంపై లభిస్తున్నది 381 శాతం కాగా, అది ఇప్పుడు 396 శాతంగా ఉండనున్నది. 7వ వేతన సంఘం పేస్కేల్ పొందుతున్న ఉద్యోగులకు ఇప్పటికే డిఎ పెంచుతూ (ఈ ఏడాది సెప్టెంబర్ 28న) నిర్ణయాన్ని కేంద్ర ప్రభుత్వం వెల్లడించింది.

## లిక్కర్ స్కాం: ఇడి దాడులు

**న్యూఢిల్లీ, అక్టోబరు 14:** లిక్కర్‌స్కాంకు సంబంధించి ఎన్‌ఫోర్స్‌మెంట్ డైరెక్టరేట్ శుక్రవారం నాలుగోసారి మళ్లీ దాడులు చేసింది. దేశవ్యాప్తంగా 25 ప్రాంతాల్లో ఈ సోదాలు దాడులు నిర్వహించింది. ఢిల్లీ ఎక్సైజ్‌పాలసీ కేసుకు సంబంధించి ఈ సోదాలునిర్వహించడంతో మళ్లీ మద్యం వ్యాపారుల్లో గుబులు బయలుదేరింది. కొంతమంది మద్యం వ్యాపారుల కేంద్రాల్లో కూడా ఈ దాడులు జరిగాయి.

## టిడిపిలో చేరిన కాసాని జ్ఞానేశ్వర్

**ప్రభాతవార్త ప్రధాన ప్రతినిధి, హైదరాబాద్,అక్టోబర్ 14:** తెలంగాణ ముదిరాజ్ మహాసభ అధ్యక్షుడు కాసాని జ్ఞానేశ్వర్ ముదిరాజ్ తెలుగుదేశం పార్టీలో చేరారు. టిడిపి జాతీయ అధ్యక్షుడు చంద్రబాబు సమక్షంలో హైదరాబాద్‌లోని ఆయన నివాసంలో కాసాని జ్ఞానేశ్వర్ టిడిపిలో చేరారు. జ్ఞానేశ్వర్‌కు చంద్రబాబు టిడిపికండువాకప్పి పార్టీలోకి ఆహ్వానించారు. కాసాని 2018 తెలంగాణ అసెంబ్లీ ఎన్నికల్లో సికింద్రాబాద్ నుంచి కాంగ్రెస్ అభ్యర్థిగా పోటీ చేసిఓడిపోయారు. కాసాని గతంలో ఎమ్మెల్సీగా, రంగారెడ్డి జిల్లా పరిషత్ చైర్మన్‌గా పనిచేశారు.

# అనుమతి

>> విధులు నిర్వర్తించేందుకు అవకాశం కల్పిస్తూ కార్మిక శాఖ శుక్రవారం దీనికి సంబంధించి ఉత్తర్వులు జారీ చేసింది. అయితే ఇందుకు మహిళా ఉద్యోగుల అంగీకారం తప్పనిసరి చేసింది. మహిళా ఉద్యోగులు తాము పనిచేసే కార్యాలయాలకు వెళ్లేందుకు, తిరిగి వచ్చేందుకు ఉచితంగా రవాణా సదుపాయం కల్పించాలని స్పష్టం చేసింది. మహిళా ఉద్యోగులను తరలించే వాహనాలకు జీపీఎస్ వ్యవస్థను తప్పనిసరి చేసింది. మహిళా ఉద్యోగులకు రాత్రి విధులు రొటేషన్ విధానాన్ని అమలు చేయాలని, కనీసం ఐదుగురు మహిళా ఉద్యోగులు విధుల్లో ఉండేలా చూడటం, కార్యాలయాల్లో అవసరమైన సదుపా యాలు కల్పించడంతో పాటు, లైంగిక వేధింపుల నుండి భద్రతా చర్యలు తీసుకోవాలని సూచించింది. అదేవిధంగా ప్రసవానికి ముందు, తర్వాత కనీసం 16 వారాల పాటు మహిళా ఉద్యోగులకు రాత్రి విధులు అప్పగించరాదని తెలిపింది. రాత్రి సమయాల్లో మహిళా ఉద్యోగులకు భద్రతగా తగినంత మంది సెక్యూరిటీ గార్డులు ఉండేలా చర్యలు తీసుకోవాలని ఆ ఉత్తర్వుల్లో పేర్కొంది. ఈ నిబంధనలు పాటించని సంస్థల రిజిస్ట్రేషన్, మహిళా ఉద్యోగులకు రాత్రి విధులకు ఇచ్చిన అనుమతులను రద్దు చేస్తామని స్పష్టం చేసింది.

# గ్రూప్-1 ప్రిలిమినరీ పరీక్షకు ఏర్పాట్లు పూర్తి

## పరీక్ష సమయానికి 15 నిమిషాల ముందే కేంద్రానికి చేరుకోవాలి

### టిఎస్‌పిఎస్సీ కార్యదర్శి అనితా రామచంద్రన్

**హైదరాబాద్, అక్టోబరు 14, ప్రభాతవార్త:** తెలంగాణ రాష్ట్రంలో మొదటిసారిగా నిర్వహిస్తున్న గ్రూప్-1 ప్రిలిమినరీ పరీక్షకు ఏర్పాట్లు పూర్తి చేసినట్టు తెలంగాణ స్టేట్ పబ్లిక్ సర్వీస్ కమిషన్(టీఎస్‌పీఎస్సీ) కార్యదర్శి అనితా రామచంద్రన్ తెలిపారు. రాష్ట్రంలోని 33 జిల్లాల్లో పరీక్షను నిర్వహిస్తున్నట్టు తెలిపారు. ఏప్రిల్‌లో జారీ చేసిన గ్రూప్-1 నోటిఫికేషన్‌కు 3,80,081 మంది దరఖాస్తు చేసుకున్నట్టు తెలిపారు. వారిలో శుక్రవారం సాయంత్రం వరకు 3,20,327 మంది తమ ప్రిలిమినరీ పరీక్షకు సంబంధించిన హాల్ టికెట్లను డౌన్‌లోడ్ చేసుకున్నట్టు తెలిపారు. ప్రిలిమినరీ పరీక్షను ఈ నెల 16న ఉదయం 10.30 గంటల నుంచి మధ్యాహ్నం 1 గంటల వరకు నిర్వహిస్తున్నట్టు తెలిపారు. పరీక్షను 150 మార్కులకు జనరల్ స్టడీస్, మెంటల్ ఎబిలిటీలో ప్రశ్నలు ఇవ్వనున్నట్టు చెప్పారు. పరీక్షా కేంద్రంలోని అభ్యర్థులను ఉదయం 8.30 గంటల నుంచే అనుమతిస్తామన్నారు. పరీక్షకు 15 నిమిషాల ముందే పరీక్షా కేంద్రం గేట్లు మూసివేయబడతాయని.. కాబట్టి అభ్యర్థులు 15 నిమిషాలు ముందుగానే పరీక్షా కేంద్రానికి చేరుకోవాలని సూచించారు. అభ్యర్థుల హాల్ టికెట్స్‌లో ఫోటో సరిగా కన్పించకపోతే మూడు పాస్‌పోర్ట్‌సైజ్ ఫోటోలను తీసుకొని.. గెజిటెడ్ అధికారితో సంతకం చేయించుకొని పరీక్షా కేంద్రంలోని ఇన్విజిలేటర్‌కు ఇవ్వాల్సి ఉంటుందని పేర్కొన్నారు. అభ్యర్థులు బూట్లను ధరించరాదన్నారు. మెహందీ పెట్టుకోవడం.. ఆభరణాలను ధరించడం అనుమతి లేదని స్పష్టం చేశారు. అభ్యర్థులు ఒక రోజు ముందుగానే తమకు కేటాయించిన పరీక్షా కేంద్రాలను చూసుకొని రావాలని సూచించారు. ఇప్పటి వరకు హాల్ టికెట్లను డౌన్‌లోడ్ చేసుకోని వారు.. వెంటనే డౌన్‌లోడ్ చేసుకోవాలని.. చివరి నిమిషంలో టెన్షన్ పడకుండా తగిన జాగ్రత్తలు తీసుకోవాలన్నారు. అభ్యర్థులు తమకు ఐడెంటీ కోసం ఏదో ఒక ప్రభుత్వ గుర్తింపు కార్డును తమ వెంట తీసుకెళ్లాలని సూచించారు. పాన్‌కార్డు, పాస్‌పోర్టు, ఆధార్ కార్డు, డ్రైవింగ్ లైసెన్స్, ప్రభుత్వ ఉద్యోగి గుర్తింపు కార్డు ఇలాంటి వాటిల్లో ఏదో ఒకటి ఒరిజినల్ కార్డును తీసుకెళ్లాలని సూచించారు.

## రాష్ట్రంలో తాజా కేసులు 87

**ప్రభాతవార్త ప్రధాన ప్రతినిధి, హైదరాబాద్,అక్టోబరు 14:** రాష్ట్రంలో కరోనా పాజిటీవ్ కేసులు మెల్లగా తగ్గుతున్నాయి. శుక్రవారం సాయంత్రం వరకు ఒక్క రోజులో 87 కేసులు నమోదైనట్లు వైద్య ఆరోగ్యశాఖ తెలిపింది. ఇప్పటివరకు రాష్ట్రంలో 8,38,950పాజిటీవ్ కేసులు నమోదయ్యాయి. గడిచిన 24గంటల్లో కరోనావల్ల మృతి చెందినట్లుగా నమోదు కాలేదు. రాష్ట్రంలో ఇప్పటివరకు మృతి చెందిన వారి సంఖ్య 4111 వరకు చేరింది. ఒక్క రోజులో 9830మందికి పరీక్షలు నిర్వహిం చారు.

## వారం - వర్జ్యం

15-10-2022 శనివారం
శ్రీ శుభకృత్ నామ సంవత్సరం, దక్షిణాయనం
ఆశ్వయుజ మాసం, కృష్ణ పక్షం, కార్తి చిత్త
షష్ఠి తె.05-02; మృగశిర రా.10-49
వర్జ్యం లేదు
రా.కా.ఉ.9-00-10.30 వ
యమగండం మ.1-30 ల 3-00 వ
దుర్ముహూర్తం ఉ.6-00 ల 7-36 వ

# సాయిబాబా నిర్దోషి

>> వారిలోఎవరైనా వేరేకేసుల్లో నిందితులుగా లేనిపక్షంలో తక్షణమే వారందరినీ విడుదల చేయాలని కోర్టు ఆదేశించింది. మావోయిస్టులతో లింకులున్నాయనే ఆరోపణలతో 2014 మే నెలలో సాయిబాబాతోపాటు ఓ జర్నలిస్ట్, జెఎన్‌యుకు చెందిన ఓ విద్యార్థిసహా మొత్తం ఆరుగురిని మహారాష్ట్ర పోలీసులు అరెస్ట్ చేశారు. ఓవైపు ప్రొఫెసర్‌గా పని చేస్తూనే నిషేధిత మావోయిస్ట్ పార్టీకి సహకరిస్తున్నారని సాయిబాబాపైనా, మిగతా నిందితులపైనా పోలీసులు అభియోగాలు మోపారు. చట్టవ్యతిరేక కార్యకలాపాల నిరోధక చట్టం(యుఎపిఎ)తోపాటు ఐపిసి కింద వారిపై కేసులు నమోదయ్యాయి. 2017 మార్చిలో వారందరికీ జీవిత ఖైదు విధిస్తూ గడ్చిరోలీలోని సెషన్స్ కోర్టు తీర్పు ఇచ్చింది. జీవితఖైదును సవాల్ చేస్తూ సాయిబాబాతోపాటు మిగతావారంతా బాంబే హైకోర్టులో పిటిషన్లు దాఖలు చేశారు. వారి పిటిషన్లపై జస్టిస్ రోహిత్ దియో, జస్టిస్ అనిల్ పన్సారేలతో కూడిన నాగ్‌పూర్ బెంచ్ విచారణ జరిపి శుక్రవారం తీర్పు వెల్లడించింది. 2014లో సాయిబాబా అరెస్ట్ తర్వాత ఆయన్ని ఢిల్లీ యూనివర్సిటీ ఉద్యోగం నుంచి సస్పెండ్ చేసింది. గతేడాది పూర్తిగా విధుల నుంచి తొలగించింది. ఇప్పుడు ఆయన నిర్దోషి అని హైకోర్టు తేల్చినందున తిరిగి విధుల్లోకి తీసుకుంటారా..? లేదా..? అన్నది తేలాల్సిఉంది. సాయిబాబా..90 శాతం శారీరక వైకల్యంతో కొంతకాలంగా వీల్‌చైర్‌కే పరిమితమయ్యారు.

# హిమాచల్ ఎన్నికలు

>> షెడ్యూలు ప్రకటిస్తారని రాజకీయ వర్గాల్లో భారీ ఎత్తున అంచనాలు నెలకొన్నాయి. అయితే కేవలం హిమాచల్‌ప్రదేశ్‌కు మాత్రమే ఎన్నికల షెడ్యూలు ప్రకటించి ప్రధానిమోడీ, హోంమంత్రి అమిత్‌షాల స్వరాష్ట్రం అయిన గుజరాత్‌లో ఎన్నికల షెడ్యూలును ప్రకటించకపోవడంపై విపక్షాలనుంచి విమర్శలు వెల్లువెత్తాయి. ఇదిలా ఉంటే రాజీవ్‌కుమార్ మాత్రం రెండు రాష్ట్రాల అసెంబ్లీల కాలపరిమితి ముగింపు తేదీలు వేరువేరుగా ఉన్నందువల్లనే గుజరాత్‌పై నిర్ణయం తీసుకోలేదని ప్రకటించారు. హిమాచల్‌ప్రదేశ్ అసెంబ్లీలో 68 స్థానాలు ఉంటే 35స్థానాలతో ఉన్న పార్టీ మెజార్టీ సాధించినట్లే. ఈ అసెంబ్లీ కాలపరిమితి జనవరి 8వ తేదీతో ముగుస్తుంది. ఇక గుజరాత్ అసెంబ్లీ కాలపరమితి వాస్తవానికి ఫిబ్రవరి 18వ తేదీ వరకూ గడువు ఉంది. ఈ కాలపరిమితి ఆరేళ్లలోపు ఉంటే రెండింటికీ కలిపి ఎన్నికలు నిర్వహిస్తారు. లేనిపక్షంలో ఒక్క రాష్ట్రానికి మాత్రమే ఎన్నికలు నిర్వహించాల్సి ఉంటుందని ఎన్నికల కమిషనర్ తెలిపారు.

ఈ రెండురాష్ట్రాల అసెంబ్లీ కాలపరిమితి ముగింపుమధ్య 40 రోజుల వ్యవధి ఉంది. అందువల్లనే కేవలం హిమాచల్‌ప్రదేశ్ అసెంబ్లీకి మాత్రమే షెడ్యూలు విడుదలచేసారు. కనీసం 30 రోజుల గ్యాప్ ఉంటే ఎలాంటి ప్రభావం ఉండదని కుమార్ తెలిపారు. నిబంధనలు ఉల్లంఘన జరిగిందన్న విమర్శలను ఆయన కొట్టివేసారు. మంచుకురిసే కాలం వచ్చేలోపే ఎన్నికలు నిర్వహించాలని అందువల్లనే హిమాచల్‌ప్రదేశ్ ఎన్నికలకు వాతావరణం కూడా లింక్ అయి ఉందన్నారు. రెండురాష్ట్రాలకు ఎన్నికలు నిర్వహణ అనేది వేరువేరుగా నిర్వహించడం అనేది రెండోసారి అనితెలుస్తోంది. గతంలో 2017లో ఎన్నికల సంఘం రెండింటికీ విభజించడంపట్ల విమర్శలు ఎదుర్కొంది. స్వరాష్ట్రం అయిన గుజరాత్‌కు ప్రధానిమోడీ వరాలు కురిపించేందుకు వెసులుబాటు కల్పించారని ఎన్నికల సంఘంపై విమర్శలు వెల్లువెత్తాయి.అయినాకూడా ముఖ్య ఎన్నికల కమిషనర్ ఎకెజోతి జాప్యం సమర్థించుకున్నారు. వరదలు, వర్షాలు, ప్రకృతి వైపరీత్యాల కారణంగా రాష్ట్రం ఎక్కువరోజులు ఎన్నికల నియమావళి పరిధిలో ఉంచలేమి అందువల్లనే ఎన్నికలు నిర్వహిస్తున్నట్లు ఆయన ప్రకటించారు. ఈసారి అయితే నియమావళి తేదీల్లో భారీ తేడా కనిపిస్తోంది. అందువల్లనే ఒక్కరాష్ట్రానికి మాత్రమే ఎన్నికలు నిర్వహించేందుకు సంఘం ముందుకువచ్చింది. అలాగే ప్రభుత్వాలు కూడా 70 రోజులకు ముందు ప్రభుత్వపరంగా హామీలు గుప్పించేందుకు వీలుకలుగుతోంది. హిమాచల్‌ప్రదేశ్‌లో నెలరోజులపాటు పోలింగ్, ఓట్లలెక్కింపుమధ్య వ్యవధి ఉండటంపైనా విమర్శలు వచ్చాయి. గుజరాత్ అసెంబ్లీ ఎన్నికలపై ప్రభావం పడకుండా ఉండేందుకే ఈ వ్యవధిని పెంచినట్లు విపక్షాలుపేర్కొంటున్నాయి. హిమాచల్‌ప్రదేశ్ అసెంబ్లీ ఎన్నికల్లో ఇప్పటివరకూ బిజెపి 44 స్థానాలు గెలిచింది. కాంగ్రెస్ పార్టీ 21, స్వతంత్రులు ఇద్దరు, సిపిఎం ఒకస్థానం గెలుచుకుంది. బిజెపి కి 48.79 శాతం ఓట్లు లభించాయి. కాంగ్రెస్ పార్టీ 41.68 శాతం స్వతంత్రులు 6.34శాతంగా ఉన్నాయి. ఈసారి అరవింద్ కేజ్రీవాల్ ఆమ్ ఆద్మీపార్టీ విజృంభిస్తోంది. అందువల్ల ఈసారి హిమాలయాల రాష్ట్రంలో ముక్కోణపుపోటీ తప్పదన్న భావన ఎదురవుతోంది. హిమాచల్ ప్రదేశ్ పంజాబ్‌కు సరిహద్దుల్లోనే ఉంది. 55 లక్షలమంది అర్హతకలిగిన ఓటర్లు ఉన్నారు. 1.86 లక్షలమంది మొదటిసారి ఓటర్లుగా నమోదయినవారున్నారు. 1.22 లక్షలమంది 80ఏళ్లకు పైబడినవారుంటే 100ఏళ్లకు పైబడిన వారు 1100మందికిపైగా ఉన్నారు. ఎన్నికల నోటిఫికేషన్ ఈనెల 18వ తేదీ విడుదలవుతుంది. నామినేషన్లకు చివరితేదీ ఈనెల 25కాగా పరిశీలన 27వ తేదీ చేస్తారు.

నామినేషన్ల ఉపసంహరణకు చివరితేదీ ఈనెల 29 కాగా పోలింగ్‌జరిగే తేదీ వచ్చేనెల 12వ తేదీకాగా ఓట్లలెక్కింపు డిసెంబరు 8వ తేదీ జరుగుతుందని ఎన్నికల సంఘం ప్రకటించింది. హిమాచల్ ఓటర్లకోసం నోయువర్ కాండిడేట్ యాప్‌ను వెలుగులోకి తెచ్చారు. ఈ యాప్‌లో అభ్యర్థుల ఆస్థులు, అప్పులు, క్రిమినల్‌రికార్డులు, ఆతడు, లేదా ఆమెకు సంబంధించిన పూర్తి సమాచారం ఓటర్లు తెలుసుకోవచ్చని సిఇసి రాజీవ్‌కుమార్ తెలిపారు. 80 ఏళ్లపైబడిన వారికి వికలాంగులు, కొవిడ్‌రోగులకు పోస్టల్ బ్యాలెట్లను అందుబాటులో ఉంచినట్లు తెలిపారు. మొత్తం ఎన్నికల ప్రక్రియను విడియో చిత్రీకరణచేస్తామని రాజీవ్‌కుమార్ తెలిపారు.మహిళా పోలింగ్‌కేంద్రాల్లో కేవలం మహిళలే ఉంటారని, భద్రతా సిబ్బందికూడా మహిళలే ఉంటారని తెలిపారు. ప్రతి అసెంబ్లీ నియోజకవర్గంలో పూర్తిగా మహిళలతోనే నిర్వహించే పోలింగ్‌కేంద్రం ఒక్కొక్కటి ఏర్పాటు చేస్తున్నట్లు తెలిపారు. ఓటింగ్ తక్కువగా ఉన్న పోలింగ్‌కేంద్రాలను తాము గుర్తించామని ఓటర్లను చైతన్యపరిచి పోలింగ్‌కేంద్రాలకు వచ్చేవిధంగా చర్యలుచేపట్టినట్లు తెలిపారు.

## వార్తాఫలం

**మేషం:** శారీరక, మానసిక అలసటకు లోనవుతారు. దేశాంతర ప్రయాణ సూచనలు.

**వృషభం:** కీర్తి ప్రతిష్ఠలు లభిస్తాయి. విద్యార్థులకు శుభ యోగం. ధన వృద్ధి.

**మిథునం:** సాహితీ సభలు, సమావేశాలకు హాజరవుతారు. వృధా ఖర్చులుంటాయి.

**కర్కాటకం:** వృత్తి వ్యాపారస్తులకు బాగుంటుంది.ఉద్యోగులకు పదోన్నతి లభిస్తుంది.

**సింహం:** సాహితీ మిత్రులను కలుసుకుంటారు. విందు-వినోదాల్లో పాల్గొంటారు.

**కన్య:** సంతానాభివృద్ధి గురించి ఆలోచిస్తారు. తీర్థ యాత్రలు చేస్తారు.

**తుల:** శత్రువులు మిత్రులవుతారు. బాల్య మిత్రులను కలుసుకుంటారు. గృహ యోగం.

**వృశ్చికం:** ఖర్చులు అధికం. పెట్టుబడులు వాయిదా వేయడం మంచిది.


**ధనుస్సు:** స్థిరాస్తులు అమ్మకం. స్త్రీలకు ఆరోగ్య సమస్యలుంటాయి.

**మకరం:** ధర్మ రక్షణకై పాటుపడతారు. రుణాలు తీర్చడంలో ఇబ్బందులుంటాయి.

**కుంభం:** దీర్ఘకాలిక సమస్యలకు పరిష్కారం లభిస్తుంది. వాహన యోగం.

**మీనం:** స్త్రీలకు శుభ యోగం.విదేశాల్లో వున్న ఆత్మీయుల నుండి శుభ వార్తలు వింటారు.

- పాలకుర్తి సంతోష్ శర్మ, విజయపురి కాలనీ, హైదరాబాద్



## కరోనా సమాచారం

**ప్రపంచంలో**

మొత్తం బాధితులు 62.90 కోట్లు
మరణాలు-65.58 లక్షలు

**దేశంలో**

తాజా కేసులు - 2675
మరణాలు - 7

**తెలంగాణలో**

తాజా కేసులు- 87
మృతులు -0

### SINGAM KUIL ORANGE FRIDAY
DrawDate on:14/10/22

DAY - SINGAM SERIES Dr No:156
1st Prize Rs.100000/- 225976
2nd Prize Rs.7000/- 68540
3rd Prize Rs.3500/-
06984 20049 28445 29003 46557
53166 57798 58837 72383 86016
4th Prize Rs.200/-
0413 2458 3615 5862 5927 6739 7396
7954 8916 9660
5th Prize Rs.100/-
0241 0676 1762 1983 2835 3503 3600
5761 7203 7438
6th Prize Rs.50/-
0027 1546 2724 4223 5715 7415 9430
0189 1601 2730 4478 5959 7673 9463
0223 1683 2987 4559 6061 7702 9502
0346 1712 3153 4629 6183 7738 9603
0349 1932 3156 4704 6245 7802 9712
0617 1938 3198 4747 6477 7922 9718
0670 1945 3211 4812 6485 8109 9782
0756 2104 3282 4861 6569 8192 9842
0875 2170 3378 4921 6646 8273 9938
0909 2197 3422 4975 6923 8576 9945
1034 2277 3686 5276 7250 8649
1181 2399 3778 5386 7266 8655
1196 2481 4032 5397 7299 8994
1289 2626 4188 5667 7352 9137
1524 2651 4210 5704 7385 9360

DAY - KUIL SERIES Dr No:156
1st Prize Rs.100000/- 132724
2nd Prize Rs.7000/- 03560
3rd Prize Rs.3500/-
01238 06167 15425 20834 25172
25510 44802 56436 58702 59505
4th Prize Rs.200/-
0004 2924 3781 3947 4492 4865 6367
6533 9255 9437
5th Prize Rs.100/-
0929 1537 5331 5710 7906 8266 8473
8513 9144 9662
6th Prize Rs.50/-
0028 1451 3031 4358 5246 7262 9539
0031 1628 3053 4363 5281 7388 9566
0064 1632 3056 4406 5359 7452 9624
0141 1656 3191 4408 5640 7586 9631
0266 1749 3226 4448 5681 7692 9650
0322 1820 3343 4503 6102 7827 9843
0592 2014 3362 4648 6232 7891 9856
0635 2022 3433 4721 6312 8022 9911
0877 2066 3503 4737 6376 8042 9936
0885 2108 3514 4758 6399 8094 9949
0928 2174 3694 4785 6530 8177
1060 2440 3845 4889 6568 8195
1263 2494 3848 4958 6848 8536
1431 2973 3949 4990 6869 8566
1436 3022 3974 5007 7066 8574

### ROSA DEER GOLD FRIDAY
DrawDate on:14/10/22

DAY - ROSA SERIES Dr No:156
1st Prize Rs.100000/- 439109
2nd Prize Rs.7000/- 47788
3rd Prize Rs.3500/-
08445 14608 28709 35518 39207
42086 76262 84667 88870 97973
4th Prize Rs.200/-
0896 1063 2046 4003 4877 5917 6887
7990 8791 9486
5th Prize Rs.100/-
1363 2224 3135 3518 4886 5690 6477
7563 9775 9938
6th Prize Rs.50/-
0015 1891 3187 4767 6145 7719 9143
0438 1915 3303 4851 6190 7758 9220
0595 1993 3549 4887 6329 7807 9231
0663 2042 3576 5278 6616 7965 9278
0693 2049 3753 5295 6649 7975 9285
0729 2064 3851 5339 6711 8116 9331
0905 2096 3883 5340 6784 8137 9598
0958 2154 3989 5369 6885 8163 9807
1012 2349 4122 5775 6902 8280 9979
1048 2427 4127 5841 6996 8444 9988
1111 2559 4138 5919 7084 8461
1630 2730 4222 6044 7111 8720
1704 2902 4234 6079 7422 8747
1810 2965 4628 6128 7439 8851
1875 3183 4724 6132 7669 8885

DAY - DEER SERIES Dr No:156
1st Prize Rs.100000/- 549938
2nd Prize Rs.7000/- 53481
3rd Prize Rs.3500/-
20713 25938 28366 33229 42240
49382 56067 67941 87562 96722
4th Prize Rs.200/-
0442 0868 1308 2961 3226 3377 3671
5852 6997 9703
5th Prize Rs.100/-
0006 0209 0454 2601 3881 5198 6192
6674 7661 8126
6th Prize Rs.50/-
0090 1269 2952 4550 6354 7660 9037
0467 1389 3004 4700 6389 7747 9047
0473 1422 3024 4759 6413 7838 9254
0592 1555 3079 5066 6456 7982 9369
0673 1693 3156 5127 6465 8279 9413
0725 1734 3326 5425 6555 8312 9513
0727 1891 3429 5653 6642 8445 9707
0741 2049 3483 5810 6689 8452 9841
0957 2098 3872 5838 6974 8502 9864
0961 2154 4072 5850 7072 8508 9951
1021 2207 4313 5993 7078 8509
1116 2214 4338 6160 7159 8595
1175 2270 4435 6280 7253 8618
1195 2357 4479 6329 7439 8803
1230 2360 4489 6334 7503 8873

### THANGAM VAIRAM CHARM FRIDAY
DrawDate on:14/10/22

DAY - THANGAM SERIES Dr No:156
1st Prize Rs.100000/- 878453
2nd Prize Rs.7000/- 97631
3rd Prize Rs.3500/-
04603 13500 20057 23070 23790
24902 43549 44035 78193 81480
4th Prize Rs.200/-
0859 1630 2409 3044 5025 6066 6798
7164 7690 9915
5th Prize Rs.100/-
0672 0809 1886 2470 2756 6475 7319
7376 7423 9357
6th Prize Rs.50/-
0087 1433 2697 4361 6304 7288 9029
0102 1436 2718 4629 6381 7333 9179
0192 1540 2768 4639 6609 7621 9200
0261 1591 2781 4650 6616 7718 9344
0293 1702 2814 4694 6642 7793 9442
0319 1748 2928 4698 6654 7828 9529
0419 1750 3073 4756 6702 7868 9794
0511 1800 3110 4866 6731 8083 9906
0660 1802 3222 5658 6858 8264 9920
0738 1865 3342 5702 6928 8613 9973
0827 2049 3406 5712 6948 8695
0869 2087 3652 5783 7049 8696
1006 2118 3938 5799 7081 8742
1084 2189 4007 5810 7196 8966
1297 2684 4275 6018 7204 9023

DAY - VAIRAM SERIES Dr No:15
1st Prize Rs.50000/- 974957
2nd Prize Rs.7000/- 27877
3rd Prize Rs.3500/-
41120 41292 45500 51481 59008
66521 68746 80237 86813 94218
4th Prize Rs.200/-
0101 0334 3188 5839 6723 6969 7671
8190 8374 9407
5th Prize Rs.100/-
0760 3587 3653 4064 4076 5268 5935
7153 8208 9543
6th Prize Rs.50/-
0078 2454 3818 5531 6642 7732 9170
0244 2479 3935 5538 6903 7776 9404
0536 2643 3957 5641 6954 7913 9500
0945 2657 4038 5800 7068 8046 9505
0988 2672 4189 5853 7089 8133 9549
1149 2674 4379 6013 7156 8293 9597
1249 2834 4411 6107 7289 8377 9673
1253 2963 4654 6175 7305 8563 9735
1260 2984 4702 6250 7353 8624 9895
1378 3049 4749 6252 7401 8749 9973
1408 3112 4789 6364 7470 8841
1547 3263 4891 6369 7568 8900
1985 3287 5061 6402 7679 8945
2181 3426 5437 6560 7723 9086
2368 3478 5527 6592 7728 9104

### NALLANERAM MANI CHARM FRIDAY
DrawDate on:14/10/22

DAY - NALLANERAM SERIES Dr No:156
1st Prize Rs.50000/- 936688
2nd Prize Rs.7000/- 07885
3rd Prize Rs.3500/-
06914 09295 17880 18930 58537
63821 68086 73700 74134 81588
4th Prize Rs.200/-
3815 4069 6162 7192 8055 8713 8717
9844 9872 9957
5th Prize Rs.100/-
0091 1664 2138 2186 2529 4126 4388
4852 8201 9386
6th Prize Rs.50/-
0002 1708 3691 5415 7516 8572 9405
0154 1798 3805 5457 7561 8574 9456
0250 1871 3845 5761 7593 8614 9494
0361 1928 3974 6009 7595 8676 9547
0473 2095 4000 6129 7778 8812 9642
0629 2252 4169 6352 7796 8838 9700
0726 2516 4211 6516 7864 8896 9758
0923 2528 4255 6632 7898 8949 9836
0926 2664 4382 6926 8040 8988 9927
1205 2666 4527 6946 8054 8990 9931
1246 2753 4669 6952 8078 9120
1363 2896 5032 6983 8349 9211
1484 2901 5048 7120 8423 9273
1556 2985 5218 7319 8455 9316
1667 3390 5240 7502 8565 9334

DAY - MANI SERIES Dr No:15
1st Prize Rs.50000/- 132119
2nd Prize Rs.7000/- 78749
3rd Prize Rs.3500/-
12770 19802 27392 39699 56443
87813 92645 94744 95772 97753
4th Prize Rs.200/-
0280 0687 0931 3928 5895 6133 6373
7262 8249 8515
5th Prize Rs.100/-
1441 1594 3879 5229 6648 7057 7544
7715 8570 8658
6th Prize Rs.50/-
0019 2076 3242 4790 6697 7844 9034
0083 2138 3304 4946 6743 8037 9078
0267 2197 3354 5217 6833 8252 9175
0321 2495 3376 5406 6916 8276 9225
0467 2660 3466 5457 7012 8279 9450
0660 2676 3530 5504 7034 8343 9540
0677 2677 3604 5681 7038 8344 9548
0729 2724 3623 5971 7065 8421 9648
0791 2755 3697 6046 7075 8629 9882
0883 2783 3729 6051 7125 8649 9919
1284 2831 3770 6118 7233 8677
1789 2931 3844 6276 7376 8761
1801 3036 4518 6418 7488 8801
1906 3119 4665 6566 7530 8807
2015 3143 4769 6676 7772 8962

### KUMARAN VISHNU STORM FRIDAY
DrawDate on:14/10/22

DAY - KUMARAN SERIES Dr No:156
1st Prize Rs.50000/- 425227
2nd Prize Rs.7000/- 37332
3rd Prize Rs.3500/-
17325 22993 39713 49731 66059
76709 77444 89744 96777 97580
4th Prize Rs.200/-
1122 1480 1688 2750 2858 4140 7387
8095 8315 9859
5th Prize Rs.100/-
0357 0586 2111 3229 4398 5082 5790
6995 9108 9614
6th Prize Rs.50/-
0015 1251 2312 3965 5474 7732 9153
0065 1256 2323 4044 5553 7739 9450
0092 1397 2440 4174 5631 7753 9478
0131 1409 2930 4222 5747 7775 9503
0414 1455 2934 4269 5776 7827 9520
0470 1566 3078 4326 5876 8261 9531
0494 1676 3183 4338 6056 8283 9598
0558 1785 3419 4362 6366 8312 9772
0802 1845 3478 4403 6615 8400 9908
0831 1947 3652 4642 6786 8667 9960
0930 1981 3654 4745 6825 8828
0962 2030 3688 4767 6943 8905
1017 2093 3722 4976 7100 8996
1040 2194 3759 5131 7293 9071
1249 2257 3919 5433 7408 9086

DAY - VISHNU SERIES Dr No:156
1st Prize Rs.50000/- 837106
2nd Prize Rs.7000/- 47707
3rd Prize Rs.3500/-
06661 07528 14574 14765 14782
28333 31375 34437 36934 92644
4th Prize Rs.200/-
0647 1089 1422 1523 2258 4870 5577
6704 7103 8244
5th Prize Rs.100/-
2563 3246 4060 4512 4916 5618 8214
8423 8594 8883
6th Prize Rs.50/-
0106 1946 3827 5403 6299 7668 9013
0184 2038 4100 5465 6368 7679 9120
0252 2054 4171 5531 6457 7748 9295
0561 2350 4448 5596 6875 7787 9350
0580 2361 4457 5606 6970 7848 9411
0609 2429 4466 5645 7033 7927 9491
0691 2531 4489 5779 7240 7928 9504
0726 2654 4492 5794 7280 8052 9562
0934 2674 4707 5816 7326 8192 9825
1114 2698 4873 5947 7456 8324 9890
1209 2736 4914 5997 7546 8497
1231 2999 5050 6092 7548 8590
1843 3423 5122 6095 7570 8602
1917 3654 5141 6115 7649 8684
1922 3819 5303 6179 7650 8995

### SWARNALAXMI LION DIAMOND FRIDAY
DrawDate on:14/10/22

SWARNALAXMI SERIES Dr No:156
1st Prize Rs.50000/- 276236
2nd Prize Rs.7000/- 76779
3rd Prize Rs.3500/-
19649 21828 32341 32841 43234
54534 65611 76440 87427 98541
4th Prize Rs.200/-
0335 0519 1324 1539 3972 4901 5983
6045 9199 9552
5th Prize Rs.100/-
0862 2102 2941 3002 4162 4878 5025
7648 8426 9482
6th Prize Rs.50/-
0020 1390 2547 3749 6344 7973 9373
0067 1446 2715 3852 6405 8078 9382
0133 1754 2739 4314 6406 8117 9511
0181 1759 2792 4327 6491 8185 9563
0212 1841 2805 4528 6609 8216 9767
0277 2174 3099 4584 6692 8283 9863
0390 2257 3220 4812 6904 8297 9914
0460 2314 3365 5260 7129 8358 9978
0501 2319 3439 5477 7145 8728 9983
0543 2335 3448 5588 7234 9221 9999
0563 2344 3605 5769 7346 9229
0770 2433 3693 5789 7347 9272
1030 2472 3701 5819 7515 9285
1252 2494 3722 6294 7582 9320
1278 2503 3739 6328 7970 9351

DAY - LION SERIES Dr No:15
1st Prize Rs.50000/- 929602
2nd Prize Rs.7000/- 18648
3rd Prize Rs.3500/-
18365 29184 31381 42770 53709
64903 75687 86224 86576 97637
4th Prize Rs.200/-
0145 0258 0748 1346 1433 1456 3864
5804 8170 8705
5th Prize Rs.100/-
0597 1004 1141 3941 3975 4262 4569
6319 7487 9998
6th Prize Rs.50/-
0333 1228 2694 4122 6263 7920 8915
0337 1383 2725 4184 6522 7965 8965
0565 1526 2785 4439 6560 8130 9024
0649 1562 2847 4579 6625 8186 9254
0713 1739 2899 4729 7025 8282 9495
0742 1747 3117 4947 7175 8287 9504
0791 1880 3217 4959 7202 8288 9507
0876 1887 3266 4995 7242 8296 9628
0931 2056 3317 5150 7382 8342 9804
1025 2108 3320 5322 7408 8343 9854
1044 2225 3331 5488 7423 8515
1087 2339 3420 5761 7424 8626
1108 2421 3737 5950 7549 8710
1112 2438 3827 6150 7634 8733
1195 2450 3859 6232 7892 8867

# వేణుగోపాలకృష్ణుని అలంకరణలో శ్రీనివాసుడు

## శ్రీవేంకటేశ్వరస్వామి వైభవోత్సవాలకు పోటెత్తుతున్న భక్తులు

**హైదరాబాద్ (ధర్నాచౌక్), అక్టోబర్ 14, ప్రభాతవార్త:** లోయర్‌ట్యాంక్ బండ్‌లోని ఎన్‌టీఆర్ స్టేడియంలో తిరుమల తిరుపతి దేవస్థాని ఆధ్వర్యంలో కొనసాగు తున్న శ్రీవేంకటేశ్వరస్వామి వైభవోత్సవాలకు భక్తులు పోటెత్తుతున్నారు. నాలుగవరోజైన శుక్రవారం స్వామి వేణుగోపాలకృష్ణుని అవతారంలో భక్తులకు దర్శనమిచ్చారు. ఉదయం సుప్రభాత సేవతో ప్రారంభం అయిన స్వామి సేవలు తోమాలసేవ, సహద్రీపాలంకరణ, తిరుచ్చిపై స్వామి ఊరేగింపు, ఏకాంత సేవతో ముగిసింది. వేదపండితుల చతుర్వేద పారాయణం, చెన్నైకి చెందిన ఆర్.పి.శ్రవణ్ భక్తి సంగీతం, టిటిడి అన్నమాచార్య ప్రాజెక్టు కళాకారులు శ్రీపారుపల్లి రంగనాథ్ బృందంచే అన్నమయ్య సంకీర్తనలు భక్తులను అలరించాయి.

### నేటితో ముగుస్తున్న వైభవోత్సవాలు

గత నాలుగు రోజులుగా కొనసాగుతున్న వెంకటేశ్వరస్వామి వైభవోత్సవాలు నేటితో ముగియనున్నాయి. వైభవోత్సవాలలో ఆఖరి రోజు శనివారం కావటం విశేషం. శనివారం వెంకటేశ్వరస్వామికి ప్రీతికరమైనది. ఈ సందర్భంగా శనివారం ఉదయం 8.30 నుండి 10.30 వరకు పుష్పయాగం, సాయంత్రం 6.30 నుండి రాత్రి 8.30 వరకు శ్రీనివాస కళ్యాణం జరగనున్నాయని నిర్వాహకులు తెలిపారు.



మీడియా సమావేశంలో మాట్లాడుతున్న పోలీస్ అధికారులు

# వరుస దొంగతనాలకు పాల్పడుతున్న వ్యక్తుల రిమాండ్

## 55 స్మార్ట్‌ఫోన్లు, 3 ల్యాప్‌టాప్‌లు, 8 ద్విచక్రవాహనాలు స్వాధీనం

**హైదరాబాద్ (పేట్‌బషీరాబాద్), అక్టోబరు 14, ప్రభాతవార్త:** జల్సాలకు అలవాటుపడి చేసిన అప్పులు తీర్చడానికి దొంతనాలకు పాల్పడిన నిందితులను శుక్రవారం సైబరాబాద్ పోలీసులు అదుపులోకి తీసుకొని రిమాండ్‌కు తరలించారు. పోలీసులు తెలిపిన వివరాల ప్రకారం తరికొప్పుల చంద్రయ్య కుమారుడు తరికొప్పుల వెంకటేష్(28) ఆటో డ్రైవర్‌గా పని చేస్తున్నాడు. జల్సాలకు అలవాటుపడి అప్పు చేసిన డబ్బులతో విచ్చలవిడిగా ఖర్చు చేసి జల్సాలు చేసుకునేవాడు. అప్పులు తీర్చడానికి దొంగతనానికి పాల్పడాలని నిశ్చయించుకొని ఈనెల 10వ తేదీన తెల్లవారుజామున 1గంట సమయంలో బజాజ్ ఎల క్ట్రానిక్స్ షోరూం వెనుక భాగంలో ఆటోని పార్కు చేసి ఫ్లెక్సీబోర్డు సహాయంతో షోరూం పైకి ఎక్కి గ్రౌండ్ ఫ్లోర్‌లోని సుమారు 40 స్మార్ట్‌ఫోన్లు, 3ల్యాప్‌ట్యాప్‌లను దొంగలించి అక్కడి నుంచి పరారయ్యాడు.

బజాజ్ ఎలక్ట్రానిక్స్ యాజమాన్యం ఇచ్చిన ఫిర్యాదుతో దర్యాప్తు ప్రారంభించిన సైబరాబాద్ పోలీసులు సమీపంలోని సీసీ కెమెరాలను పరిశీలించగా ఆటో నెంబర్ సహాయంతో నిందితుడి కోసం గాలింపు చర్యలు చేపట్టారు. దొంగలించిన వస్తువులను మార్కెట్లో విక్రయిస్తుండగా పోలీసులు అదుపులోకి తీసుకొని వస్తువులను రికవరీ చేసుకున్నారు. రికవరీ చేసుకున్న వస్తువుల్లో ఐఫోన్లు 15, సామ్‌సంగ్ గెలాక్సీ ఫోన్లు 2, గ్జియోమి ఫోన్లు 15, వన్‌ప్లస్ ఫోన్లు 4, వివో ఫోన్లు 4, హెచ్‌పి ల్యాప్‌టాప్ 2, లెనోవో ల్యాప్‌ట్యాప్ 1, సుమారు రూ.20లక్షల విలువైన 40 ఫోన్లు, 3ల్యాప్‌టాప్‌లను స్వాధీనం చేసుకొని నిందితుడిని రిమాండ్‌కు తరలించారు. నిందితులను అరెస్టు చేసిన వారిలో సైబరాబాద్ పోలీస్ కమిషనర్ స్టీఫెన్ రవీంద్ర, బాలానగర్ డిసిపి జి.సందీప్, పేట్‌బషీరాబాద్ ఏసీపి రామలింగరాజు, మేడ్చల్ ఎస్.హెచ్.ఓ రాజశేఖర్‌రెడ్డి, ఎస్ఐ నర్సింహగౌడ్, పోలీసులు పాల్గొన్నారు.

### మరో సంఘటనలో..

పేట్‌బషీరాబాద్ పోలీస్ స్టేషన్ పరిధి డిఎస్ఆర్ కాంప్లెక్స్ కొంపల్లిలో నివాసం ఉంటున్న రామిశెట్టి పవన్ ప్రభు(23) ప్రైవేటు ఉద్యోగం చేసుకుంటున్నాడు. సెప్టెంబర్ 24వ తేదీన ఉద్యోగం ముగించుకొని రాత్రి 10:30 గంటల సమయంలో ద్విచక్రవాహనాన్ని తన ఇంటి ముందు పార్కు చేశాడు. మరుసటి రోజు ఉదయం ఉద్యోగానికి బయలుదేరే సమయంలో ఇంటి బయట పార్కు చేసిన ద్విచక్రవాహనం కనిపించకపోవడంతో పేట్‌బషీరాబాద్ పోలీసులకు ఫిర్యాదు చేశాడు.

అనంతరం కొద్ది రోజుల వ్యవధిలో మరో ఇద్దరి బాధితుల వాహనాలు కూడా చోరికి గురయ్యాయని పోలీసులకు ఫిర్యాదు అందింది. బాధితుల ఫిర్యాదు మేరకు దర్యాప్తు చేపట్టిన పోలీసులకు శక్రవారం షేక్ అక్బర్ కుమారుడైన నిందితులైన సాజిద్‌షేక్(23), కాంబ్లే తుకారామ్(19), దూదేకుల మౌలాన్‌సాబ్ కుమారుడైన దూదేకుల మోయిన్(24) దొంగతనాలకు పాల్పడుతూ పట్టుబడ్డారు. నిందితులను విచారించి దొంగలించిన 15 స్మార్ట్‌ఫోన్లు, 8ద్విచక్రవాహనాలను స్వాధీనం చేసుకొని రిమాండ్‌కు తరలించారు. ఈ తనిఖీల్లో డి.ఐ లక్ష్మీనారాయణ, ఎస్‌హెచ్‌ఓ ప్రశాంత్, ఏసిపి రామలింగరాజు, పేట్‌బషీరాబాద్ పోలీసులు ఉన్నారు.

# మునుగోడులో టీఆర్‌ఎస్‌దే గెలుపు

- కెసిఆర్ ప్రధాని అయ్యేందుకు ఏ పార్టీనైనా కలుపుకుంటాం
- మీడియాతో మండలి చైర్మన్ గుత్తా సుఖేందర్‌రెడ్డి చిట్‌చాట్



**ప్రభాతవార్త ప్రధాన ప్రతినిధి, హైదరాబాద్, అక్టోబరు 14:** మునుగోడు ఉప ఎన్నికలో టిఆర్‌ఎస్‌దే గెలుపు అని శాసనమండలి చైర్మన్ గుత్తా సుఖేందర్‌రెడ్డి స్పష్టం చేశారు. శుక్రవారం శాసనమండలిలోని తన ఛాంబర్‌లో మీడియా ప్రతినిధులతో గుత్తా సుఖేందర్‌రెడ్డి చిట్‌చాట్ చేశారు. తెలంగాణ రాష్ట్ర గవర్నర్ బిజెపి నేత కావడంతోనే బిల్లులు పెండింగ్‌లో ఉంటున్నాయని పేర్కొన్నారు. గతంలో ఎప్పుడు ఈ పరిస్థితి లేదన్నారు. ముఖ్యమంత్రి కెసిఆర్ అన్ని వర్గాలను అభివృద్ధి పథంలో నడిపిస్తున్నారు. తెలంగాణ ప్రభుత్వం అందిస్తున్న సంక్షేమ పథకాలే అధికార పార్టీని గెలిపిస్తాయని స్పష్టం చేశారు. మునుగోడు ఉప ఎన్నికల్లో టిఆర్‌ఎస్ పార్టీ కనీసం 20వేల మెజారిటీతో విజయం సాధిస్తాం దన్నారు. కోమటిరెడ్డి రాజగోపాల్‌రెడ్డి అనాలోచిత నిర్ణయం వలనే మునుగోడు ఉప ఎన్నిక వచ్చిందన్నారు. ఆరు నెలల్లో మళ్లీ ఎన్నికలు తప్పవన్నారు. తమ ఉనికిని కాపాడుకునేందుకు బిజెపి రాజగోపాల్‌రెడ్డిని వాడుకొంటుందని పేర్కొన్నారు. రాష్ట్ర ప్రభుత్వాల ఆధికారాలను తమ గుప్పిట్లో పెట్టుకోవాలని కేంద్రం చూస్తోందని ధ్వజమెత్తారు. రాష్ట్రంలో టిఆర్‌ఎస్,బిజెపిల మధ్య పోటీ ఉంటుందని చెప్పుకునేందుకు ఉప ఎన్నికను బిజెపి తెచ్చిందన్నారు. కెసిఆర్ ప్రధాని అయ్యేందుకు ఏ పార్టీని అయినా కలుపుకుంటామని ఆయన చెప్పారు. మునుగోడులో బిజెపికి క్షేత్ర స్థాయిలో బలం లేదన్నారు. అందుకనే ఇతర పార్టీల నేతలను ప్రలోభాలు పెట్టే యత్నం చేస్తోందని ధ్వజమెత్తారు. మునుగోడులో ఫ్లోరోసిస్ వ్యాధికి మిషన్ భగీరథ ద్వారా వాటర్ వచ్చిన తర్వాతే విముక్తి కలిగిందని సుఖేందర్‌రెడ్డి స్పష్టం చేశారు. భారత్ జోడో యాత్ర ఎంతో కొంత కాంగ్రెస్‌కు కలిసి రావచ్చున్నారు. బిజెపి పార్టీలో ఈడీ,సిబిఐ,ఐటీలు శాఖలుగా మారాయన్నారు. కెసిఆర్ కుటుంబాన్ని ఏదో ఒకచోట ఇరికించే యత్నం బిజెపి చేస్తోందన్నారు. కెసిఆర్ విజన్ ఉన్న నాయకుడు ఆయన నాయకత్వం దేశానికి అవసరమన్నారు.

# హైదరాబాద్‌కు వరల్డ్ గ్రీన్‌సిటీ అవార్డు



**హైదరాబాద్, అక్టోబరు 14, ప్రభాతవార్త:** దక్షిణ కొరియాలోని జెజులో జరిగిన ఇంటర్నేషనల్ అసోసియేషన్ ఆఫ్ హార్టికల్చర్ ప్రోడూసర్స్ వరల్డ్ గ్రీన్ సిటీ అవార్డు-2022ను హైదరాబాద్ గెలుచుకుంది. దీంతో పాటు లివింగ్ గ్రీన్ ఫర్ ఎకనామిక్ రికవరీ అండ్ ఇన్‌క్ల్యూజీవ్ గ్రోత్ విభాగంలో, మరో అవార్డును హైదరాబాద్ దక్కించుకుంది. వరల్డ్ గ్రీన్ సిటీస్ అవార్డు 2022 కోసం ఆరు కేటగరిల్లో ఎంట్రీలను అసోసియేషన్ ఆఫ్ హార్టికల్చర్ ప్రొడ్యూసర్స్ ఆహ్వానించింది. 18 దేశాలకు చెందిన నగరాలు ఫైనలిస్టులుగా ఎంపిక చేశారు. అందులో లివింగ్ గ్రీన్ ఫర్ బయోడైవర్సిటీ-కొలంబియా, ఆస్ట్రేలియా, ఫ్రాన్స్ ఉండగా, లివింగ్ గ్రీన్ ఫర్ క్లైమెట్ చేంజ్ విభాగంలో టర్కి, ఆస్ట్రేలియా, మెక్సికో, లివింగ్ గ్రీన్ ఫర్ హెల్త్ అండ్ వెల్ బీయింగ్‌లో బ్రిజిల్, నెదర్లాండ్, ఆస్ట్రేలియా, లివింగ్ గ్రీన్ ఫర్ వాటర్ కెనడా, ఆస్ట్రేలియా, దక్షిణాఫ్రికా, లివింగ్ గ్రీన్ ఫర్ సోషల్ కోహెషన్ విభాగంలో అర్జెంటీనా, దక్షిణ కొరియా, ఫ్రాన్స్, లివింగ్ గ్రీన్ ఎకనామిక్ రికవరి అండ్ ఇన్‌క్ల్యూజీవ్ గ్రోత్ విభాగంలో కెనడా, ఇరాన్, ఇండియాలు ఎంపికయ్యారు.

ఆ ఆరు కేటిరీల్లో ఇండియా నుంచి ఎంపిక చేయబడిన ఏకైక నగరం హైదరాబాద్, ఔటర్ రింగ్ రోడ్డు చుట్టూ డెవలప్‌మెంట్ పచ్చదనాన్ని ఈ అవార్డుకు ఎంట్రీగా పంపారు. ముఖ్యమంత్రి కెసిఆర్ తెలంగాణ మానస పుత్రిక అయిన తెలంగాణాకు హరితహారంతో రాష్ట్రంలో పచ్చదనాన్ని పెంపొందించడంపై తెలంగాణ ప్రభుత్వం ప్రభుత్వం చేస్తున్న నిరంతర కృషికి ఈ అవార్డు నిదర్శనమని మంత్రి కెటిఆర్ అన్నారు. వరల్డ్ గ్రీన్ సిటీ అవార్డు నేపథ్యంలో ఎంఎయుడి స్పెషల్ చీఫ్ సెక్రటరీ అరవిందకుమార్‌తో పాటు హెచ్‌ఎండిఎ బృందాన్ని మంత్రి కెటిఆర్ అభినం దించారు. కాగా హైదరాబాద్ వరల్డ్ గ్రీన్‌సిటీ అవార్డు దక్కడంపై మంత్రి ఇంద్రకరణ్‌రెడ్డి సిబ్బందికి అభినందనలు తెలిపారు. హరితహారం కార్యక్రమంలో భాగస్వాములైన ప్రతి ఒక్కరికి కృతజ్ఞతలు తెలిపారు.

# 'మా'కు వ్యతిరేకంగా ధర్నాలు, మీడియాకెక్కితే సభ్యత్వం రద్దు

## అధ్యక్షుడు విష్ణువర్ధన్ హెచ్చరిక



**హైదరాబాద్, అక్టోబరు 14, ప్రభాతవార్త:** మూవీ ఆర్టిస్ట్స్ అసోసి యేషన్ (మా)కు వ్యతిరేకంగా ఏ నటీనటులైనా, కార్యవర్గ సభ్యులు ఎవరైనా ధర్నాలు, ఆందోళనలు చేసినా, చివరకు మీడియాకు సమాచారం అందిం చినా వారి సభ్యత్వం శాశ్వతంగా రద్దు చేస్తామని అధ్యక్షుడు మంచు విష్ణువర్ధన్ హెచ్చరించారు. అసోసియేషన్ అధ్యక్షునిగా ఎన్నికై ఏడాది కాలం పూర్తయిన సందర్భంగా శుక్రవారం తన కార్యవర్గంతో కలిసి హైదరాబాద్‌లో మీడియా సమావేశాన్ని నిర్వహించారు. ఎన్నికల సందర్భంగా తాను ఇచ్చిన హామీలను నెరవేర్చినట్లు స్పష్టం చేశారు. తాను అధ్యక్షునిగా ఎన్నికైన ఏడాది కాలంలో ఇచ్చిన హామీలను దాదాపు 90 శాతం పూర్తి చేసినట్లు చెప్పారు. అసోసియేషన్ భవనానికి రెండు ప్రతిపాదనలు సూచించానని, ఫిల్మ్‌నగర్‌కు కొద్ది దూరంలో ఒక భవనాన్ని నిర్మిస్తున్నామని, అలాగే ఇప్పుడున్న ఫిల్మ్ ఛాంబర్ భవనాన్ని కూల్చివేసి కొత్త భవనం కట్టేందుకు అయ్యే ఖర్చును భరిస్తానన్నారు. 2021లో జరిగిన మా ఎన్నికలు సాధారణ ఎన్నికలను తలపించాయన్నారు.

కేవలం తెలుగు రాష్ట్రాలే కాకుండా యావత్ తెలుగు ప్రజలు మా ఎన్నికలపై ఆసక్తి చూపారని చెప్పారు. అందరికీ సినిమాల్లో అవకాశాలు వచ్చేలా తాను చర్యలు తీసుకుంటున్నట్లు పేర్కొన్నారు. మా అసోసియేషన్‌లో సభ్యత్వం ఉన్నవారే సినిమాల్లో నటించేలా చర్యలు తీసుకుంటున్నట్లు తెలిపారు. దీని కోసం ప్రత్యేక బుక్‌లెట్‌ను కూడా తయారు చేసినట్లు తెలియచేశారు. మా కోసం ప్రత్యే కంగా ఒక యాప్‌ను రూపొందిస్తున్నామని, సంక్రాంతి తర్వాత దీన్ని ప్రారంభిస్తామన్నారు. ఈ యాప్ ద్వారా సినిమాలకు సంబంధించిన పూర్తి వివరాలను తెలుసుకోవచ్చని చెప్పారు. మహిళల సంరక్షణ కోసం ప్రత్యేక కమిటీని ఏర్పాటు చేశామన్నారు.

# మునుగోడు ప్రచారంలో కాంగ్రెస్ పార్టీకి 38 మంది స్టార్ క్యాంపెయినర్లు

**హైదరాబాద్, అక్టోబరు 14, ప్రభాతవార్త:** మునుగోడు ఉప ఎన్నికల ప్రచారంలో కాంగ్రెస్ పార్టీ మరింత ఉత్సాహంతో ముందుకు పోతుంది. ఈ ఉప ఎన్నికల్ల తమ పార్టీ తరుపున ప్రచారం చేసేందుకు 38 మంది నేతలను స్టార్ క్యాంపేయినర్లుగా నియమించినట్లు కాంగ్రెస్ పార్టీ ప్రకటించింది. ఈమేరకు ఏఐసిసి ప్రధాన కార్యదర్శి కెసి వేణుగోపాల్ విడుదల చేశారు. ఈ జాబితాలో రాష్ట్ర వ్యవహారాల ఇంచార్జ్ మణికం ఠాగూర్, టిపిసిసి చీఫ్ రేవంత్‌రెడ్డి, సిఎల్‌పి నేత భట్టి విక్రమార్కతో పాటు రోహిత్ చౌదరి,ఎంపి ఉత్తమ్‌కుమార్‌రెడ్డి, సీనియర్ నేతలు వంశీచందర్‌రెడ్డి, విహెచ్, జానారెడ్డి, షబ్బీర్ అలీ, కోమటిరెడ్డి వెంకటరెడ్డి, దామోదర్‌రెడ్డి, మధుయాష్కిగౌడ్, దామోదర రాజనర్సింహ, శ్రీధర్‌బాబు, పొన్నం ప్రభాకర్, జీవన్‌రెడ్డి, రేణుకా చౌదరి, బలరాం నాయక్, కొండా సురేఖ, సీతక్క, గీతారెడ్డి, అంజన్‌కుమార్‌యాదవ్, సంతప్‌కుమార్, శంకర్ నాయక్‌లు పాల్గొన్నారు. కాగా అదే జిల్లాకు చెందిన మల్లు రవి, వర్కింగ్ ప్రసిడెంట్ హోదాలో ఉన్న జగ్గారెడ్డి పేరు కనిపించలేదు.

# టిఎస్ బిపాస్‌లో నిర్లక్ష్యం 56 మందికి జరిమానాలు

**హైదరాబాద్, అక్టోబరు 14, ప్రభాతవార్త:** తెలంగాణ ప్రభుత్వం భవన నిర్మాణాలకు సంబంధించి అనుమతులు ఇచ్చేందుకు టిఎస్‌బిపాస్ విధానాన్ని 2020లోనప్రవేశపెట్టింది. మొత్తం ఆన్‌లైన్ విధానంలో అనుమతులు ఇవ్వడంతో పాటు ప్రజలకు టైంబౌండ్ పద్ధతిలో ఇవ్వనున్నారు. అయితే ఈ విధానంలో నిర్లక్ష్యంలో వహించిన అధికారులపై ప్రభుత్వం చర్యలు తీసుకుంది. టిఎస్‌బిపాస్‌లో నిర్లక్ష్యం వహించిన మున్సిపాలిటీలు, మున్సిపల్ కార్పోరేషన్, హెచ్‌ఎండిఎ పరిధిలోని మొత్తం 56 మంది అధికారులపై జరిమానాలు విధించారు. హెచ్‌ఎండిఎ విధులు నిర్వహిస్తున్న ఆరుగురికి, 33 మంది అధికారులకు, 27 పరిశీలన చేస్తున్న అధికారులకు జరిమానాలు విధించారు.



# దలైలామా ట్వీట్‌ను రీట్వీట్ చేసిన మంత్రి కెటిఆర్

**హైదరాబాద్, అక్టోబరు 14, ప్రభాతవార్త:** ప్రముఖ ఆధ్యాత్మిక గురువు దలైలామా ట్వీట్‌ను మంత్రి కెటిఆర్ రీట్వీట్ చేశారు. కాగా ఆ ట్వీట్‌లో పరిశీలిస్తే ఈ గ్రహంపై మనందరం పర్యాటకులుగా, ఇతర రకాలుగా ఉన్నాం. ఎవరూ కూడా ఇక్కడ శాశ్వతంగా జీవించలేరు. ఓ వంద ఏండ్లు జీవించే అవకాశంఉంది. కాబాటి జీవించినంత కాలం మంచి హృదయం కలిగి ఉండాలి. మనం జీవితం సానుకూలంగా, ఉపయోగకరంగా ఉండేలా చూసుకోవాలని దలైలామా తన ట్వీట్‌లో పేర్కొనగా, ఈ ట్వీట్‌ను కెటిఆర్ రీ ట్వీట్ చేశారు.

శ్రీ వెంకటేశ్వర వైభవోత్సవాల ముగింపు కార్యక్రమం

# ఎన్టీఆర్ స్టేడియం పరిసర ప్రాంతాల్లో నేడు ట్రాఫిక్ ఆంక్షలు

**హైదరాబాద్, అక్టోబరు 14, ప్రభాతవార్త:** ఇందిరా పార్క్ వద్ద గల ఎన్టీఆర్ స్టేడియంలో ఐదు రోజులుగా జరుగుతున్న శ్రీ వెంకటేశ్వర వైభవోత్సవాల ముగింపు కార్యక్రమం శనివారం సాయంత్రం జరగనుంది, ముగింపు రోజున సాయంత్రం వెంకటేశ్వ కల్యాణోత్సవంతో పాటు ప్రముఖులతో సంగీత కచ్చేరి జరగనుం ది. ఈ సం ద ర్భంగా పెద్ద ఎత్తున భక్తులు పాల్గొననుండడంతో ఎన్టీఆర్ స్టేడియం పరిసర ప్రాంతాలలో మ ధ్యాహ్నం మూడు గంటల నుంచి రాత్రి పది గంటల వరకు ట్రాఫిక్ ఆ ంక్షలు విధిస్తూ సిటీ ట్రాఫిక్ చీఫ్ రంగనాథ్ ఆదేశాలు జారీ చేశారు. ఆంక్షల వివరాలు ఇలావున్నాయి. కవాడిగూడ ఎక్స్ రోడ్ నుంచి లోయర్ ట్యాంక్‌బండ్ వైపు వచ్చే వాహనాలను బైబిల్ హౌస్ వైపు మళ్లిస్తారు. అశోక్‌నగర్ నుంచి ఎన్టీఆర్ స్టేడియం వైపు వచ్చే వాహనాలను బాకారం బ్రిడ్జి మీదుగా బన్సీలాల్‌పేట్ వైపు మళ్లిస్తారు. దోమల్‌గూడ నుంచి ఎన్టీఆర్ స్టేడియం వైపు వచ్చే వాహనాలను చిక్కడపల్లివైపు మళ్లిస్తారు. కట్టమైసమ్మ దేవాలయం నుంచి ఎన్టీఆర్ స్టేడియం వైపు వచ్చే వాహనాలను గోషాల వైపు మళ్లిస్తారు. ఈ కార్యక్రమం జరిగే సమయంలో ట్యాంక్‌బండ్, ఆర్టీసీ చౌరస్తా, కవాడిగూడ, ఇందిరా పార్క్, కట్టమైసమ్మ దేవాలయ జంక్షన్, లిబర్టి తదితర ప్రాంతాలలో ట్రాఫిక్ సమస్యలు వుండే అవకాశాలున్నాయని సిటీ ట్రాఫిక్ చీఫ్ రంగనాథ్ తెలిపారు. ఈ నేపథ్యంలో శ్రీ వెంకటేశ్వర వైభవోత్సవాల ముగింపు కార్యక్ర మానికి వచ్చే వారు ట్రాఫిక్ పోలీసులకు సహ కరించాలని ఆయన కోరారు.



# కారుణ్య నియామకాలను చేపట్టాలి

## జాయింట్ స్టాఫ్ కౌన్సిల్ సమావేశం నిర్వహించాలి

## ఉద్యోగుల సమస్యలు పరిష్కరించాలంటూ సిఎస్‌కు టిఎన్‌జిఓ వినతి

**హైదరాబాద్, అక్టోబరు 14, ప్రభాతవార్త:** రాష్ట్రంలో చాలాకాలంగా పెండింగ్‌లో ఉన్న కారుణ్య నియామకాలను వెంటనే చేపట్టాలని టీఎన్‌జీవో కేంద్ర సంఘం ప్రభుత్వ ప్రధాన కార్యదర్శికి విజ్ఞప్తి చేసింది. రాష్ట్రంలో ఉన్న ప్రభుత్వ ఉద్యోగుల సమస్యలను పరిష్కరించాలని కోరుతూ కేంద్ర సంఘ అధ్యక్షులు మామిళ్ల రాజేందర్, ప్రధాన కార్యదర్శి రాయకంటి ప్రతాప్ నేతృత్వంలో శుక్రవారం ప్రభుత్వ ప్రధాన కార్యదర్శి సోమేష్ కుమార్‌ని కలిసి విజ్ఞప్తి చేశారు. సీఎస్‌ని కలిసిన వారిలో అసోసియేట్ ప్రెసిడెంట్ కస్తూరి వెంకట్, కోశాధికారి రామినేని శ్రీనివాసరావు, హైదరాబాద్ జిల్లా అధ్యక్షుడు ముజీబ్, నగర శాఖ అధ్యక్షుడు శ్రీరామ్ తదితరులు ఉన్నారు. ఆంధ్రప్రదేశ్‌లో పనిచేస్తున్న 123 మంది తెలంగాణ ఉద్యోగులను ముఖ్యమంత్రి కేసీఆర్ హామీ ఇచ్చిన మేరకు వెంటనే వెనక్కి తీసుకురావాలని కోరారు. రంగారెడ్డి జిల్లా కలెక్టర్ కార్యాలయం కొంగర కలాన్‌కు మారినందున కలెక్టరేట్‌లో పనిచేసే ఉద్యోగులందరికీ 24 శాతం హెచ్‌ఆర్‌ఎ మంజూరు చేయాలన్నారు. ఉద్యోగుల సమస్యల పరిష్కారానికి వెంటనే సీఎస్ అధ్యక్షతన జాయింట్ స్థాఫ్ కౌన్సిల్ సమావేశాలు నిర్వహించాలన్నారు. సస్పెన్షన్‌లో రెండు సంవత్సరాల కంటే ఎక్కువగా ఉన్న ఉద్యోగులను తిరిగి విధుల్లోకి తీసుకోవాలన్నారు. నూతన జిల్లాలకు పాత జిల్లాల ప్రాతిపదికన క్యాడర్ స్ట్రెంత్ మంజూరు చేయాలని సీఎస్‌కు విజ్ఞప్తి చేశారు. 317 జీవో అమలు వల్ల ఉత్పన్నమైన సమస్యలను పరిష్కరించడానికి చర్యలు తీసుకోవాలని.. అందులో భార్యాభర్తల కేసులను వెంటనే పరిష్కరించాలని కోరారు. పీఆర్‌సీ ఆమోదం పొంది ఇంకా విడుదలగాని ప్రభుత్వ ఉత్తర్వులను వెంటనే విడుదల చేయాలన్నారు. పీఆర్‌సీలో ఏర్పడిన సమస్యల పరిష్కారానికి అనామలీస్ కమిటీని వేయాలన్నారు. ప్రభుత్వ ఉద్యోగులకు రెండు సంవత్సరాలకు ప్రమోషన్లు కల్పించాలన్న ఉత్తర్వుల మేరకు అన్ని ప్రభుత్వ శాఖల్లోనూ ప్రమోషన్ల ప్రక్రియను చేపట్టాలన్నారు. ఉద్యోగుల సాధారణ బదలీలను చేపట్టాలని కోరారు. బకాయి ఉన్న డీఏలను విడుదల చేయాలన్నారు. సమస్యల పరిష్కారానికి సీఎస్ సానుకూలంగా స్పందించారని రాజేందర్ తెలిపారు.

# పటాన్‌చెరులో మరో పరువు హత్య

## లభించని హతుడి శవం

## ఆందోళన చెందుతున్న మృతుడి కుటుంబం



**సంగారెడ్డి బ్యూరో, పటాన్‌చెరు, అక్టోబరు 14, ప్రభాతవార్త:** సాంకేతికంగా అభివృద్ధి చెందుతున్న నేటి తరుణంలో సైతం పరువుహత్యలు ఆగడం లేదు. రక్తం పంచుకుని పుట్టిన సంతానం సంతోషాన్ని కాలరాయడమే కా కుండా మరో కుటుంబం ఆగమయ్యేలా హత్యలు చేయడం చర్చనీయాం శంగా మారిన సంఘటనకు సంబంధించి పూర్తి వివరాలిలా ఉన్నాయి. సంగారెడ్డి జిల్లా పటాన్‌చెరులో నివసిస్తున్న నాగర్‌కర్నూల్ ప్రాంతానికి చెందిన శివకుమార్ కుటుంబం, అదే ప్రాంతానికి చెందిన అమ్మాయి (కులం వేరు) కుటుంబం హైదరాబాద్‌లో వలస వచ్చి జీవనం సాగస్తున్నారు. అబ్బాయి, అమ్మాయిది ఒకే గ్రామం కావడంతో ఫోన్ చాటింగ్ ద్వారా ప్రేమలో పడ్డారు. ప్రేమ వ్యవహారం అమ్మాయి ఇంట్లో తెలిసిపోవడంతో కులం కాని వానితో ప్రేమ వద్దని హెచ్చరించినా అమ్మాయి వినలేదు. దాంతో అబ్బాయి శివ కుమార్‌ను హత్య చేయాలని అమ్మాయి కుటుంబ సభ్యులు పథకం పన్నారు. అందులో భాగంగానే అమ్మాయితో ఫోన్ చేయించి శివకుమార్‌ను హైదరా బాద్‌లోని అమీర్‌పేటకు రప్పించి హత్యచేసి శవాన్ని మూసీ కాలువలో పారే శారు. ఫోన్ కాల్‌డేటా, సిసి కెమెరా పుటేజి ఆధారంగా పటాన్‌చెరు పోలీసులు కేసు ఛేధించి నిందితులైన 5 మందిలో నలుగురిని అదుపులోకి తీసుకుని రిమాండ్‌కు తరలించారు. పరారీలో ఉన్న అమ్మాయి పిన్ని లీల కోసం గాలిస్తున్నారు.

# రౌడీషీటర్ హత్య కేసులో నిందితుల అరెస్టు


భవానినగర్‌లో రౌడీషీటర్‌ను చంపిన కేసులో నిందితుల అరెస్టు వివరాలను వెల్లడిస్తున్న దక్షిణ మండల డిసిపి సాయి చైతన్య. ఫోటోలో టాస్క్‌ఫోర్స్ డిసిపి గుమ్మి చక్రవర్తి తదితరులున్నారు

**హైదరాబాద్, అక్టోబరు 14, ప్రభాతవార్త:** పాతబస్తీలోని భవానినగర్ పోలీసు స్టేషన్ పరిధిలో ఈ నెల నాలుగవ తేదీ రాత్రి జరిగిన రౌడీషీటర్ హత్య కేసులో ఆరుగురు నిందితులను టాస్క్‌ఫోర్స్ పోలీసులతో పాటు భవానినగర్ పోలీసులు సంయుక్తంగా దాడిచేసి పట్టుకున్నారు. ఈ సందర్భంగా నిందితుల వద్ద నుంచి హత్యకు వాడిన మారణాయుధాలతో పాటు మరికొన్ని వస్తువులను జప్తు చేశారు. దీనికి సంబంధించిన వివరాలను దక్షిణ మండల డిసిపి సాయి చైతన్య శుక్రవారం మీడియాకు వెల్లడిం చారు. పాతబస్తీలోని యాకూత్‌పురాకు చెందిన సయ్యద్ భక్తియార్ ఆఘా ఖురేషి ఊరఫ్ మహమ్మద్ (25) ఓ ప్రైవేటు ఉద్యోగి. ఇతను ఓ హత్య కేసుతో పాటు పలు ఇతర కేసుల్లో నిందితుడు. దీంతో రైన్‌బజార్ పోలీసు స్టేషన్‌లో ఇతనిపై రౌడీషీట్ వుంది. కాగా భక్తియార్‌ను ప్రత్యర్థులు కొంతకాలంగా అంత మొందించేందుకు వ్యూహాలు రచించసాగారు. గతంలో భక్తియార్ హత్యచేసిన వ్యక్తి తాలూకు బంధువులు, సన్నిహితులు అదనుకోసం చూడసాగారు. ఈ క్రమంలో భక్తియార్ కదలికలపై పక్కాగా నిఘా వుంచిన ఆనంద్ అగర్వాల్ (27) అనే రౌడీషీటర్‌తో పాటు అతని సన్నిహితులు ఆరుగురు కలిసి ఈ నెల నాలుగవ తేదీ రాత్రి 11 గంటల సమయంలో భవానినగర్ అన్‌మోల్ హోటల్ వద్ద భక్తియార్‌ను కత్తులతో పొడిచి దారుణంగా చంపారు. హత్య తరువాత నిందితులు పారిపోగా దీనిపై భవానినగర్ పోలీసులు కేసు నమోదు చేసి నిందితుల కోసం గాలింపు చేబట్టారు. దీనిపై విచారించిన పోలీసులకు ఈ హత్యకు పాల్పడింది ఆనంద్ అగర్వాల్‌తో పాటు బండ్లగూడకు చెందిన మహ మ్మద్ అబ్దుల్ అన్సార్ అలియాస్ ఖయ్యూం బా (22), షాహీన్ నగర్‌కు చెందిన మీర్జా ఫయాజ్ అలీబేగ్ అలియాస్ అలీ బా (27), మొయిన్ బాగ్‌కు చెందిన సయ్యద్ యూసుఫ్ (23), అజీర్ (23), చంచల్‌గూడకు చెందిన మహమ్మద్ షోయబ్ ఉర్ రహమాన్ (26), అబ్దుల్ ఘని, మోమినా (వీరిద్దరు పరారీలో వున్నారు)గా తేలింది. వీరి కోసం గాలింపు చేబట్టగా గురువారం రాత్రి భవానినగర్‌లోని ఓ స్థావరంలో వీరువున్నట్లు సమాచారం అందగా టాస్క్‌ఫోర్స్ పోలీసులతో పాటు భవానినగర్ పో లీసులు దాడులు చేసి ఆరుగురిని అరెస్టు చేశారు. ఈ సందర్భంగా వీరి వద్ద హత్యకు వాడిన నాలుగు కత్తులు, రెండు ద్విచక్ర వాహనాలు, ఐదు సెల్‌ఫోన్లు లభ్యమ య్యాయి. కాగా ఈ కేసులో నిందితులుగా వున్న ఆనంద్ అగర్వాల్‌పై ఒక హత్యాయత్నం కేసుతో పాటు ఎనిమిది కేసులున్నాయి. ఇందులో చోరీ కేసులే ఎక్కువగా వు న్నాయి. మరో నిందితుడు అబ్దుల్ అన్సార్‌పై ఒక కేసు వుండగా ఇతను ఒకసారి పిడి కింద జైలు పాలయ్యాడు. మూడవ నిందితుడు అలీ బాపై ఒక హత్యాయత్నం కే సు వుంది. ఐదవ నిందితుడు అజీర్‌పై ఒక హత్య కేసుతో పాటు ఐదు హత్యా యత్నం కేసులున్నాయి. పట్టుబడ్డ నిందితులను తదుపరి విచారణ నిమిత్తం భవానినగర్ పోలీసులకు అప్పగించారు. ఈ సమావేశంలో టాస్క్‌ఫోర్స్ డిసిపి గుమ్మి చక్రవర్తి తదితరులు పాల్గొన్నారు.

hmda
మెట్రోపాలిటన్ డెవలప్‌మెంట్ అథారిటీ
5వ అంతస్తు, స్వర్ణజయంతి కాంప్లెక్స్,సంజీవరెడ్డినగర్ రోడ్డు, అమీర్‌పేట, హైదరాబాద్-500082.
నెం.ఓ5/12/2019 | సంక్షిప్త టెండరు ప్రకటన | తేది:14.10.2022
రంగారెడ్డి జిల్లా, బాలానగర్ మండలం, మూసాపేట గ్రామంలో HMDA స్థలం వద్ద టపాసుల స్టాళ్ల కోసం భూమి యొక్క తాత్కాలిక లీజు
హైదరాబాద్ మెట్రోపాలిటన్ డెవలప్‌మెంట్ అథారిటీ (HMDA) వారు మూసాపేట వద్ద మెట్రోకు ఆనుకొని యున్న HMDA కు చెందిన ఖాళీ స్థలము యందు అక్టోబరు, 2022 నెలలో టపాసుల స్టాళ్ళను లీజు ప్రాతిపదిక ఏర్పాటు చేసుకొనేందుకు దరఖాస్తులను ఆహ్వానించుచున్నారు. ఆసక్తిగల వ్యక్తులు/సంస్థలు దరఖాస్తులను HMDA వెబ్‌సైట్ www.hmda.gov.in నుండి డౌన్‌లోడ్ చేసుకొనవచ్చును మరియు దరఖాస్తులను ఎస్టేట్ కార్యాలయం, HMDA, నార్త్‌వింగ్, 5వ అంతస్తు, స్వర్ణజయంతి కాంప్లెక్స్, అమీర్‌పేట, హైదరాబాద్ వద్ద ఏర్పాటు చేసిన టెండరు బాక్సు యందు వేయవలెను. (1) డాక్యుమెంటు డౌన్‌లోడింగ్ ప్రారంభ తేదీ మరియు సమయము: 15.10.2022న ఉ.10.30గం.లు. (2) టెండరు సమర్పణకు చివరి తేదీ మరియు సమయం: 18.10.2022న సా.3.00గం.లు. (3) టెండరు తెరచు తేదీ మరియు సమయము: 18.10.2022న సా.4.00గం.లు.
DIPR No.7820-PP/CL/Advt/1/2022-23 తేది: 14.10.2022 సం/- ఎస్టేటు అధికారి

తెలంగాణ ప్రభుత్వం
నిజాంపేట మునిసిపల్ కార్పొరేషన్ కార్యాలయం, మేడ్చల్-మల్కాజ్‌గిరి జిల్లా
Lr.No.E1/81/2022-23 | ఇ-ప్రొక్యూర్‌మెంట్ టెండరు ప్రకటన | తేది: 13.10.2022
1) నం. సివిల్ పనులకు, రూ: 5.00 లక్షల ధరతో నమోదిత కాంట్రాక్టర్ల నుండి టెండర్లు (1వ పిలుపు) కోరబడుతున్నవి. బిడ్ డాక్యుమెంట్ డౌన్‌లోడ్ ప్రారంభ తేది: 14.10.2022 ఉ.10.30 గం. వద్ద. నిజాంపేట మునిసిపల్ కార్పొరేషన్ కమిషనర్ టెండర్‌ను 15.10.2022 ఉ.10.30 గం. వరకు స్వీకరించి మరియు 15.10.2022న ఉ.10.30 గం.లకు వారు లేదా మునిసిపల్ ఇంజనీర్ వాటిని తెరుస్తారు. తదుపరి వివరాల కొరకు ఇ-ప్రొక్యూర్‌మెంట్ ప్లాట్‌ఫాం https://tender.telangana.gov.in ను దర్శించండి. లేదా నిజాంపేట మునిసిపల్ కార్పొరేషన్ కార్యాలయాన్ని సంప్రదించండి. సం/- కమిషనర్, నిజాంపేట మునిసిపల్ కార్పొరేషన్
DIPR.No.7779-PP/CL/Advt/1/2022-23, తేది: 14.10.2022

వార్త

మనిషి మనసు కొత్త కొత్త
చిగురులు తొడుగుతూ ఉండడమే
ప్రతిభ.
-వినోబాభావే

# చిన్ననీటి వనరులను కాపాడుకోవాలి!

పనిచేయాలనుకునే వారికి దారి దొరుకుతుంది, చేయొద్దు అనుకునేవారికి సాకు దొరుకుతుందంటారు. తెలుగు రాష్ట్రాల నుండి వేలాది టిఎంసిల నీరు వృధాగా సముద్రం పాలవుతున్నా చర్చలు, అనుమతులు, అధ్యయనాలు, కమిటీలతో దశాబ్దాల తరబడి కాలక్షేపం చేశారే కానీ ఆ నీటిని ఒడిసిపట్టి బీడుభూములకు తరలించే గట్టి ప్రయత్నం జరగలేదనే చెప్పొచ్చు. వాస్తవంగా తెలుగురాష్ట్రాల్లో చిన్న,పెద్ద నదులు కలిపి దాదాపు నాలుగువందలకుపైగా పొంగిపొర్లుతున్నాయి. ఈపార్టీ, ఆపార్టీ అనితేడా లేకుండా అధికారంలో ఎవరు ఉన్నా సాగునీటి విషయంలో అంత సమర్థవంతంగా వ్యవహరించలేదనే చెప్పొచ్చు. దీనికితోడు పాలకుల పక్షపాతం, అవగాహనారాహిత్యం, కొందరి అధికారుల దుర్బుద్ధికారణంగా ఆనాటి ఆంధ్రప్రదేశ్‌లో కొన్ని ప్రాంతాలకు తీరని అన్యాయం జరిగింది. అందులో తెలంగాణ, రాయలసీమతోపాటు కోస్తా, ఉత్తరాంధ్రలోని మరికొన్ని ప్రాంతాలు కూడా ఉన్నాయి. అయితే తెలంగాణ రాష్ట్రం ఏర్పడిన తర్వాత టిఆర్‌ఎస్ ప్రభుత్వం ఆవైపు కొంతమేరకు దృష్టిపెట్టిందనిచెప్పొచ్చు. తెలంగాణలోని అత్యధిక జిల్లాలకు సాగునీరు, తాగునీరు అందించే కాళేశ్వరం ఎత్తిపోతల ప్రాజెక్టు నిర్ణీత సమయంలోనే పూర్తిచేయడంతో చాలావరకు నీటి సమస్య తీరిందని చెప్పొచ్చు. అతిపెద్ద నీటివనరులైన గోదావరి, కృష్ణా నదులు తెలుగు రాష్ట్రాల నుంచి ప్రవహిస్తున్నా,బంగారం పండే సారవంతమైన భూములున్నా, ఆరుగాలం కష్టపడి రక్తాన్ని చిందించి ఉత్పత్తులు పెంచే శ్రమజీవులున్నా కేవలం సాగునీటి సౌకర్యం లేని కారణంగా నిరుపయోగం అవుతున్నాయి. మరొకపక్క యేటా లక్షలాది ఎకరాలకు సరిపోయే వేలాది టిఎంసిల నీరు పాలకుల చేతకానితనాన్ని రుజువుచేస్తూ సముద్రం పాలైపోతున్నాయి. దాదాపు ప్రతి సంవత్సరం వెయ్యి టిఎంసిలకుపైగా నికర జలాలు సముద్రంలో కలుస్తున్నాయి. వరద జలాల గురించి ప్రత్యేకంగా చెప్పాల్సిన పనిలేదు. ఈ యేడాది ఖరీఫ్ సీజన్‌లో ఇప్పటికే రెండువేల టిఎంసిలకుపైగా సముద్రంపాలైనట్లు అనధికార అంచనాలు చెప్తున్నాయి. తెలుగు రాష్ట్రాల చరిత్ర పరిశీలించినా కాకతీయులు కానీ, ఆ తర్వాత వచ్చిన విజయనగరాధీశుడు కృష్ణదేవరాయుల కాలం నుండి సాగునీటికి ముఖ్యంగా చిన్ననీటి వనరులకు ఎంతో ప్రాధాన్యత ఇచ్చారు. వాన నీరును వృధాగా పోనీయకుండా భౌగోళిక పరిస్థితులను దృష్టిలో ఉంచుకొని ఒకక్రమపద్ధతి ప్రకారం నీటిపారుదల వ్యవస్థను ఏర్పాటు చేశారు. వాగులు, వంకలకు అడ్డుకట్ట వేసి నీటిని మళ్లించి చిన్నకుంటలు ఏర్పాటు చేయడం అవి నిండితే వాటి అలుగు ద్వారా నీటిని మరొక కుంటలకు ఇలా వరుసగా కుంటలు, చెరువులు ఏర్పాటు చేశారు. వర్షాల వల్ల వస్తున్న నీటిని అంచనా వేసి చిన్న,పెద్ద చెరువులు నిర్మించారు. ఉమ్మడి వరంగల్ జిల్లాలోని రామప్ప,పాకాల లక్కవరం, ఖమ్మం జిల్లాలోని పాలేరు, అలాగే ఆంధ్రప్రదేశ్‌లోని కంభం తదితర చెరువులు ఇందుకు ఉదహరించవచ్చు. ఇలా రాజుల కాలంలోనూ ఆ తర్వాత వచ్చిన బ్రిటిష్ కాలంలో వేలాది చిన్ననీటి వనరులు ఏర్పాటు చేశారు. అవి తెగిపోయి గండ్లుపడినప్పుడు ఎప్పటికప్పుడు మరమ్మతులు చేస్తూ, పూడికలు తీయిస్తూ అందులోనూ ఆయా నీటివనరుల ఆయకట్టు కింద ఉన్న రైతులను భాగస్వాములను చేస్తూ వాటిని కాపాడుకునేవారు. మొత్తం మీద ఆనాటి ప్రభుత్వాలు సాగునీటికి అత్యంత ప్రాధాన్యత ఇస్తుండేవనేది ఇప్పటికీ సజీవ సాక్ష్యాలుగా మిగిలి ఉన్న చిన్ననీటి వనరులు స్పష్టం చేస్తున్నాయి. స్వాతంత్ర్యం వచ్చిన తర్వాత కొంత మేరకు ప్రాముఖ్యత ఇచ్చినా 1980 తర్వాత తగ్గిపోయిందనే చెప్పొచ్చు. చిన్ననీటివనరుల విషయంలోనే కాదు భారీ ప్రాజెక్టుల విషయంలో కూడా తీవ్రమైన నిర్లక్ష్యం జరుగుతున్నదేమోననిపిస్తున్నది. ఆంధ్రప్రదేశ్ ప్రజల కలల ప్రాజెక్టు పోలవరంను ఇందుకు ఉదహరించవచ్చు. గోదావరి నుండి సముద్రంలో వృధాగా కలిసిపోతున్న వేలాది టిఎంసిల నీటి నుండి కొంతైనా వినియోగించుకోవాలనే ఉద్దేశ్యంతో ఆనాటి పాలకుల ఆలోచనలకు 1941లోనే అంకురార్పణ జరిగింది. ఆనాటి నుండి ఏదో ఒక అడ్డంకి వస్తూనే ఉన్నది. ఒకదశలో పోలవరానికి మంగళం పాడినట్లేనని కూడా ప్రచారం జరిగింది. ముఖ్యంగా ఐదువందల కోట్ల రూపాయల వ్యయంతో తాడిపూడి,పుష్కరం ఎత్తిపోతల పథకాల నిర్మాణం జరిగిన తర్వాత ఇక పోలవరానికి మోక్షంలేదనేఅనుకున్నారు. కేవలం ప్రభుత్వాన్ని ఒప్పించగల సామర్థ్యం ఉన్న ఒక రిద్దరు అధికారుల ఒత్తిడి మేరకు ముందు, వెనుక ఆలోచించకుండా పాలకులు ఆనాడు ఆ రెండుఎత్తిపోతల పథకాలకు గ్రీన్ సిగ్నల్ ఇచ్చారు. దీంతో పోలవరం కథ ముగిసిపోయిందనుకున్నారు. ఆ తర్వాత కాంగ్రెస్ ముఖ్యమంత్రిదానికి మళ్లీప్రాణం పోశారు. చాలావరకు అడ్డంకులు తొలగించారు. రాష్ట్ర విభజన తర్వాత పోలవరం పూర్తిచేసే బాధ్యత కేంద్రప్రభుత్వం తీసుకునే విధంగా ఒప్పందం కుదిరింది. కొంతవరకు నిర్మాణం జరిగింది. 2021లోనే పూర్తిచేస్తామని ప్రకటించారు. కానీ ఇప్పటికీ పూర్తికాలేదు. మరో రెండేళ్లు అయినా అవుతుందో లేదో చెప్పలేని పరిస్థితి. అటు చిన్ననీటి వనరులను కాపాడుకోలేకపోయాం. ఇటు కొత్తగా చిన్నాపెద్ద ప్రాజెక్టుల శంకుస్థాపన చేస్తున్నా నిధుల కొరతతో నత్తనడక నడుస్తున్నాయి. వివిధ జనాకర్షక పథకాల కోసం వేలాది కోట్లరూపాయలు గుమ్మరిస్తున్న నేతలు ఇప్పటికైనా ప్రాజెక్టుల నిర్మాణానికి అవసరం మేరకు నిధులు కేటాయించాల్సిన అవసరం ఉంది.

ప్రతీకారాన్ని తీర్చుకుంటే ప్రతి వ్యక్తి తన శత్రువుతో సమానుడే. కాని దాన్ని వదులుకుంటే అతనికన్నా గొప్పవాడవుతాడు.



బేకన్

సాధారణ ప్రజలలో అసాధారణ లక్షణాలు ఉంటాయన్న నమ్మకంపై ప్రజాస్వామ్యం ఆధారపడి ఉంటుంది.



హ్యారీ ఎమర్సన్ పోర్టిక్

## ప్రజావాక్కు

### ధరలు తగ్గించాలి

**ఆకాశానికి** అంటుకుంటున్న కూరగాయల ధరలను చూస్తే సామాన్య, మధ్యతరగతి, బీద ప్రజలు కొనలేని పరిస్థితుల్లో ఉన్నారు. కిలోటమాట ఇరవై ఐదు ఉంటే నేడు యాభై రూపాయలకు, కిలో క్యారెట్ ఎనభై ఉంటే నేడు నూట ఇరవై, కిలో బీన్స్ అరవై ఉంటే నేడు నూట ఇరవైకి కొనడం జరుగుతుంది. ఒకవైపు అధిక వర్షాలతో దిగుబడి తగ్గింది. గతంలో కూరగాయల సాగుభూమి నాలుగునుంచి ఐదు లక్షల ఎకరాలు ఉంటే నేడు కేవలం లక్షన్నర ఎకరాలకు దిగజారిపోయింది. అలాగే అధిక వర్షాలవల్ల కూరగాయలు చెడిపోతున్నాయని హోల్‌సేల్ వ్యాపారులు తక్కువధరకు రైతుల వద్ద కొని వినియోగదారులకు ఎక్కువ ధరకు అమ్మడం జరుగుతుంది. కూరగాయల వ్యవసాయం గిట్టుబాటుకాక నగరాల చుట్టుపక్క ప్రాంతాల్లో రియల్ ఎస్టేట్ వ్యాపారులకు సాగుభూమి అమ్మడం జరుగుతుంది. కావున ప్రభుత్వ అధికారులు రైతులవద్ద నుంచి నేరుగా కూరగాయలు కొని ప్రజలకు ధరలు అందుబాటులో ఉండే విధంగా చర్యలు తీసుకోవాలి.

-ఆళవందార్ వేణుమాధవ్, హైదరాబాద్

### గెలిచేదెవరో..

**మునుగోడు** ఉపఎన్నికలో బి.ఆర్.ఎస్, గెలవకపోతే కెసిఆర్‌పై ప్రతిపక్షాల విమర్శలు మరింత ఎక్కువ అవుతాయి. సొంత రాష్ట్రంలోనే గెలిపించలేకపోయిన పార్టీని ఇక దేశవ్యాప్తంగా ఎలా గెలిపిస్తారని ఈ ఓటమిలో కెసిఆర్‌సత్తా దీంతో తేట తెల్లమయిందని కెసిఆర్ విఆర్‌ఎస్ తీసుకోక తప్పదని ఇలా ఎన్నో విమర్శలు కెసిఆర్‌పై వెల్లువెత్తుతాయి. ఇక కాంగ్రెస్ ప్రతి ఎన్నికల్లోను ఓడిపోతుంది. ఇప్పుడు మునుగోడులో కూడా ఓడిపోతే ఆ పార్టీ పరిస్థితి మరింత దారుణంగా తయారవుతుంది. మునుగోడు ఉప ఎన్నికలో గెలవకపోతే వచ్చే ఏడాది జరిగే అసెంబ్లీ ఎన్నికల్లో గెలుపొందడం కష్టమవుతుంది.

-ఎం.శ్రీనివాస్, హైదరాబాద్

### తస్మాత్ జాగ్రత్త

**నేడు5జిసర్వీస్** సేవలు అందుబాటులోకి వచ్చిన విషయం అందరికీ తెలిసిందే. దీన్ని ఆసరాగా తీసుకొని 4జి నుంచి 5జికి మారండంటూ మెసేజ్‌లతోపాటు మేము 5జి సర్వీసెస్ అందిస్తాం అని లింకులు కూడా పంపించి వాటిపైన క్లిక్ చేస్తే చాలు అంటూ సైబర్ నేరగాళ్లు కొత్త మోసాలకు పాల్పడుతున్నారు. అదినమ్మిపొరపాటున ఎవరైనాఆ లింకులపైనా క్లిక్ చేస్తే వెంటనే వారి ఖాతాలోని డబ్బుని కొల్లగొడుతున్నారు. కాబట్టి ప్రజలందరూ అప్రమత్తంగా ఉండాలి.

-నిమ్మగడ్డ కృష్ణ, హైదరాబాద్

### వదలని జ్వరాలు

**వారం రోజులుగా** డెంగీ, చికెన్‌గున్యా, టైఫాయిడ్, విషజ్వర కేసులు గణనీయంగా పెరుగుతున్నాయి కొందరు విషజ్వరాల తీవ్రతను గమనించకుండా సొంత వైద్యం, కాలయాపన చేస్తూ ప్రాణాలమీదకుతెచ్చుకుంటున్నారు. వాతావరణంలో మార్పులు, పారిశుధ్య సమస్యల కారణంగా వారంరోజులుగా జ్వర ఉధృతి పెరిగినట్లు వైద్యనిపుణులు చెబుతున్నారు. ప్రభుత్వ, ప్రైవేట్, ఆస్పత్రుల్లోని వార్డులన్నీజ్వరాల బాధితులతో కిటకిటలాడుతున్నాయి. ప్రధానంగా విషజ్వరాల ప్రభావంతో ప్లేట్ లెట్‌లు తగ్గిపోయి కార్పొరేట్‌వైద్యశాలలో చేరిచికిత్సకు వేలాది రూపాయలు ఖర్చు చేస్తున్నారు. గతంలో కొవిడ్ బారిన పడినవారు ఈ జ్వరాలతో మరింత ఇబ్బందిపడుతున్నారు. జ్వరం మాత్రలు వాడుతున్నా మూడు రోజులపాటు జ్వరం తగ్గకుండా ఉంటే వైద్యులను సంప్రదించి సకాలంలో చికిత్స పొందాలి.

-చల్లాచంద్రశేఖర్‌రెడ్డి, కలువాయి, నెల్లూరుజిల్లా

### గుంతలు పూడ్చేది ఇంకెప్పుడు?

**బండ్లగూడ** జాగీర్ మున్సిపాలిటీ పరిధిలో కుండపోత వర్షాలకు రోడ్లు ఛిద్రమై వాహనాలకు అంతరాయం కలుగుతుంది. బండ్లగూడ జాగీరు ట్రాఫిక్ సిగ్నల్ చౌరస్తా నుండి కిస్మత్‌పూర్ వరకు. వెస్ట్‌ఎండ్ కాలనీ హిమగిరి కాలనీ హైదర్షకోట ప్రాంతాలలో చెరువులను తలపించుతున్నాయి. ప్రమాదాలకు గురి అయిన సంబంధిత అధికారులు నిమ్మకు నీరెత్తినట్లు ఉండడం సరైన సమయంలో స్పందించకపోవడం గొప్పలు చెప్పుకునే తెలంగాణ ప్రభుత్వానికి అవమానకరం నాణ్యత లేని రోడ్లు లంచగొండి ప్రభుత్వాలకు సంకేతం. ఇప్పటికైనా స్పందించి అధికారులు ప్రజలకు అసౌకర్యం కలగకుండా చేస్తారని కాలనీ వాసులు ఆశించుతున్నారు.

-పూసాల సత్యనారాయణ, హైదరాబాద్

### మూఢనమ్మకాలకు సమాజం బలికానుందా?

**ఏమిటో** ప్రభుత్వాలు ఎందుకు ఇంత నిర్లక్ష్యంగా వ్యవహరిస్తున్నాయో అర్థం కావడమే లేదు. మూఢనమ్మకాలను, మాంత్రికుల్ని ఎక్కడికక్కడ నియంత్రించకుండా, నిషేధించకుండా, నిర్మూలించకుండా తత్సారం చేస్తుండడంతో వాటి అంతర్యం ఏమై ఉంటుందో తెలియడంలేదు. చట్టాలు, న్యాయాలు కూడా వీటిపై స్పందించలేని దీనస్థితిలో చిక్కుకుపోవడం అత్యంతశోచనీయం. ఎన్నో ఆశలుచూపి మూఢనమ్మకాలపై మక్కువ పుట్టించి తమను విశ్వసించే కొంత మంది వాడుకుంటూ మూఢనమ్మకాలను ప్రచారం చేస్తున్నారు. ఈ మూఢనమ్మకాలను నిర్మూలించే చట్టం రావాలి.

-బి.ఎన్.సత్యనారాయణ, హైదరాబాద్

**ఎడిట్ పేజీకి..** ఆర్థిక, సాంఘిక, రాజకీయ పరిణామాలకు సంబంధించిన విశ్లేషణాత్మక వ్యాసాలు పంపగోరేవారు ఈ కింది ఈ మెయిల్ చిరునామాకు పంపగలరు. e-mail : editpage@vaartha.com

# ప్రజాస్వామ్యమా! పైసల స్వామ్యమా?

**రానురాను కమిషన్‌పట్ల భయభక్తులు సన్నగిల్లిపోతున్నాయి. చట్టాల్లోకూడా కొన్ని లోపాలున్నాయి. వాటిని ఉపయోగించుకుంటున్నారు. ఎన్నికల్లో ఇష్టానుసారంగా వెచ్చిస్తున్న నిధులపై ఉన్నతస్థాయిలో ఎన్నోసార్లు సమావేశాలు, సమీక్షలు జరిగాయి, జరుగుతున్నాయి. ఎన్నికల వ్యయంలో నల్లధనందే పెద్దవాటా అనేది అందరికి తెలిసిందే. ఏదిఏమైనా ఎక్కడో ఒకదగ్గర ఈ అక్రమాలను నిరోధించి అడ్డుకట్టవేసే ప్రయత్నాలు ప్రారంభంకావాలి. అందుకు ఎన్నికల కమిషన్ రాజకీయాలకు అతీతంగా నిష్పాక్షికత, విశ్వసనీయతే ఊపిరిగా పనిచేయాలి. అప్పుడే ప్రజాస్వామ్యానికి అర్థంపర్థం ఉంటుంది.**

ప్రజాస్వామ్య మనుగడకు ఎన్నికలు ప్రాణం వంటివి. ఆ ఎన్నికలకు కమిషనే ఊపిరి. ధనబలం, అంగబలం ఉన్నవారితోపాటు నేరచరితులు ప్రవేశిస్తుండడంతో ఎన్నికల ప్రక్రియ అపహాస్యంగా మారిపోతుండడం ప్రజాస్వామ్యవాదులకు ఆందోళన కలిగిస్తున్నది. బడితగలవారిదే బర్రె అన్నట్లో, రాజ్యం వీరభోజ్యం అన్నట్లో, ఎన్ని అడ్డదారులు తొక్కి అయినా అధికారం దక్కించుకోవాలనే ఆరాటపడే వారి సంఖ్య అంతకంతకు పెరిగిపోతున్నది. అధికారం, పదవులు, డబ్బున్నవారి గుత్తసొత్తుగా మారిపోతున్నాయి. దీంతో ఎన్నికల్లో అక్రమాలకు అదుపులేకుండా పోతున్నది. డబ్బులిచ్చో, మద్యం సరఫరా చేసో, అవీఇవీ కాకపోతే భయపెట్టో, బతిమిలాడో, ప్రలోభ పెట్టో ఏదోరకంగా ఓటర్లనే కాదు చోటా బడా నాయకులను కూడా తమవైపు తిప్పుకునేందుకు సకల ప్రయత్నాలు చేస్తున్నారు. ఈ పార్టీ, ఆపార్టీ అనికాదు దాదాపు అన్ని పార్టీలు అదే పంథాలోపయనిస్తున్నాయి. అసలు రాజకీయమే జీవనంగా సాగించే నాయకులు కరవైపోయారు. తమ ఆస్తులను కాపాడుకునేందుకో, మరింత పెంపొందించుకునేందుకో, సంఘంలో గౌరవప్రతిష్టలు ఉంటాయనే భావనతో రాజకీయాల్లో ప్రవేశించేవారి సంఖ్య పెరిగిపోతున్నది. అలాంటి వారికే పార్టీలు కూడా రెడ్‌కార్పెట్‌తో స్వాగతం పలుకుతున్నాయి. ఆర్థిక,అంగబలం లేనివారు ఆ ఛాయలకు వెళ్లలేని పరిస్థితులు దాపురించాయి. ఒకపక్క కులరహిత సమాజాన్ని నిర్మిద్దామని పెద్దపెద్ద ఉపన్యాసాలు చేసే పార్టీ నేతలు టిక్కెట్లు ఇచ్చేటప్పుడు మాత్రం ఆయాప్రాంతాల్లో వారికున్న కులబలం ఎంత? ఏ మేరకు సమీకరించగలుగుతారు? వారి ఆర్థిక స్తోమత ఏమిటి? తదితర వివరాలు సేకరించి వాటి ఆధారంగా టిక్కెట్లు కేటాయిస్తున్నారు. గతంలో ఆనాటి నేతల్లో ఇవి మనసుల్లో ఉన్నా బయటకు కన్పించేవారు కాదు. ఇప్పుడు ఆ పరిస్థితులు లేవు. చివరకు పార్టీ టిక్కెట్లు కూడా డబ్బు పెట్టి కొనుక్కునే దురదృష్టపు రోజులు దాపురించాయి. టిక్కెట్ల కేటాయింపులో కానీ అటు ప్రచారంలోనూ, వ్యూహాల్లోనూ, అన్నింటిలోనూ ధనలక్ష్మిదే కీలకపాత్రగా మారిపోయింది. ప్రజాసేవ, నీతినిజాయితీ, సమర్థత, అంకితభావం అనే పదాలు కనుమరుగైపోయాయి. మరొకపక్క ఏ పార్టీ ఎవరితో ఎప్పుడు పొత్తుపెట్టుకుంటుందో, సమీకరణలు ఎలా జరుగుతున్నాయో పరిశీలిస్తే విస్తుపోవాల్సి వస్తుంది. ఒకనాడు ఉత్తర భారతానికే పరిమితమైన ఆయారాం,గాయారం సంస్కృతి ఇప్పుడు దక్షిణ భారతానికి ప్రధానంగా తెలుగు రాష్ట్రాల్లో పరాకాష్ఠకు చేరిందని చెప్పచ్చు. గతంలో కూడా నేతలు పార్టీలు మారిన సందర్భాలున్నాయి. సిద్ధాంతపరంగా విభేదాలు ఏర్పడినప్పుడు తమ తమ అభిమానులకే కార్యకర్తలతో చర్చించి వారిని ఒప్పించి కొంత వరకు మెప్పించి పార్టీ మారేవారు. ఒక పార్టీ టిక్కెట్టుపై గెలిచి మరొకపార్టీలో చేరితే తమను గెలిపించిన ప్రజలకు ఏముఖం పెట్టుకొని జవాబు చెప్పాలనే జంకుబిడియం ఉండేది. ఇప్పుడు అవేమీలేవు. గెలుపే లక్ష్యంగా, అధికారమే పరమావధిగా అడుగులు వేసేందుకు ఏమాత్రం వెనుకాడడం లేదు. ఫలితంగా రాజకీయాల రూపురేఖలు మారిపోతున్నాయి. పెట్టుబడి,

దామెర్ల సాయిబాబ

రాబడి, తిరిగి పెట్టుబడి, ఇలా విషవలయంగా మారిపోయింది. ఈ ఆరాట పోరాటాల్లో కొందరు నేతలు చేయని అక్రమాలు అంటూ ఉండడం లేదు. తొక్కని అడ్డదారులు లేవు. ఇదేదో కొత్త విషయం కాదు. అందరికి తెలిసిందే. ఎక్కడ ఎన్నికలు జరిగినా, ఎంత పెద్ద ఎత్తున నల్లధనం పట్టుబడుతున్నదో, మరెంతటి అక్రమ మద్యాన్ని స్వాధీనం చేసుకుంటున్నారో తెలియందికాదు. ప్రస్తుతంతెలంగాణలో జరుగుతున్న మునుగోడు నియోజకవర్గంలో జరుగుతున్న ఎన్నికల్లో కొందరు నేతలు చేస్తున్న విన్యాసాలు, వెచ్చిస్తున్న ధనం చూస్తే విస్తుపోవాల్సి వస్తుంది. బహుశ దేశంలోనే అత్యంత ఖరీదైన ఎన్నికగా ప్రచారం జరుగుతున్నది. మొన్నటివరకు ఈ నియోజకవర్గంనుంచి ప్రాతినిధ్యం వహిస్తున్న కోమటిరెడ్డి రాజగోపాల్ రెడ్డి కాంగ్రెస్ పార్టీకి శాసనసభ్యత్వానికి రాజీనామా చేసి బిజెపిలో చేరి ఆపార్టీ అభ్యర్థిగా రంగంలోకిదిగారు. ఇది కొంతలోకొంత మేలు అని చెప్పొచ్చు. ఆయన ఉద్దేశాలుఏమైనా, లక్ష్యాలుఏమైనా, తాము ఏ పార్టీగుర్తుపై గెలిచారో ఆపార్టీకి రాజీనామా చేసి తాను కొత్తగా చేరిన పార్టీనుంచి పోటీచేసి ప్రజల తీర్పునుకోరడం ఇదికొంతవరకు మంచి సంప్రదాయమే. కానీ ఒకపార్టీ సింబల్ మీద గెలిచి మూకుమ్మడిగా ఆ పార్టీకి గుడ్‌బైచెప్పి కొత్తపార్టీలో చేరి పదవులను

ఒక్క మాట

అనుభవిస్తున్నవారు ఆలోచించాలి. పేర్లురాసి వారిని ఇబ్బందిపెట్టడం ఎందుకు కానీ చట్టపరంగా ఇది తప్పుకాకపోయినా నైతికంగా ఎంతటి పొరపాటో విజ్ఞతతో ఆలోచించాలి. ఇక ఇప్పుడు జరుగుతున్న మునుగోడు ఉప ఎన్నికలో గెలిచిన అభ్యర్థి సంవత్సరం కాలం మాత్రమే ఆ పదవిలో ఉంటారు. ఆ తర్వాత తెలంగాణకు జరుగుతున్న సాధారణ ఎన్నికల్లో మళ్లీ పోటీ చేయాల్సి వస్తుంది. కేవలం యేడాదికోసం ఇంతటి భారీఖర్చు ఎందుకు పెడుతున్నారనే ప్రశ్న ఉదయించక తప్పదు. ఈ ఎన్నికలను బిజెపి, టిఆర్‌ఎస్, కాంగ్రెస్ మూడు పార్టీలు ప్రతిష్టాకరంగా తీసుకున్నాయి. రాబోయే సాధారణ ఎన్నికలకు ఇది సెమీఫైనల్స్‌గా భావిస్తున్నాయి. అందుకే గజకర్ణ, తక్కుటమార గోకర్ణ విద్యలన్నీ ప్రదర్శించేందుకు సిద్ధమవుతున్నారు. ఒక్కొక్క ఓటుకు పది,ఇరవై వేల రూపాయల వరకు వెచ్చిస్తున్నారని పరస్పర ఆరోపణలు వినిపిస్తున్నాయి. ముందు చూపుతో మందు, సామాగ్రి చేరవేసుకుంటున్నారనే వార్తలు ప్రజాస్వామ్యవాదుల్లో ఆందోళన కలిగిస్తున్నాయి. నామినేషన్ పర్వం శుక్రవారంతో ముగిసింది. ఇప్పటికే కోట్లాది రూపాయలు పోలీసులకు పట్టుబడ్డాయి. ప్రజాస్వామ్యానికి ప్రాణపదమైన ఎన్నికలో అక్రమాలు జరగకుండా ఆపలేరా? స్వేచ్ఛగా ఎన్నికలో ఓటు వేసే వాతావరణం కల్పించలేరా? మద్యం పంపిణీ చేయకుండా చట్టాలు లేవా? అధికారులు లేరా? తదితర ప్రశ్నలన్నింటికి జవాబు చెప్పడం కష్టతరంగా మారింది. చట్టాలున్నాయి. అధికారులున్నారు. భవిష్యతును దృష్టిలో ఉంచుకొని రాజకీయ ఒత్తిడిలకు లొంగకుండా రాగద్వేషాలకు అతీతంగా వ్యవహరించగలిగే స్వతంత్ర ప్రతిపత్తి హోదాతో దేశంలోని చట్టసభలకు ఎన్నికలు నిర్వహించేందుకు మన రాజ్యాంగ నిర్మాతలు కేంద్ర ఎన్నికల కమిషన్‌ను ఏర్పాటు చేశారు. 1952 నుంచి లోక్‌సభ, రాజ్యసభ, శాసనసభ ఎన్నికలు ఆ ఎన్నికల కమిషన్ నిర్వహణ, పర్యవేక్షణలో జరుగుతున్నాయి. రాష్ట్రపతి, ఉపరాష్ట్రపతి ఎన్నికలు కూడా ఈ పరిధిలోకే వస్తాయి. అది ఆదిలో ఏకసభ్యకమిషన్‌గా ఏర్పడి ఆ తర్వాత త్రిసభ్య కమిషన్‌గా రూపాంతరం చెందింది. ఎన్నికల్లో ఎలా ప్రచారం చేయాలి? ఎంత డబ్బు ఖర్చుపెట్టాలి? సభలు, సమావేశాలు ఏ సమయం వరకు నిర్వహించుకోవచ్చు? ఎన్ని వాహనాలు వాడాలి? తదితర విషయాల్లో స్పష్టమైన నిబంధనలతో ఎన్నికల నియమావళిని రూపొందించారు. కానీ క్షేత్ర స్థాయిలో మాత్రం అవేవీ కన్పించడం లేదు. గత ఎన్నికల్లో కూడా వేలాది కోట్ల రూపాయలు వెచ్చించారు. రేపు మునుగోడులో జరగబోయే ఎన్నికలకు అందరూ కలిసి ఐదువందల కోట్లకు పైనే వెచ్చించవచ్చునని ఊహాగానాలు వెలువడుతున్నాయి. అసలు ఇలాంటి నియమావళి ఉందని, దాన్ని తప్పకుండా అధికారులు అమలు చేయాలనే విషయంలో చట్టాలున్నా చాలాకాలం పాటు దాన్ని ఫైళ్లలోనే నిద్రపుచ్చారు. చంద్రశేఖర్ ప్రధానమంత్రిగా ఉన్నప్పుడు ఎన్నికల కమిషన్‌కు శేషన్ నియామకం తర్వాతకమిషన్‌కు ఎక్కడలేని గుర్తింపు, ప్రాముఖ్యత వచ్చాయి. ఒక్కమాటలో చెప్పాలంటే ఎన్నికల కమిషన్ అంటూ ఒకటిఉందని, దానికి నియమావళి ఉందనే విషయం సాధారణ పౌరులకు అప్పుడే తెలిసింది. రాజకీయ ఒత్తిడిలకు లొంగకుండా నీతినిజాయితీతో వ్యవహరిస్తే ఉన్న చట్టాలతోనే ఎంతవరకు చేయవచ్చునో ఆయన చేతల్లో చేసి చూపించారు. కొమ్ములు తిరిగిన నాయకులకు చెమటలు పట్టించారు. కరెంట్ స్తంభాలకు జెండాలు కట్టాలన్నా, గోడల మీద రాయాలన్నా వెనుకాముందు ఆలోచించాల్సిన పరిస్థితులు తెప్పించారు. ఏ తప్పు చేస్తే ఏమూలనుంచి కనిపెట్టి చర్యకు ఒడిగడతారోననే భయం అభ్యర్థులలో,వారిని బలపరుస్తున్న అనుచరుల్లో నెలకొనే పరిస్థితి తీసుకువచ్చారు. నిబంధ నలకు విరుద్ధంగా ఎక్కడ ఏమాత్రం వ్యవహరించినా చర్యలు తీసుకోవడానికి ఇదే అధికారులు ఆనాడు ఏమాత్రం వెనుకంజ వేయలేదు. శేషన్‌తర్వాత కమిషన్ అంత తీవ్రంగా వ్యవహరించకపోయినా తన ఉనికిని కాపాడుకుంటూ వస్తున్నది. రానురాను కమిషన్ పట్ల భయభక్తులు సన్నగిల్లిపోతున్నాయి. చట్టాల్లో కూడా కొన్ని లోపాలున్నాయి. వాటిని ఉపయోగించుకుంటున్నారు. ఎన్నికల్లో ఇష్టానుసారంగా వెచ్చిస్తున్ననిధులపై ఉన్నతస్థాయిలో ఎన్నోసార్లు సమావేశాలు, సమీక్షలు జరిగాయి, జరుగుతున్నాయి. ఎన్నికల వ్యయంలో నల్లధనందే పెద్దవాటా అనేది అందరికి తెలిసిందే. ఏదిఏమైనా ఎక్కడో ఒకదగ్గర ఈ అక్రమాలను నిరోధించి అడ్డుకట్టవేసే ప్రయత్నాలు ప్రారంభంకావాలి. అందుకు ఎన్నికల కమిషన్ రాజకీయాలకు అతీతంగా నిష్పాక్షికత, విశ్వసనీయతే ఊపిరిగా పనిచేయాలి. అప్పుడే ప్రజాస్వామ్యానికి అర్థంపర్థం ఉంటుంది. ●

# పేదరికంతో పలు దేశాలు సతమతం!

గత రెండు సంవత్సరాలుగా కొవిడ్ మహమ్మారి అన్ని రంగాలతోపాటు విద్యారంగంలోనూ తీవ్రమైన అసమానతలకు కారణమైంది. ముఖ్యంగా పేద, మధ్య ఆదాయ దేశాల్లో పిల్లలు చదువు నేర్చుకునే క్రమంలో పెద్దఎత్తున పేదరికం, పలు అసంబద్ధాలు పెరగడానికి కారణం అయింది. 2022 'ది స్టేట్ ఆఫ్ గ్లోబల్ లెర్నింగ్ పావర్టీ' రిపోర్ట్ ప్రకారం కొవిడ్‌కు ముందు, నేర్చుకునే పేదరికం 54శాతం ప్రపంచవ్యాప్తంగా ఉండగా, కొవిడ్ తర్వాత ఈ పేదరికం మరింతగా పెరిగి నేడు 75 శాతానికి పెరిగింది. 10సంవత్సరాల పిల్లల్లో 70 శాతం మంది కనీసం అచ్చు పుస్తకం చదవడం,అర్థం చేసుకోకపోవడం జరుగుతుంది అని తెలిపారు. ప్రపంచదేశాల్లో అభ్యసనా సంక్షోభం మరింత తీవ్రతరం అయింది. దీంతో జీవితకాల సంపాదనలో 21 ట్రిలియన్ డాలర్ల నష్టం వాటిల్లింది. విద్య, అభ్యసన ఘోరంగా ఉంది. తక్కువ, మధ్య ఆదాయ దేశాల్లో పేదరికం పెరగడం వల్ల మూడింటలో ఒకవంతు నేర్చుకునే పేదరికం పెరిగింది. యునెస్కో, యునిసెఫ్ వంటి సంస్థలు నివేదికల ప్రకారం 57 శాతంగా ఉన్న లెర్నింగ్ పావర్టీ నేడు 78 శాతం పెరిగింది. అనగా ప్రపంచ జిడిపిలో 17శాతం ఆదాయం నష్టం వాటిల్లింది. ముఖ్యంగా లాటిన్ అమెరికా, కరేబియన్ ప్రజలు దక్షిణ ఆసియా ప్రాంతంలో ఈ చదువుకునే పరిస్థితి క్షీణించింది. దీనికి కారణం పాఠశాలలు ఎక్కువ కాలం మూతపడటం, ఉద్యోగ ఉపాధి అవకాశాలు లేక ప్రజలు ఆదాయం పడిపోవడం వల్ల ఈ నేర్చుకునే పేదరికం ఆకాశాన్ని తాకింది. ఆఫ్రికా దేశాల్లో

ఐ.పి.రావు


84 శాతంపైబడి ఉన్నట్లు గణాంకాలు చెబుతున్నాయి. ఈ అంశాలు అన్ని 'ఎమర్జింగ్ డేటా' విశ్లేషణ ద్వారా ప్రపంచ వ్యాప్తంగా బహిర్గతం అయింది. అయితే సబ్‌సహారా ప్రాంతంలో కొంతమేరకు బాగానే ఉన్నట్లు తెలుస్తోంది. ప్రతి పిల్లవాడిని పాఠశాలలో ఉంచాలి. తరచూ అభ్యసనా స్థాయిలు పరీక్షించి, మెరుగైన ఫలితాలు సాధించే విధంగా కృషి చేయాలి. బోధనా ప్రాముఖ్యత పెంచాలి. నూతన శాస్త్ర సాంకేతిక పరిజ్ఞానంతో ముందుకుసాగాలి. వివిధస్థాయిల్లో అసమానతలు, అంతరాలు తొలగించాలి. విద్య వివిధమార్గాల ద్వారా 'ట్రాన్స్‌ఫర్మేషన్' జరగాలి. దీనికి అనుగుణంగా డిజిటల్ ఇన్‌ఫ్రాస్ట్రక్చర్ ఏర్పాటు చేసి, విద్యార్థులకు ముఖ్యంగా పాఠశాలలకు అందుబాటులోకి తేవాలి. ఇక భారతదేశంలో 'దాల్‌బర్గ్' రిపోర్ట్ ప్రకారం సుమారు 40 శాతం విద్యార్థులకు డిజిటల్ లెర్నింగ్ అందుబాటులో లేదు అని తెలిపింది. అయితే వాట్సాప్ అందుబాటులో ఉంది. భారత్ నెట్, తెలంగాణ ఫైబర్ గ్రిడ్ మంచి ఫలితాలు ఇస్తున్నాయి. ప్రస్తుతం భారత్ నెట్ ఆధ్వర్యంలో సుమారు 1,80,000 గ్రామాలు నెట్‌వర్క్ కలిగి ఉన్నాయి. స్వయంప్రభ ద్వారా 2017లో 34 'డైరెక్ట్ -టు-హోం' విద్యా సమాచారం అందిస్తున్నారు. అదే సమయంలో నేషనల్ డిజిటల్ లైబ్రరీ దీక్ష యాప్ ద్వారా కరికులం అందుబాటులోకి వచ్చింది. ఇన్ని ఏర్పాట్లు చేసినా భారతదేశంలో నేటికీ 22 శాతం పాఠశాలలకే నెట్‌వర్క్ సామర్థ్యం, సదుపాయాలు కలిగి ఉన్నాయి. నేటికీ గ్రామాల్లో 29శాతం మాత్రమే బ్రాండ్ బ్యాండ్ సౌకర్యాలు కలిగి ఉండగా, నగరాల్లో 93 శాతం ఈ సౌకర్యాలు కలిగి ఉన్నాయి. ప్రస్తుతం మారుతున్న కాలానికి అనుగుణంగా ఉపాధ్యాయులు, విద్యార్థులు నూతన శాస్త్ర సాంకేతిక పరిజ్ఞానంతో బోధనాభ్యసనా ప్రక్రియలు మరింతగా మెరుగుపరుచుకోవాలి. ఐక్యరాజ్యసమితి సుస్థిర అభివృద్ధి లక్ష్యాలు చేరుకోవాలి. ప్రపంచంలో అత్యున్నత స్థాయికి, చేరుకోవడానికి వివిధ రకాల అంతరాలను నిర్మూలించుకుని,సుస్థిర అభివృద్ధి లక్ష్యాలు చేరుకోవాలి. అదే సమయంలో ప్రభుత్వాలు విద్యారంగానికి ఎక్కువనిధులు మంజూరుచేయాలి. దేశ జిడిపిలో ఆరుశాతం నిధులు ఇకనైనా కేటాయించాలి. భవిష్యత్తు తరాలకు అవసరమైన విద్య, నైపుణ్యాలు కలిగిన విద్యార్థులను తయారు చేసే విధానం అమలు చేయాలి. ఖాళీ పోస్టుల భర్తీకి చర్యలు చేపట్టాలి. లైబ్రరీ లేబరేటరీ సౌకర్యాలు ఏర్పాటు చేయాలి. కొవిడ్ కాలంలో కర్ణాటక రాష్ట్రంలో 'టమ్‌కర్' వంటి స్వచ్ఛంద సంస్థలు విద్యార్థులకు చక్కటి విద్యాబోధన సౌకర్యాలు అందించారు. ఆవిధంగా దేశవ్యాప్తంగా పలుస్వచ్ఛంద సంస్థలు విద్యాభివృద్ధికి కృషి చేయాలి. గిరిజన, వెనుకబడిన ప్రాంతాల్లో ప్రజలకు విద్య అందించేందుకు ముందుకు రావాలి. అప్పుడు మాత్రమే వంద శాతం అక్షరాస్యత సాధించుటకు వీలుకలుగుతుంది. వచ్చే శతాబ్ది ఉత్సవాలు భారత స్వాతంత్ర్య వేడుకలు నాటికైనా ప్రభుత్వాలు, ప్రజలు కలిసి నూరుశాతం అక్షరాస్యత సాధించుటకు మార్గాలు ఇప్పటి నుంచే ప్రణాళికలు రూపొందించి అమలు చేయాలి. ●

# భారత కీర్తిపతాక డాక్టర్ అబ్దుల్‌కలాం

దేశానికి తొలి మిసైల్ అందించిన అబ్దుల్ కలాం తమిళనాడు రాష్ట్రంలోని రామేశ్వరంలో ఒక తమిళ ముస్లిం కుటుంబంలో 1931 అక్టోబరు 15న జన్మించారు. తండ్రి జైన్‌లబ్దీన్ ఒక పడవ యజమాని, తల్లి ఆషియమ్మ ఒక సాధారణ గృహిణి. చిన్నతనం నుండే కుటుంబ సహాయములకై కలాం పనిచేసేవారు. పాఠశాల విద్య తరువాత వారు వార్తాపత్రికలు పంపిణీ చేసేవారు. కలాం కుటుంబంలో చివరి వాడు కావటం వలన తల్లిదండ్రులకు చేరిక ఎక్కువగా ఉండేది. బాల్యం నుండే కష్టపడి కుటుంబ భారాన్ని మోయడానికి స్వచ్ఛందంగా పనిచేసే తత్త్వం కలిగివుండేవారు. విద్యలో ఎప్పుడూ ఏదో నేర్చుకోవాలనే తపనతో వుండేవారు. విద్యార్థిగా సత్ప్రవర్తన కలిగివుండి ఉపాధ్యాయులు చెప్పిన మాటకు గౌరవించి నడుచుకునేవారు. రామనాథపురం స్వార్జ్ మెట్రిక్యులేషన్ స్కూలులో పాఠశాల విద్యపూర్తి చేశాక, తిరుచిరాపల్లిలోని సెయింట్ జోసెఫ్స్ కళాశాలలో భౌతిక శాస్త్రంలో 1954వ సంవత్సరంలో పట్టా పొందారు. 1955లో మద్రాసులో ఏరోస్పేస్ ఇంజినీరింగ్ విద్యనభ్యసించుటకు ప్రవేశం పొందారు. అందులో వారు చేస్తున్న పనిలో పురోగతి లేకపోవుట వలన డీన్ అసంతృప్తి, మూడు రోజుల గడువు విధించి, పూర్తి చేయకపోయినట్లయితే స్కాలర్‌షిప్ రద్దు చేస్తానని బెదిరించగా, ఎంతో శ్రమకోర్చి ప్రాజెక్టు పూర్తిచేసి, డీన్ సంతోషపడేలా చేశారు. యుద్ధ పైలట్ కొరకు ప్రవేశపరీక్ష రాసి అందులో ఉత్తీర్ణత సాధించలేకపోయారు. మద్రాస్ ఇనిస్టిట్యూట్ ఆఫ్ టెక్నాలజీ నుండి పట్టాపొందిన తరువాత 1960లో డి.ఆర్.డి.వో లో ఏరోనాటికల్ డెవలప్మెంట్ ఎస్టాబ్లిష్మెంట్ శాస్త్రవేత్తగా చేరారు. వారు భారత సైన్యం కోసం ఒక చిన్న హెలికాప్టర్ చేయడంద్వారా తమ వృత్తిని ప్రారంభించారు. 1969లో భారత అంతరిక్ష పరిశోధనా సంస్థలో (ఇస్రో) చేరి, మొట్టమొదటి స్వదేశీ ఉపగ్రహ వాహనం (ఎస్.ఎల్.వి-3) ప్రయోగానికి డైరెక్టర్‌గా పనిచేశారు. 1970 సంవత్సరం

డాక్టర్ దేవులపల్లి పద్మజ

జులైలో ఈ వాహనం రోహిణీ ఉపగ్రహాన్ని భూమి దగ్గర కక్ష్యలో విజయవంతంగా ప్రవేశపెట్టింది. ఇస్రోలో పనిచేయడం తన జీవితంలో అతిపెద్ద విజయాలలో ఒకటిగా కలాం పేర్కొన్నారు. 1970-1990 మధ్యకాలంలో పోలార్ ఎస్.ఎల్.వి, ఎస్. ఎల్. వి-3 ప్రాజెక్టుల అభివృద్ధికి కృషి చేశారు. 1982వ సంవత్సరంలో డీఆర్డీవో డైరెక్టరుగా బాధ్యతలు స్వీకరించి గైడెడ్ మిసైల్స్ అయిన అగ్ని, పృథ్వీ మిసైళ్లను అభివృద్ధి చేసి ప్రయోగించడంలో కీలక పాత్ర పోషించారు. ఈయనకు తొలి మిసైల్ మ్యాన్' అనే పేరుకూడా ఉంది. జులై 1992 నుండి డిసెంబరు 1999 మధ్య



నేడు అబ్దుల్ కలాం జయంతి

ప్రధానమంత్రి శాస్త్రీయ సలహాదారుగా డిఫెన్స్ రీసెర్చ్ అండ్ డెవలప్‌మెంట్ ఆర్గనైజేషన్ ముఖ్యకార్యదర్శిగా పనిచేశారు. ఇదే సమయంలో జరిపిన పోఖ్రాన్-2 అణుపరీక్షలలో కలాంరాజకీయ, సాంకేతిక పాత్ర పోషించారు. ఈ అణు పరీక్షతో భారతదేశాన్ని అణ్వస్త్రరాజ్యాల సరసన చేర్చి ఘనత వహించారు. కలాంగారి అత్యంత ఇష్టమైన వృత్తి ఉపాధ్యాయవృత్తి. విద్యార్థులకు, పరిశోధకులకు నిరంతరం ఉత్తేజకరమైన సూచనలు, సలహాలు ఇస్తూ మార్గదర్శకంగాను, ప్రయోగాత్మకంగాను ఉండేవారు. దేశ భవిష్యత్తుకు నిత్యం కలలు కనేవారు. ఆ కలలు సాకారం చేసుకునేందుకు నిరంతరం కృషి చేసేవారు. వీరు అనేక రచనలు చేశారు. ఇండియా-2020, ఇగ్నైటెడ్ మైండ్స్, ఇడియా-మై డ్రీం, ఎన్విజినింగ్ ఎన్ ఎంపవర్డ్ నేషన్ వంటి ప్రభావవంతమైన రచనలు చేశారు. వీరు వింగ్స్ ఆఫ్ ఫైర్, సైంటిస్ట్ టు ప్రెసిడెంట్, ఎటర్నల్ క్వెస్ట్, ది.విజనరీ ఆఫ్ ఇండియా వంటి జీవిత చరిత్రలు రాసి దేశానికి మార్గదర్శకంగా నిలిచారు. డా.ఎ.పి.జె అబ్దుల్ కలాంకు 1981లో పద్మ భూషణ్, 1990లో పద్మ విభూషణ్, 1997లో భారతరత్న వంటి భారతదేశ అత్యున్నత పురస్కారాలు వరించాయి. అలాగే దేశంలో ఉన్న విశ్వవిద్యాల యాలలో కనీసం 30విశ్వవిద్యాలయాలు గౌరవ డాక్టరేట్లు ప్రదానం చేశాయి. కలాం ఆజన్మ బ్రహ్మచారి. క్రమశిక్షణకు అత్యంత ప్రాధాన్యత ఇచ్చేవారు. జన్మరీత్యా ముస్లిం కుటుంబానికి చెందినప్పటికీ భగవద్గీతను కూడా పఠించేవారు. శాంతికాముకుడిగా పేరుగాంచారు. వారు తమకు ముగ్గురు తల్లులు అని గర్వంగా చెప్పుకునేవారు. ఒకరు జన్మనిచ్చిన తల్లి, మరొకరు భారత సంగీతానికి అమ్మ అని పిలువబడే ఎం.ఎస్.సుబ్బలక్ష్మి, మరొకరు ప్రపంచానికి తల్లిగా పిలువబడే మదర్ థెరిస్సా. 'భారత రత్న అవార్డుతీసుకునే సమయంలో తన తలపై ప్రేమగా నిమిరిన ఎం.ఎస్. సుబ్బలక్ష్మి గారిని ఎన్నటికీ మరువలేను' అన్నారు. 'దేశం కాని దేశంలో పుట్టి, మన దేశంలో నలభై ఏళ్లపాటు అమూల్య సేవలందించిన మహనీయురాలు మథర్ థెరిస్సా' అని శ్లాఘించేవారు. వీరు దేశ ప్రథమ పౌరుడిగా 2002 జులై 18 ఎన్నికైనారు. జులై 25వ తేదీన రాష్ట్రపతి భవన్‌లో భారత 11వ రాష్ట్రపతిగా అడుగిడి సమర్థవంతంగా పనిచేశారు. వీరు ఈ ఎన్నికలో అధికార పక్షంతోపాటు, ప్రధాన ప్రతిపక్షమైన కాంగ్రెస్ వారు కూడా మద్దతు నిచ్చారు. కలాంగారు షిల్లాంగ్‌లోని ఎ.ఐ. ఎం.లో జులై 27,2015న విద్యార్థులను ఉద్దేశించి ప్రసంగిస్తూ తీవ్రమైన గుండెపోటుకు గురై భౌతికదేహాన్ని విడిచారు. వీరి మరణం దేశానికి తీరనిలోటు. వీరి పూర్తి పేరు అవుల్ ఫకీర్ జైనుల్లాబ్దీన్ అబ్దుల్ కలాం. ●

## ప్రపంచంలో 63 కోట్లకు చేరువగా వైరస్ బాధితులు

### 65.58 లక్షలకు చేరుకున్న మృతులు

**జెనీవా, అక్టోబరు 14:** ప్రపంచదేశాల్లో కరోనాకేసులు క్రమేపీ పెరుగుతూ వస్తున్నాయి. శుక్రవారం నాటికిప్రపంచ వ్యాప్తంగా 62.90 కోట్లమందికి కరోనాసోకి65.58 లక్షలమంది చనిపోయారు. మరో 38,601 మందిపరిస్థితి ఆందోళనగా ఉంది. రికవరీలు 60.81 కోట్లకుపైగా నమోదుకాగా మరో 38,601 మందిపరిస్థితి ఆందోళనగా ఉంది. రికవరీలు 60.81 కోట్లకుపైగా నమోదుకాగా మరో 1.43 కోట్లమంది ఇప్పటికీ వైరస్‌తో సతమతం అవుతున్నారు. యూరోప్ దేశాల్లో మొత్తం 23.09 కోట్లమందికి కరోనాసోకి వారిలో 19.29 లక్షలమంది చనిపోయారు. మరో 10,040 మందిపరిస్థితి ఆందోళనగా ఉంది. రికవరీలు 22.34 కోట్లకుపైగా నమోదుకాగా మరో 56.58 లక్షలమంది ఇప్పటికీ మృత్యువుతోపోరాడుతున్నారు. ఉత్తర అమెరికా దేశాల్లో 11.71 కోట్లమందికి కరోనాసోకి వారిలో 15.46 లక్షలమంది చనిపోయారు. మరో 7775 మందిపరిస్థితి ఆందోళనగా ఉంది. రికవరీలు 11.23 కోట్లకుపైగానమోదయ్యాయి. మరో 32.71 లక్షలమంది ఇప్పటికీ వైరస్‌తో సతమతం అవుతున్నారు. ఆసియా దేశాల్లో మొత్తం 19.15 కోట్లకుపైగా కరోనా బాధితులుంటే వారిలో 14.83 లక్షలమంది చనిపోయారు. మరో 9492 మందిపరిస్థితి ఆందోళనగా ఉంది. రికవరీలు 18.55 కోట్లకుపైగా నమోదుకాగా మరో 45.04 లక్షలమంది ఇప్పటికీ మృత్యువుతోపోరాడుతున్నారు. ఆసియా దేశాల్లో మొత్తం 6.42 కోట్లకుపైగా కరోనా బాధితులుంటే వారిలో 13.31 లక్షలమంది చనిపోయారు. మరో 10,198 మందిపరిస్థితి ఆందోళనగా ఉంది. రికవరీలు 6.25కోట్లకుపైగానమోదుకాగా మరో 3.48 లక్షలమంది ఇప్పటికీ వైరస్‌తో సతమతం అవుతున్నారు. ఆఫ్రికా దేశాల్లో మొత్తం 1.26 కోట్లకుపైగా కరోనాబాధితులుండగా వారిలో 2,57,732 మంది చనిపోయారు. రికవరీలు 1.20కోట్లపైగా ఉన్నాయి. మరో 4.02 లక్షలమంది కరోనాతో సతమతం అవుతూ ఆసుపత్రుల్లో చేరారు. 19 ద్వీపకల్పదేశాల్లో మొత్తం 1.25 కోట్లకుపైగా కరోనాబాధితులుంటే వారిలో 21,273 మందిచనిపోయారు. రికవరీలు 1.23 కోట్లకుపైగా నమోదుకాగా మరో 1.60 లక్షలమంది ఇప్పటికీ ఆసుపత్రుల్లోనే కొనసాగుతున్నారు.



### నలుగురు పిల్లలకు మించి ఉంటే

## ప్రభుత్వ పథకాలు రద్దు

### ఆదేశాలు జారీ చేసిన మణిపూర్ ప్రభుత్వం

**గౌహాతి, అక్టోబరు 14:** మణిపూర్‌లో నలుగురు పిల్లలకంటే ఎక్కువ మంది ఉన్న కుటుంబాలకు ప్రభుత్వ పథకాలు నిలిపివేస్తామంటూ రాష్ట్ర ప్రభుత్వం ప్రకటన జారీ చేసింది. నలుగురు పిల్లల కంటే ఎక్కువ ఉన్న కుటుంబాలకు ప్రభుత్వ పథకాలు రద్దు చేయాలని మణిపూర్ రాష్ట్ర జనాభా సంస్థ ఒక ఆర్డినెన్స్ తీసుకువచ్చింది. ఈ తీర్మానాన్ని ముఖ్యమంత్రి ఎన్ బీరేన్ సింగ్ ఆధ్వర్యంలో కేబినెట్ ఆమోదించింది. నలుగురు పిల్లలకు మించి ఉన్న కుటుంబ సభ్యులకు ప్రభుత్వ ప్రయోజనాలు అందవని మణిపూర్ జనాభా సంస్థ తీసుకున్న నిర్ణయాన్ని ప్రస్తుతం అమల్లోకి తీసుకువచ్చింది. ప్రైవేట్ పాపులేషన్ కమిషన్ చేసిన తీర్మానాన్ని రాష్ట్ర అసెంబ్లీ ఏకగ్రీవంగా ఆమోదించింది. మణిపూర్‌లో 2001లో 22.93 లక్షల జనాభా ఉండగా, 2011 జనాభా లెక్కల ప్రకారం 28.56లక్షలు పెరిగింది. పొరుగునున్న అస్సాం రాష్ట్రం ప్రభుత్వ ఉద్యోగంలో ఉన్న దంపతులు, ఒంటరిగా ఉన్న వారైనా 2021, జనవరి 1 నుండి ఇద్దరికి మించి పిల్లలు ఉండకూడదని ఆదేశాలు జారీ చేసింది. ఈ ఆదేశాలు రాష్ట్రంలో బయటి నుంచి వచ్చినవారిని ఏరివేసే ప్రక్రియలా ఉందంటూ బిజెపి ఎమ్మెల్యే కుముక్‌చామ్ జైకిషన్ ఆరోపించారు. అధికారిక లెక్కల ప్రకారం మణిపూర్ పర్వత ప్రాంత జిల్లాల్లో 1971 నుండి 2001 వరకు 153.3 శాతం ఉందని, 2001 నుండి 2011 వరకు 250 శాతానికి పెరిగిందని ఈ పరిస్థితిని తీవ్రంగా పరిగణించాల్సి ఉందన్నారు.

## పంజాబ్ సరిహద్దుల్లో పాకిస్థాన్ డ్రోన్ కూల్చివేత

**అమృత్‌సర్, అక్టోబరు 14:** పంజాబ్‌లోని పాకిస్థాన్ సరిహద్దువైపునుంచి డ్రోన్లు దూసుకువస్తుండటాన్ని గమనించిన సరిహద్దుభద్రతాదళం సిబ్బంది 17 రౌండ్లు కాల్పులుజరిపారు. పాకిస్థాన్‌వైపునుంచి తెల్లవారుఝామున 4.30 గంటలకు ఒక డ్రోన్ వస్తుండటాన్ని గుర్తించినట్లు గస్తీ బృందం ప్రకటించింది. భారత్‌సరిహద్దులోనికి వచ్చినవెంటనే కాల్పులుజరిపి డ్రోన్‌ను నేలకూల్చారు. షాపూర్ సరిహద్దు ఔట్‌పోస్టు సమీపంలోనే సిబ్బంది 17 రౌండ్లు కాల్పులుజరిపారు.

అలాగే వాతావరణంలో మరింత వెలుతురును గుర్తించేందుకువీలుగా లైటింగ్ బాంబులు కూడాప్రయోగించారు. ఎందుకంటే ఆప్రాంతం మొత్తం చీకటి మయంగా ఉండటంతో లైటింగ్‌కోసం బాంబులువేసారు. వెలుతురులో డ్రోన్ కనిపించినవెంటనే కూల్చివేసారు. డ్రోన్‌కు ఒక పెద్ద తాడును కట్టి ఉంచారు. దీనితో వెంటనే గాలింపుచర్యలను కూడా ముమ్మరంచేసారు. బిఎస్ఎఫ్ డైరెక్టర్‌జనరల్ పంకజ్‌కుమార్‌సింగ్



మాట్లాడుతూ డ్రోన్ల ముప్పును ముందే పసిగట్టిన సిబ్బంది అప్రమత్తంతో వ్యవహరించారన్నారు. పాకిస్తాన్, బంగ్లాదేశ్‌లతో భారత్‌కు సరిహద్దు ఉంది. మొత్తం పంజాబ్‌సరిహద్దు 553 కిలోమీటర్లుగా ఉంది. ఈ తీరం మొత్తం బిఎస్ఎఫ్ గార్డులు పహారా కాస్తున్నారు.



## అధ్యక్ష ఎన్నికల ఓటర్ల జాబితాలో 500 పేర్లు తొలగింపు

### ఉన్న జాబితాల్లో చిరునామాలు, ఫోన్ నెంబర్లు కూడా గల్లంతు

### కాంగ్రెస్ అధ్యక్ష అభ్యర్థి శశిథరూర్ వర్గం ఫిర్యాదులు

**న్యూఢిల్లీ, అక్టోబరు 14:** కాంగ్రెస్ పార్టీ అధ్యక్ష ఎన్నికలకు పోలింగ్ తేదీ సమీపిస్తున్న కొద్దీ పార్టీలో లుకలుకలు బయటకు వస్తున్నాయి. శశిథరూర్ వర్గం తమ నాయకుడు నామినేషన్ వేసేనాటి ఎన్నికల ఓట్ల జాబితాలో 500 పేర్లను తొలగించారని పార్టీ ఎన్నికల అథారిటీకి ఫిర్యాదులుచేసింది. నామినేషన్ వేస్తున్న సమయంలోనే ఎవరెవరు ఓటింగ్‌లో పాల్గొంటున్నారన్నది జాబితా థరూర్‌కు ఇచ్చారు. వీటిలో చిరునామాలు, ఫోన్‌నెంబర్లుకానీ ఏమీ లేవని విమర్శలు వచ్చాయి. దీనితో థరూర్ వర్గం సిఇసిని సహకరించాలనికోరింది. ఈనెల ఐదవ తేదీ ఎన్నికలఅథారిటీ రెండోజాబితాను ఇచ్చింది. ఆసక్తికరమైన అంశం ఏమిటంటే ఈ జాబితాలో సుమారు 500 మందిపేర్లు లేవు. తొలిజాబితాలో ఈపేర్లు అన్నీ ఉన్నాయి. అందుబాటులు అదనపు పేర్లు 600వరకు వచ్చాయి. ఈనెల 13వ తేదీ ఢిల్లీపిసిసి కార్యాలయంలో మాట్లాడిన శశిథరూర్ ఈ జాబితాలపై ఉన్న సమస్యలను కూడా ప్రస్తావించారు. ఎవ్వరికేమిచ్చినదానిలోకూడా సమగ్ర చిరునామాలు, కనీసం మొబైల్‌నెంబర్లు కూడా లేవని అన్నారు. కొందరిపేర్లు ఉన్నా ఫోన్‌నెంబర్లు, చిరునామాలు లేవని దీనివల్లనే వారిని సంప్రదించడం కూడా కష్టం అయిందని అన్నారు. అయితే తానెవ్వరిమీద ఫిర్యాదులుచేయడంలేదని, ఎదురవుతున్న సమస్యలు మాత్రమే ప్రస్తావించానని, జాబితాల్లో ఉన్న తప్పులు ఎన్నికల అథారిటీ దృష్టికి తెస్తున్నట్లు తెలిపారు. పార్టీకి గత 22 ఏళ్లుగా సంస్థాగత ఎన్నికలు జరగనందున ఈసారి ప్రజాస్వామ్య యుతంగా జరుగుతాయనే భావిస్తున్నట్లు తెలిపారు. ఆయన ప్రచారం విభాగంమేనేజర్ సల్మాన్ అనీస్‌సోజ్ మాట్లాడుతూ వివిధ స్థాయిల్లో ప్రతినిధుల జాబితాలపై కూడా ఫిర్యాదులు వచ్చాయని, కొన్ని పరిష్కరించుకోగలిగామని, కొన్ని కాలేదని అన్నారు. కేంద్ర ఎన్నికల అథారిటీ దృష్టికి తీసుకెళ్లామని కూడా అనీస్ చెప్పారు. ఈ లోపాలవల్లనే కాంగ్రెస్ అభ్యర్థి శశిథరూర్ టీమ్ అందరినీ కలుసుకోలేకపోతోందని పేర్కొంటున్నారు. గడచిన ఏడురోజుల్లోనే ఖర్గే 25 కాంగ్రెస్ రాష్ట్ర విభాగాలను కలిసారని, శశిథరూర్ కేవలం ఐదు యూనిట్లను మాత్రమే కలుసుకోగలిగారు. చివరి రెండురోజుల్లో థరూర్ పాట్నా, భోపాల్; లక్నోలకు వెళ్లనున్నారు. తిరువనంతపురానికి వచ్చి ఆయన తన ఓటుహక్కు వినియోగించుకుంటారు. అలాగే ఖర్గే భువనేశ్వర్, చెన్నైలకు వెళ్లి అక్కడినుంచి నేరుగా ఢిల్లీకి వెళతారని చెపుతున్నారు. అయితే ప్రచారంలో ఎక్కువగా ఖర్గేకే మొగ్గుచూపిస్తున్నారు. హైకమాండ్ ఆశీస్సులు కూడా ఆయనకే ఎక్కువ ఉన్నట్లు స్పష్టం అవుతోంది. ఇదే అంశాన్ని థరూర్‌సైతం ఇటీవల స్పష్టంచేసారు. ఢిల్లీ పిసిసి కార్యాలయానికి తాను వెళ్లినపుడు కేవలం 20 మంది మాత్రమే అక్కడ ఉన్నారని, అలాగే కొన్ని రాష్ట్రాల్లో పిసిసి చీఫ్‌లు కూడా తనను కలుసుకునేందుకు ఆసక్తిని చూపించలేదని థరూర్ అన్నారు. ఖర్గేపట్ల చూపించిన వైఖరి తనపట్ల కనిపించలేదని ఇవేమీ ఫిర్యాదులు కాదని, నేతల్లో వెలుగుచూస్తున్న వైఖరిని స్పష్టంచేస్తున్నట్లు తెలిపారు. అలాగే చెన్నైలో కూడా ఖర్గేపర్యటనకు తన పర్యటనకు ఉన్న తేడాలు వెల్లడించారు. గతవారంలో తాను చెన్నైకు వెళ్లినపుడు 700 మంది ప్రతినిధులున్న రాష్ట్రంలో కేవలం వేళ్లపై లెక్కపెట్టగలిగిన వారు మాత్రమే ఉన్నారని, అదికూడా వారంతా సామాన్య పౌరులేనని థరూర్ వర్గం నేతలు ఆరోపించారు. అయితే తానేమీ వెనక్కి తగ్గనని గెలిచినా ఓడినా తాము బరిలోనే నిలుస్తామని అన్నారు. ఆయన ఎన్నికల్లో గెలవకపోయినా ఆయనకు ఎన్నికల్లో లభించే ఓట్లు ప్రామాణికంగా నిలుస్తాయన్నారు. 1997లో నిర్వహించిన పోలింగ్‌లో శరద్‌పవార్‌కు 12శాతం ఓట్లు వచ్చాయి. అలాగే ఇపుడు శశిథరూర్‌కుసైతం 12శాతం ఓట్లు లభించినట్లయితే ఆయనపట్ల పార్టీలో ఆదరణ ఉన్నట్లేనని చెపుతున్నారు. ఆనాడు సీతారామ్‌కేసరిపై పవార్‌పోటీచేసే 12శాతం ఓట్లుసాధించారు. పార్టీలో మార్పులురావాలని, సంస్కరణలు రావాలని కోరుతున్న దేశవ్యాప్త నేతలు ఈ ఎన్నికల్లో మార్పులు వస్తాయనే భావిస్తున్నట్లు థరూర్ టీమ్ చెపుతోంది. అందుకు అనుగుణంగానే ఈ ఎన్నికల్లో తాము గెలిచినా గెలవకపోయినా గత ఎన్నికల్లో పవార్‌సాధించిన 12శాతం ఓట్లకంటే మరిన్ని ఎక్కువ ఓట్లు లభిస్తాయని థరూర్ వర్గీయులు పేర్కొంటున్నారు.



## అణుజలాంతర్గామి నుంచి బాలిస్టిక్ క్షిపణి ప్రయోగం విజయవంతం

**న్యూఢిల్లీ, అక్టోబరు 14:** అణుశక్తితో నడిచే జలాంతర్గామి ఐఎన్ఎస్ అరిహాంత్‌శుక్రవారం బంగాళాఖాతంనుంచే నిర్వహించిన బాలిస్టిక్ క్షిపణి ప్రయోగం విజయవంతం అయింది. అత్యధిక ఖచ్చితత్వంతో ఈప్రయోగం విజయవంతం అయిందన్నారు. భారత దేశంయొక్క వ్యూహాత్మక అణుయుద్ధ సామర్థ్యాలను ఈ ప్రయోగం చాటిచెప్పిందని రక్షణశాఖ వెల్లడించింది. శుక్రవారం ఐఎన్ఎస్ అరిహాంత్ జలాంతర్గామి నుంచి ప్రయోగించగలిగే శక్తివంతమైన బాలిస్టిక్ క్షిపణిని ప్రయోగించిందని రక్షణరంగ ఉన్నతాధికారులు తెలిపారు. నిర్వహణ పరంగాను, సాంకేతికత పరంగాను అన్ని పారామీటర్లు నిర్దిష్టంగా పని చేసాయని ప్రకటనలో వివరించారు. భారత్‌కు చెందిన అణుశక్తివంతమైన బాలిస్టిక్ క్షిపణి ప్రయోగ సబ్‌మెరైన్ కార్యాచరణను అత్యంత నిశితంగా పరిశీలించి మరీ ప్రయోగించారు. ఇందుకు ఐఎన్ ఎస్ అరిహాంత్ వేదికగా నిలిచింది. అణ్వాయుధాలను పూర్తిగా నిర్మూ లించేందుకు వీలుగా భారత్ అణునిరాయుధీకరణ కార్యా చరణపై ప్రపంచ వ్యాప్తంగా విస్తృత ప్రాతిపదికన తన వాణిని వినిపిస్తున్న భారత్ ఇతర దేశాలకు సమాంతరంగా అణు సాయుధ సామగ్రిని పెంచుకోక తప్పడంలేదు.

## ఉక్రెయిన్‌ను నాటోలో చేర్చుకుంటే మూడో ప్రపంచ యుద్ధమే

### పశ్చిమ దేశాలకు రష్యా మరోసారి హెచ్చరిక

**మాస్కో, అక్టోబరు 14:** ఉక్రెయిన్‌ను నాటోలో చేర్చుకుంటే మూడో ప్రపంచ యుద్ధానికి దారితీస్తుందని రష్యా సెక్యూరిటీ కౌన్సిల్ డిప్యూటీ సెక్రటరీ అలెగ్జాండర్ వెన్డిక్టోవ్ హెచ్చరించారు. రష్యా ప్రభుత్వ వార్తా సంస్థ టాస్ ఏజెన్సీకి ఇచ్చిన ఇంటర్వ్యూలో ఆయన ఈ హెచ్చరిక చేశారు. ఈ విషయం ఉక్రెయిన్ పాలకులకు బాగా తెలుసని ఆయన అన్నారు. ఉక్రెయిన్‌కు సాయం చేసే దేశాలను యుద్ధంలో పాలుపంచుకుంటున్నట్లుగానే పరిగణిస్తామని మరోసారి స్పష్టం చేశారు. ఉక్రెయిన్ నుంచి ఇటీవల ఆక్రమించిన నాలుగు భాగాలను రష్యాలో విలీనం చేస్తున్నట్లు పుతిన్ ప్రకటించిన విషయం తెలిసిందే. ఈ నేపథ్యంలో తాము ఒంటరిగా రష్యాను ఢీకొనలేమన్న ఆందోళన ఉక్రెయిన్ పాలకుల్లో నెలకొంది. దాంతో, నాటోలో చేర్చుకోవాలని ఉక్రెయిన్ అధ్యక్షుడు జెలెన్‌స్కీ పశ్చిమదేశాలను పదేపదే వేడుకుంటున్నారు. తమను త్వరగా నాటో సైనిక కూటమిలో చేర్చుకోవాలని ఇటీవల మరోసారి విజ్ఞప్తి చేశారు. నాటోలో ఉక్రెయిన్‌ను చేర్చుకుంటే కూటమిలోని దేశాలు ప్రత్యక్షంగా రష్యాతో తలపడాల్సిన పరిస్థితి ఏర్పడుతుంది. దాంతో, అది మూడో ప్రపంచ యుద్ధానికి దారితీస్తుందనడంలో అతిశయోక్తేమీలేదు. నాటో పుట్టు పూర్వోత్తరాలు పరిశీలించినా..ఆ కూటమి ప్రధాన లక్ష్యం యూరప్ ప్రాంతంలో రష్యాను కట్టడి చేయడమే. రష్యాను అదుపులో ఉంచగలిగితే ప్రపంచంలో నాటో



కూటమిని సవాల్ చేయడం ఎవరి వల్లా కాదని అమెరికాసహా కూటమిలోని పశ్చిమదేశాలు అంచనా వేస్తున్నాయి. ఇక మూడో ప్రపంచ యుద్ధం వాస్తవంగా జరిగితే..ఇక ఆ తర్వాత యుద్ధాలేమీ ఉండవు. అది కచ్చితంగా అణు యుద్ధమే అవుతుంది.

రష్యా వద్ద శక్తివంతమైన అణుబాంబులతోపాటు వాటిని ప్రపంచంలోని ఏ మూలకైనా మోసుకుపోగల ఖండాంతర క్షిపణులున్నాయి. అంతేగాక సాక్షాత్తూ అమెరికాపైనే సముద్ర మార్గంలోనూ అణుబాంబులతో విరుచుకుపడగల అణు జలాంతర్గాములు రష్యా వద్ద ఉన్నట్లు భావిస్తున్నారు. అత్యంత శక్తివంతమైన ఆయుధ సంపత్తి ఉన్న అమెరికా, రష్యాల మధ్య యుద్ధమే గనుక సంభవిస్తే ఈ భూ ప్రపంచంపై మానవజాతి అంతరించిపోయే ప్రమాదముంది.

## ఒక్కరోజులో కరోనా కేసులు 2675, మృతులు 7

### దేశంలో మొత్తం కరోనా బాధితులు

**ప్రభాతవార్త ప్రధాన ప్రతినిధి హైదరాబాద్,అక్టోబర్14:** భారత్‌లో కరోనా వైరస్ వ్యాప్తి కొనసాగుతోంది.గడిచిన 24 గంటల్లో దేశవ్యాప్తంగా 2675 కేసులు నమోదయ్యాయి. ఏడుగురు మరణించారు.ఇప్పటివరకు దేశంలో కరోనా బారిన పడిన మొత్తం బాధితుల సంఖ్య 4,46,23,997కి చేరిందని కేంద్ర ఆరోగ్య,కుటుంబ సంక్షేమ శాఖ వెల్లడించింది.మొత్తం బాధితుల్లో ఇప్పటి వరకు 4,40,68,557 మంది కోలుకోగా 26,583మంది దేశంలోని వివిధ ఆసుపత్రుల్లో చికిత్స పొందుతున్నారు.ఇప్పటి వరకు దేశంలో కరోనా కారణంగా మృతి చెందినవారి సంఖ్య 5,28,857కు చేరినట్లు కేంద్ర ప్రభుత్వం ప్రకటించింది.ప్రస్తుతం దేశంలో కరోనా వైరస్ బారినపడి కోలుకుంటున్న వారి(రికవరీ రేటు) 98.76 శాతంగా ఉంది.దేశంలో కరోనా కారణంగా మరణాల రేటు 1.19శాతంగా ఉంది.



## జ్ఞానవాపి మసీదు కేసులో శివలింగానికి కార్బన్ డేటింగ్‌కు అనుమతించబోమన్న వారణాసి కోర్టు

**వారణాసి, అక్టోబరు 14:** ఉత్తర్‌ప్రదేశ్‌లోని వారణాసిలో గల జ్ఞానవాపి మసీదు కేసులో వారణాసి కోర్టు శుక్రవారం కీలక తీర్పు వెల్లడించింది. ఆ మసీదు ప్రాంగణంలో బయటపడ్డ శివలింగానికి కార్బన్ డేటింగ్ పరీక్ష (ఏ కాలంనాటిదో తెలుసుకునేందుకు చేసే కార్బన్ పరీక్ష) నిర్వహించాలని కోరుతూ వేసిన పిటిషన్‌ను కోర్టు కొట్టివేసింది. జ్ఞానవాపి మసీదు విషయంలో కోర్టులో పలు పిటిషన్లు దాఖలు చేసిన నలుగురు హిందూ మహిళా భక్తులు శివలింగానికి కార్బన్ పరీక్ష జరిపించాలని కోరుతూ ఓ పిటిషన్ వేసిన విషయం తెలిసిందే. హిందూ మహిళా భక్తులు వేసిన పిటిషన్‌పై అభ్యంతరాలుంటే తెలపాలని మసీదు కమిటీని వారణాసి కోర్టు కోరింది.

## ఎన్నికల బాండ్లపై కేంద్రం స్పందించాల్సిందే

### పిటిషనర్ల సవాల్‌పై కేంద్రానికి సుప్రీం సూచనలు

**న్యూఢిల్లీ, అక్టోబరు 14:** ఎన్నికల బాండ్లు ఎక్కడినుంచి వస్తున్నాయి? ఈ బాండ్లరూపంలో విరాళాలు స్వీకరణలో పారదర్శకత ఉందా అన్నఅంశంపై ప్రభుత్వం వివరణ ఇవ్వాలని సుప్రీంకోర్టు ఆదేశించింది. రాజకీయ పార్టీలకు విరాళాలుగా వస్తున్న సొమ్ము ఎన్నికల బాండ్ల రూపంలో వస్తోందని, ఈసొమ్ము ఎక్కడినుంచి వస్తోంది? మూల వనరులు ఏమిటన్న అంశంపై ప్రభుత్వం వద్ద నిర్దిష్టమైన సమాచారం ఉందా అని సుప్రీంకోర్టుప్రశ్నించింది. ఈ వ్యవస్థ పారదర్శకంగా ఉందా? ఎక్కడినుంచి సొమ్ములు వస్తు న్నాయనేందుకు సమాచారం ఇవ్వగలరా అని జస్టిస్ బిఆర్ గవాయి, జస్టిస్ బివి నాగరత్నలతో కూడిన బెంచ్ కేంద్రాన్ని ప్రశ్నించింది. బాండ్ల రూపంలో స్వీకరిస్తున్న సొమ్ముకు పూర్తి పారదర్శకత ఉందని, నల్లధనం లేదా లెక్కలుతేలని సొమ్మును ఈ బాండ్లరూపంలో తీసుకురాలేమని సొలిసిటర్‌జనరల్ తుషార్‌మెహతా ప్రభుత్వం తరపున సమాధానం ఇచ్చారు. హిమా చల్‌ప్రదేశ్ అసెంబ్లీ ఎన్నికల నిర్వహణకు తేదీలు ప్రకటించిన వెనువెంటనే సుప్రీంనుంచి ఈ వ్యాఖ్యలురావడం ప్రాధాన్యత సంతరించుకుంది. సీనియర్ న్యాయవాది కపిల్ సిబాల్‌పిటిషనర్లతరపున వాదనలు వినినపించారు. స్వేఛాయుతమైన, నిష్పాక్షిక ఎన్నికలు 324వ అధికరనం కింద నిర్వహించేందుకు ఈ స్కీం విఘాతం కలిగిస్తోందని అన్నారు. ప్రతిరాష్ట్రం ఎన్నికలకుముందు ఎన్నికల బాండ్లను జారీచేస్తున్నారని సీనియర్ న్యాయవాది ప్రశాంత్‌భూషణ్ అన్నారు. ఎన్నికలు ఎప్పుడు జరుగుతాయని న్యాయమూర్తులు అడిగిన ప్రశ్నకు శుక్రవారం గుజరాత్; హిమాచల్‌ప్రదేశ్‌ల ఎన్నికల షెడ్యూలు విడుదలవుతుందని భూషన్ స్పందించారు. రాజ్యాంగంలోని 324 అధికరణాన్ని ఈ ఎన్నికల బాండు ప్రభావితంచేస్తున్నాయని, సమగ్ర ధర్మాసనం ఈ బాండ్లకేసు విచారణ చేయాలని అన్నారు. ప్రజాస్వామ్య వ్యవస్థలో స్వేఛ, నిష్పాక్షిక ఎన్నికలే కీలకమని రాజకీయ పార్టీలకు నిధు లు అందించడం, తద్వారా స్వేచ్ఛగా ఓటు హక్కు వేయడాన్ని ప్రలోభాలకు గురిచేయడమేనని అన్నారు. సమగ్ర ధర్మాసనానికి బదిలీచేయడం అనేది చీఫ్‌జస్టిస్ పరిధిలోనిదని అన్నారు. ఈస్కీంను సవాల్‌చేస్తూ దాఖలయిన పిటిషన్లలో మూడు కీలక అంశాలు ముడిపడి ఉన్నాయని



ప్రశాంత్‌భూషణ్ పేర్కొన్నారు. ఎన్నికల బాండ్ల కాలపరిమితి, చెల్లుబాటుపైనా పిటిషనర్లు సవాల్‌చేసారు. సమాచార హక్కుచట్టంపరిదిలో రాజకీయ పార్టీలను ఈ అంశంపె ప్రశ్నించవచ్చా లేదా అనేది కూడ ఆస్పష్టంచేయాలని కోరారు. విదేశీవరిహారాలక్రమబద్ధీకరణ చట్టానికి వెను వెంటనే చేసిన సవరణలపైనా విచారణ జరపాలని కోరారు. ఈపిటిషన్లను విచారించేందుకు సమగ్ర దర్మాసనానికి నివేదించాలని అత్యవసర విచారణచేయాలని పిటిషనర్ తరపున్యాయవాదులు కపిల్‌సిబాల్ పట్టుబట్టారు. అయితే ఏడేళ్లనుంచి పెండింగ్‌లో ఉన్న ఈపిటిషన్‌ను జనవరిలో విచారిస్తామని జస్టిస్ గవాయి సూచించారు. పిటిషనర్ల తరపు వాదనలు విన్నతర్వాత డిసెం బరు ఆరవ తేదీ విచారణ చేసేందుకు నిర్ణయించింది.

## ఆస్ట్రేలియాలో భారత విద్యార్థిపై కత్తితో దాడి

### 11 కత్తిగాట్లతో చికిత్స పొందుతున్న యుపి విద్యార్థి

**లక్నో, అక్టోబరు 14:** ఆస్ట్రేలియాలో భారత్‌కు చెందిన పిహెచ్‌డి విద్యార్థిపై ఓ దుండగుడు కత్తితో దాడి చేసి తీవ్రంగా గాయపరిచిన ఘటన ఆలస్యంగా వెలుగు చూసింది. ఉత్తర్‌ప్రదేశ్‌కు చెందిన శుభంగార్గ్(28) ఐఐటి పూర్తి చేసిన తర్వాత సిడ్నీలోని న్యూసౌత్ వేల్స్ యూనివర్సిటీలో పిహెచ్‌డిలో చేరారు. ఈ నెల 6వ తేదీ రాత్రి 10..30 సమయంలో ఎటిఎం నుంచి డబ్బులు తీసుకొని తిరగి వెళ్తుండగా.. ఓ వ్యక్తి అతని వెంటపడి కత్తితో బెదిరించాడు. డబ్బులు ఇవ్వాలని బెదిరించగా..శుభం నిరాకరించారు. దాంతో, ఆ ఆగంతకుడు కత్తితో శుభంపై విచక్షణారహితంగా పొడిచాడు. ఈ దాడిలో శుభం ముఖం, ఛాతి, పొట్టపై తీవ్ర గాయాలయ్యాయి. మొత్తం 11 కత్తిగాట్లు అతని శరీరంపై దిగాయి. గాయాలతోనే సమీపంలోని ఓ ఇంట్లోకి వెళ్లగా.. అతణ్ని వారు ఆస్పత్రికి తరలించారు. ప్రస్తుతం శుభం పరిస్థితి ఆందోళనకరంగా ఉంది. శుభం తల్లిదండ్రులు యుపిలోని ఆగ్రాలో ఉంటున్నారు. తండ్రి రామ్‌నివాస్ ఈ నెల 8న కుమారుడికి ఎన్నిసార్లు కాల్ చేసినా అటు నుంచి స్పందన లేదు. దాంతో, అనుమానం వచ్చిన రామ్‌నివాప్.. శుభం మిత్రులకు ఫోన్ చేశారు. దాంతో, శుభంపై దాడి జరిగిన విషయం రామ్‌నివాస్‌కు తెలిసింది. శుభం పొట్టపై తీవ్ర గాయం కావడంతో 11 గంటలపాటు శస్త్ర చికిత్స జరిగిందని ఆయన స్నేహితులు తెలిపారు. మెరుగైన వైద్యం అందేలా చూడాలని కేంద్ర, రాష్ట్ర(యుపి) ప్రభుత్వాలకు శుభం కుటుంబసభ్యులు విజ్ఞప్తి చేశారు.

## మాస్కో- ఢిల్లీ విమానానికి బాంబు బెదరింపు!

### విస్తృత తనిఖీలు జరిపిన భద్రతా సిబ్బంది

**న్యూఢిల్లీ, అక్టోబరు 14:** మాస్కో నుంచి 400 మంది ప్రయాణికులు, సిబ్బందితో ఢిల్లీ బయల్దేరిన ఓ విమానంలో బాంబు ఉందంటూ అధికారులకు వచ్చిన బెదిరింపు ఈ మెయిల్ కలకలం సృష్టించింది. దీంతో అప్రమత్తమైన భద్రతా సంస్థలు ఇందిరాగాంధీ అంతర్జాతీయ విమానాశ్రయంలో భద్రతను కట్టుదిట్టం చేసి, విస్తృత తనిఖీలు చేపట్టారు. మాస్కో నుంచి ఢిల్లీ బయల్దేరిన విమానంలో బాంబు ఉందంటూ సిఐఎస్ఎఫ్‌కు గురువారం అర్ధరాత్రి ఈ మెయిల్ వచ్చింది. ఈ విమానం ఢిల్లీ ఎయిర్‌పోర్టులో శుక్రవారం తెల్లవారుజామున 3.20 గంటల ప్రాంతంలో ల్యాండ్ అయింది. బెదరింపుల నేపథ్యంలో అంతకుముందే ఎయిర్‌పోర్టులో భద్రతను పెంచారు. విమానం ల్యాండ్ అవగానే అందులోని 386 మంది ప్రయాణికులు, 14 మంది సిబ్బందిని సురక్షితంగా కిందకు దించి విస్తృత తనిఖీలు చేపట్టారు. అయితే ఈ తనిఖీల్లో అనుమానాస్పద వస్తువులేమీ కనిపించకపోవడంతో అధికారులు ఊపిరి పీల్చుకున్నారు. ప్రస్తుతం విమానాన్ని ఐసోలేషన్‌లో ఉంచారు. ఘటనపై దర్యాప్తు చేపట్టినట్లు ఢిల్లీ పోలీసులు వెల్లడించారు. ఇటీవల భారత గగనతలంలోకి వచ్చిన ఓ ఇరాన్ విమానానికి కూడా ఇలాంటి బెదిరింపులే వచ్చిన విషయం తెలిసిందే. మన గగనతలం మీదుగా ఎగురుతున్న ఇరాన్ విమానంలో బాంబు ఉన్నట్లు సమాచారం అందడంతో అధికారులు హుటాహుటిన ముందుజాగ్రత్త చర్యలు చేపట్టారు. భారత వాయుసేనకు చెందిన రెండు ఫైటర్ జెట్లు ఆ విమానాన్ని అనుసరించాయి కూడా. బెదిరింపుల నేపథ్యంలో ఆ విమానాన్ని జైపూర్ లేదా చండీగఢ్‌లో దించాలని అధికారులు పైలట్లకు సూచించారు. అందుకు వారు నిరాకరించడంతో ఆ విమానం భారత గగనతలం వదిలి చైనా వెళ్లిపోయింది. ఆ తర్వాత బాంబు బెదిరింపు ఉత్తిదే అని తేలింది.

### అమెరికాలో బాలుడి కాల్పులు..

### పోలీస్ అధికారిసహా ఐదుగురి మృతి

**వాషింగ్టన్, అక్టోబరు14:** అమెరికాలోని ఉత్తర కరోలినా రాజధాని రాలీలో గురువారం 15 ఏళ్ల బాలుడు జరిపిన కాల్పుల్లో ఐదుగురు చనిపోగా, ఒకరు తీవ్రంగా గాయపడ్డారు. నగరంలోని నీస్ వద్ద గ్రీన్‌వే సమీపంలో సాయంత్రం ఈ దాడి జరిగినట్లు నగర మేయర్ మారీ అన్నా బాల్డ్‌విన్ తెలిపారు. విధులు పూర్తి చేసుకొని ఇంటికి వెళ్తున్న ఓ పోలీస్ అధికారి కూడా ఈ ఘటనలో మృతి చెందినట్లు తెలిపారు. కాల్పులకు పాల్పడ్డ నిందితుడిని పోలీసులు అరెస్ట్ చేశారు.

## డిజిటల్ వ్యవస్థలతో ఆర్థికవృద్ధి రికవరీ - ఆర్థిక మంత్రి నిర్మలా సీతారామన్

**వాషింగ్టన్, అక్టోబరు 14:** ఆర్థికమాంద్యం ఛాయలు భారత్‌కు తాకే అవకాశం లేదని, సుస్థిరమైన రికవరీ ఉందని ప్రభుత్వపరంగా శరవేగంగా డిజిటైజేషన్ కార్యాచరణ అమలవుతుండటంవల్లనే ఆర్థిక వ్యవస్థలో రికవరీపెరిగిందన్నారు. చెల్లింపులు, హెల్త్‌కేర్, విద్య, రెగ్యులేటరీ వ్యవహారాల్లో డిజిటల్ విధానాలు అందుబాటులోకి రావడంతో ఆర్థికవ్యవస్థ వృద్ధికి మరింత బూస్ట్ ఇచ్చినట్లయిందన్నారు. గడచిన రెండేళ్లలోప్రభుత్వంచేపట్టిన చర్యల కారణంగానే ఆర్థికవ్యవస్థన వాణిజ్యరంగాలు సవ్యదిశలో ముందుకు పోతున్నాయన్నారు. జాన్ హాప్కిన్స్ స్కూల్ ఆఫ్ అడ్వాన్స్డ్ ఇంటర్నేషనల్ స్టడీస్‌లో జరిగిన ముఖాముఃలో ఆర్థికమంత్రి భారత్‌లోచేపట్టిన ఏకైక డిజిటల్ ప్రభుత్వ ఉత్పత్తుల వ్యవస్థపై ప్రసంగించారు. సుస్థిర బాటలో ఆర్థికవృద్ధి నడుస్తోందన్నారు. ప్రపంచ వ్యాప్తంగా ఏర్పడిన సవాళ్లు, డిమాండ్‌పరంగా



ఉన్న ప్రతికూలతలు, ఎగుమతులు డాలరుతో రూపాయి మారకం విలువలు వంటివిఎదురవుతున్నా భారత్ సుస్థిర వృద్ధితోనే కొనసాగుతున్నదన్నారు. ప్రజాశ్రేయస్సుకోసం డిజిటల్ టెక్నాలజీని భారత్‌లో వేగంగా అమలుచేస్తున్నట్లు ఆమె చెప్పారు. ఇంటివద్దనే ఉండి చిన్న చిన్న వ్యాపారస్తులుసైతం నేడు భారత్‌లో రుణపరపతి పొందగలుగుతున్నారన్నారు. కొవిడ్ మహమ్మారి, లాక్‌డౌన్ల నష్టాలనుంచి భారత్ పూర్తిగా రికవరీ అయిందని డిజిటల్ వ్యవస్థతోనే మరింత సుస్థిరత ఏర్పడుతుందన్నారు. కొవిన్ యాప్ వల్లనే భారతీయులు ఇపుడు ఎలాంటి పత్రాలు లేకుండా విదేశాలకు వెళ్లగలుగుతున్నారన్నారు. ఇపుడు వారు ఫోన్‌లోనే చూపించుకోవచ్చన్నారు.

# పిజి ఇ-సెట్ మొదటి ఫేజ్‌లో 4,731 మందికి సీట్ల కేటాయింపు

## 15 నుంచి 19 వరకు కాలేజీల్లో చేరాలి

**హైదరాబాద్, అక్టోబరు 14, ప్రభాతవార్త:** రాష్ట్రంలోని ప్రభుత్వ, ప్రైవేటు ఇంజినీరింగ్ కాలేజీల్లోని పీజీ ఇంజనీరింగ్ కోర్సుల్లో ప్రవేశాల కోసం నిర్వహించిన పీజీఈసెట్-2022 మొదటి ఫేజ్ సీట్ల కేటాయింపును శుక్రవారం ప్రకటించారు. రాష్ట్ర వ్యాప్తంగా ఎంటెక్, ఎంఈ, ఎం ఫార్మా, ఎం ఆర్క్ కోర్సుల్లో ప్రవేశాల కోసం సీట్ల కేటాయింపును చేసినట్టు పీజీఈసెట్-2022 అడ్మిషన్ల కన్వీనర్ ప్రొఫెసర్ పి రమేష్ బాబు తెలిపారు. 5494 మంది వెబ్ ఆప్షన్లు ఇవ్వగా.. వారిలో 4731 మందికి సీట్ల కేటాయింపు చేసినట్టు చెప్పారు. సీటు పొందిన విద్యార్థులు ట్యూషన్ ఫీజు చెల్లించి ఈ నెల 15 నుంచి 19 వరకు ఆయా కాలేజీల్లో ఒరిజినల్ సర్టిఫికెట్లను సమర్పించి జాయిన్ కావాలని సూచించారు. ఇంజనీరింగ్ పీజీ విద్యార్థులకు ఈ నెల 24 నుంచి క్లాసులను ప్రారంభించనున్నట్టు తెలిపారు. రాష్ట్రంలోని కన్వీనర్ కోటాలో ఎంటెక్, ఎంఈ సీట్లు 5556 ఉండగా.. ఎంఫార్మ్, ఫార్మ్(పీబీ) సీట్లు 3106, ఎం ఆర్క్ సీటున 153 కలిపి మొత్తం 8815 సీట్లు ఉన్నట్టు రమేష్ బాబు తెలిపారు. వాటిలో ఎంటెక్, ఎంఈలో 2522 సీట్లను, ఎం ఫార్మ్, ఫార్మ్(పీబీ)లో 2163 సీట్లను, ఎంఆర్క్‌లో 46 సీట్లను కేటాయించినట్టు రమేష్ బాబు తెలిపారు.

# కొత్త గురుకులాల్లో అడ్మిషన్లు పూర్తి

**హైదరాబాద్, అక్టోబరు 14, ప్రభాతవార్త:** తెలంగాణలో కొత్తగా ఏర్పాటు చేసిన బిసి గురుకులాలు ప్రారంభమయ్యాయి. కొత్తగా ప్రారంభించిన ఈ గురుకులాల్లో 5,6,7 తరగతులకు సంబంధించిన అడ్మిషన్ల ప్రక్రియ ఇప్పటికే పూర్తయింది. 2022-23 విద్యా సంవత్సరానికి ప్రతీ జిల్లాకు ఒక బిసి గురుకుల పాఠశాలలు మంజూరయ్యాయి. ఈ గురుకులాలను శుక్రవారం నుండి జిల్లా కలెక్టర్లు, సంబంధిత అధికారులు, పలువురు ప్రజాప్రతినిధులు ప్రారంభించారు. ఈ నేపథ్యంలో వీటిలో 5, 6, 7 తరగతుల్లో ప్రవేశాలను పూర్తి చేసిన అధికారులు తరగతులను నిర్వ హించడం మొదలుపెట్టారు. ఇప్పటి వరకూ రాష్ట్రంలో 262 గురుకుల పాఠశాలలు ఉండగా, కొత్తగా మరో 33 ప్రారంభం కావడంతో మొత్తం వీటి సంఖ్య 295కు చేరింది.

### విద్వేషపూరిత వ్యాఖ్యల కేసులో అక్బరుద్దీన్‌కు

# క్లీన్-చిట్‌పై హైకోర్టులో పిటిషన్

### విచారణకు స్వీకరించిన న్యాయస్థానం

**హైదరాబాద్, అక్టోబరు 14, ప్రభాతవార్త:** ఉమ్మడి నిజామాబాద్ జిల్లాలో 2012లో ఎన్నికల సభలో మాట్లాడుతూ విద్వేష పూరిత ప్రసంగాలు చేసినందుకు మజ్లిస్ పార్టీ ఎంఎల్ఎ అక్బరుద్దీన్ ఓవైసిపై నమోదైన కేసును నాంపల్లి కోర్టు ఇటీవల కొట్టివేయడంతో పాటు ఆయనకు క్లీన్ చిట్ ఇవ్వడాన్ని సవాల్ చేస్తూ హైకోర్టులో శుక్రవారం పిటి షన్ దాఖలయ్యింది. న్యాయవాది కరుణా సాగర్ దాఖలు చేసిన ఈ పిటి షన్‌ను హైకోర్టు విచారణకు స్వీకరించింది. దీనిపై రాష్ట్ర ప్రభుత్వానికి, పోలీసు శాఖకు హైకోర్టు నోటీసులు జారీ చేసింది. దీనిపై తదుపరి విచారణకు మైకోర్టు డిసెంబర్ 30వ తేదీకి వాయిదా వేసింది.

# ఎస్ఎ-1 పరీక్షల నిర్వహణపై డిఇఒలకు నిర్ణయాధికారం ఇవ్వాలి

## గెజిటెడ్ హెడ్మాస్టర్ల అసోసియేషన్ వినతి

**హైదరాబాద్, అక్టోబరు 14, ప్రభాతవార్త:** రాష్ట్రంలో నవంబర్ 1 నుంచి 7 వరకు నిర్వహించనున్న సమ్మేటివ్ అసెస్‌మెంట్(ఎస్ఏ)-1 పరీక్షల నిర్వహణకు సంబంధించి 9, 10 తరగతుల విద్యార్థులకు 6 పేపర్లు లేదా 11 పేపర్లు అనేది నిర్ణయించుకునే అధికారం ఆయా జిల్లా విద్యాధికారుల(డీఈవో)కు ఇవ్వాలని తెలంగాణ స్టేట్ గెజిటెడ్ హెడ్మాస్టర్స్ అసోసియేషన్ ఎస్‌సీఈఆర్‌టీ డైరక్టర్‌కు విజ్ఞప్తి చేశారు. ఎస్ఏ-1 పరీక్షల నిర్వహణ కోసంపాఠశాల విద్య డైరక్టర్ ఇచ్చిన ఉత్తర్వులో 9, 10 తరగతుల విద్యార్థులకు 6 పరీక్షలనే నిర్వహించాలని షెడ్యూల్ ఇచ్చారని సంఘం రాష్ట్ర అధ్యక్షులు రాజభాను చంద్ర ప్రకాష్, ప్రధాన కార్యదర్శి రాజు గంగారెడ్డి తెలిపారు. కానీ చాలా జిల్లాల్లో ఇప్పటికే గతంలో మాదిరిగా 11 పేపర్లు ఉంటాయనే భావనతో డీఈవో, డీసీఈబీ సెక్రటరీలు పరీక్ష పత్రాల ముద్రణకు ఆర్డర్స్ కూడా ఇచ్చారని.. కొన్ని జిల్లాల్లో ముద్రణ కూడా పూర్తయిందని తెలిపారు. కేవలం 15 రోజుల వ్యవధిలో 6 పేపర్లు తయారు చేసి విద్యార్థులకు పరీక్షలను నిర్వహించడం ఇబ్బంది అవుతుందని.. ఆర్థికంగా లక్షల రూపాయలు వృధా అవుతాయని అన్నారు. ఈ అంశాలను దృష్టిలో పెట్టుకొని ఈ ఒక్కసారికి 6 పరీక్షలు లేదా 11 పేపర్లను జిల్లాలోని పరిస్థితులకు అనుగుణంగా నిర్ణయం తీసుకునేలా డీఈవోలకు అధికారాలు ఇవ్వాలని కోరారు.

# ఉపాధ్యాయుల పదోన్నతులు, బదలీల షెడ్యూల్ విడుదల చేయాలి

## మంత్రి కెటిఆర్‌కు పిఆర్‌టియు విజ్ఞప్తి

**హైదరాబాద్, అక్టోబరు 14, ప్రభాతవార్త:** రాష్ట్రంలోని ప్రభుత్వ, స్థానిక సంస్థల పాఠశాలల్లో పనిచేస్తున్న ఉపాధ్యాయులకు పదోన్నతులు, బదలీలు చేపట్టేలా షెడ్యూల్ జారీ చేయాలని పీఆర్‌టీయూ టీఎస్ నేతలు ఐటీ, మున్సిపల్ శాఖ మంత్రి కేటీ రామారావుకు విజ్ఞప్తి చేశారు. ఉపాధ్యాయుల సమస్యలను పరిష్కరించాలని సంఘం రాష్ట్ర అధ్యక్షులు పింగిలి శ్రీపాల్‌రెడ్డి, ప్రధానకార్యదర్శి బీరెల్లి కమలాకర్‌రావు, మాజీ ఎమ్మెల్సీ పూల రవీందర్, హైదరాబాద్-రంగారెడ్డి- మహబూబనగర్ ఉపాధ్యాయ ఎమ్మెల్సీ నియోజకవర్గ అభ్యర్థి గుర్రం చెన్నకేశవరెడ్డి శుక్రవారం మంత్రి కేటీఆర్‌ను కలిసి సమస్యలను వివరించారు. రాష్ట్ర వ్యాప్తంగా ప్రభుత్వ, ప్రంచాయతీరాజ్ ఉపాధ్యాయులకు 2015 తరువాత ఇప్పటి వరకు పదోన్నతులు ఇవ్వలేదని మంత్రి దృష్టికి తీసుకెళ్లారు. ఉపాధ్యాయులకు పదోన్నతులు కల్పించకపోవడంతో పాఠశాలల్లో గుణాత్మక విద్యాబోధనకు ఇబ్బందులు కలుగుతున్నాయని.. కాబట్టి వెంటనే పదోన్నతులు, బదలీలు మరియు రేషనలైజేషన్‌తో కూడిన షెడ్యూల్‌ను విడుదల చేసేలా చర్యలు తీసుకోవాలని మంత్రి కేటీఆర్‌కు పీఆర్‌టీయూ టీఎస్ నేతలు విజ్ఞప్తి చేశారు. సమస్యల పరిష్కారం కోసం తప్పకుండా చర్యలు తీసుకుంటామని మంత్రి హామీ ఇచ్చినట్టు సంఘం నేతలు తెలిపారు.

# సోయా రైతులకు తప్పని కష్టాలు

**హైదరాబాద్, అక్టోబరు 14, ప్రభాతవార్త:** రాష్ట్రంలోని సోయా రైతులకు కష్టాలు తప్పడం లేదు. కుండపోత వర్షాలకు పంట దెబ్బతిని దిగుబడులు తగ్గితే, చేతికొచ్చిన మిగిలిన పంటకు రేటు లేక మరింత నష్టపోవాల్సిన పరిస్థితి ఏర్పడింది. పత్తికి బదులుగా పలువురు రైతులు సోయా పంటను సాగు చేశారు. ఈ నేపథ్యంలో ప్రస్తుత వానాకాలం సీజనులో తెలంగాణ వ్యప్తంగా 4.33 లక్షల ఎకరాల్లో సోయా పంటను సాగు చేశారు. గత ఏడాది 3.77 లక్షల ఎకరాల్లో సాగు చేయగా, ఈసారి దాని కంటే 56 వేల ఎకరాల్లో ఎక్కువగా వేశారు. రాష్ట్రంలోని ఆదిలాబాద్, నిర్మల్, ఆసిఫాబాద్, నిజామాబాద్, కామారెడ్డి, సంగారెడ్డి, జగిత్యాల, వికారాబాద్ తదితర జిల్లాల్లో సోయాబీన్‌ను అధికంగా సాగు చేశారు. వరుసగా గత రెండేళ్లుగా సోయాతో ప్రతికూల పరిస్థితులు ఎదుర్కొంటున్న రైతులకు ఈ సారి కూడా అదే పరిస్థితులు తప్పడం లేదు. భారీ వర్షాలు, వరదలు సోయా దిగుబడిపై ప్రభావం చూపాయి. రేగడి నేలల్లో ఎకరానికి 8 నుండి 10 క్వింటాళ్ల మధ్య, ఇతర నేలల్లో 6 నుండి 8 క్వింటాళ్లకు మించి దిగుబడులు రావాల్సి ఉంది. అయితే అధిక వర్షాలు, తెగుళ్ల కారణంగా ఈ సారి రేగడి నేలల్లో 6 క్వింటాళ్లు, ఇతర నేలల్లో 4 క్వింటాళ్లకు మించి రాలేదని పలువురు రైతులు ఆందోళన వ్యక్తం చేస్తున్నారు. కాగా సోయాకు క్వింటాల్‌కు 4,300 రూపాయలు చొప్పున మద్దతు ధర ఉండగా, వ్యాపారులు 3 వేల రూపాయలకు మించి కొనుగోలు చేయడం లేదని అంటున్నారు. కోతలు జిగి పంట అమ్మకానికి వస్తున్నప్పటికీ ఇప్పటికీ కొనుగోలు కేంద్రాలను ఏర్పాటు చేయకపోవడం పలువురు రైతులు తమ పంటను వ్యాపారులకు అమ్ముకోవాల్సి వస్తోంది చెబుతున్నారు.

# కల్తీ ఆహారంపై ఆరోపణలు వస్తే ఉపేక్షించేది లేదు

## ● మేయర్ గద్వాల విజయలక్ష్మి

**హైదరాబాద్, అక్టోబరు 14, ప్రభాతవార్త:** నగరంలో కల్తీ ఆహారంపై ఆరోపణలు వస్తే సంబంధిత అధికారులపై చర్యలు తప్పవని నగర మేయర్ గద్వాల విజయలక్ష్మి హెచ్చరించారు. ఫుడ్‌సేఫ్టీ అధికారులు, ఏఎంఒహెచ్‌ఒలతో శుక్రవారం సాయంత్రం జిహెచ్ఎంసి ప్రధాన కార్యాలయంలో మేయర్ సమావేశం నిర్వహించారు. ఈ సందర్భంగా మేయర్ మాట్లాడుతూ ఫుడ్ సేఫ్టీ అధికారులు కల్తీ నివారణకు కఠిన చర్యలు తీసుకోకపోవడం మూలంగా కార్పోరేటర్లు ప్రజలు నుంచి అనేక ఆరోపణలు వస్తున్నాయని అన్నారు. జిహెచ్ఎంసి పరిధిలో సర్కిల్ వారీగా షాపుల్లో తనిఖీ చేయడంలో నిర్లక్ష్యం వహించడం వల్ల ఫుడ్ సేఫ్టీ అధికారులపై అనేక ఆరోపణలు వస్తున్నాయని అన్నారు. లైసెన్సు షాపులతో పాటు నాన్ లైసెన్సు షాప్‌ల నుంచి ఆహార పదార్థాలపై తనిఖీ, శాంపిల్స్ సేకరణ చేయాలన్నారు. పుట్‌పాత్‌లపై అమ్ముతున్న ఆహార పదార్థాలు తనిఖీ చేయకపోవడం మూలంగా ప్రజలు ఆ ఆహారాన్ని తిని ప్రజలు రోగాల పాలౌతున్నారన్నారు. ఫుడ్‌సేఫ్టీ అధికారులు రోజువారీగా చేసిన తనిఖీలు శాంపిల్స్ వివరాలు రోజువారీగా నివేదికను అందజేయాలని అధికారులను ఆదేశించారు.

జిహెచ్ఎంసి పరిధిలో 22 మంది ఫుడ్ సేఫ్టీ అధికారులు, ఇద్దరు గెజిటెడ్ ఫుడ్ ఇన్‌స్పెక్టర్లు, పని చేస్తున్నారని, అయినా ఆశించిన ఫలితాలు రావడం లేదని మేయర్ అన్నారు. ఇకనైనా పనితీరును మెరుగుపరుచుకుని ఎలాంటి ఫిర్యాదులు, ఆరోపణలు రాకుండా పనిచేయాలన్నారు. లేకపోతే కఠిన చర్యలు తీసుకుంటామని అన్నారు. ఏఎంఒహెచ్‌ఒలు, వెటర్నరీ అధికారులు, ఫుడ్‌సేఫ్టీ అధికారులతో ఆహార కల్తీపై మొబైల్ ఎన్‌ఫోర్స్‌మెంట్ టీం ఏర్పాటుకు చర్యలు తీసుకుంటామన్నారు. లైసెన్సు లేకుండా వ్యాపారం చేస్తున్నవారికి అవగాహన కల్పించి లైసెన్సు ఇప్పించాలని, వినని పక్షంలో వారిపై చర్యలకు వెనుకాడవద్దని మేయర్ అధికారులను కోరారు. సేకరించిన శాంపిల్స్‌ను తొందరగా ఫలితాలు వచ్చే విధంగా చర్యలు తీసుకోవాలని అధికారులను ఆదేశించారు. ఈ సమావేశంలో సిఎంహెచ్‌ఒ డా.పద్మజ, చీఫ్ వెటర్నరీ ఆఫీసర్ డా.అబ్దుల్ వకీల్, జాయింట్ కమిషనర్ సంధ్య, అసిస్టెంట్ ఫుడ్ కంట్రోల్ బాలాజీ, గెజిటెడ్ ఫుడ్ ఇన్‌స్పెక్టర్ సుదర్శన్‌రెడ్డి, ఏఎంఒహెచ్‌ఒలు, ఫుడ్ సేఫ్టీ అధికారులు పాల్గొన్నారు.



### టాలీవుడ్‌లో పెట్టుబడుల పేరిట

# రూ. 6 కోట్ల టోకరా

## సిసిఎస్ ఎదుట బాధితుల ఆందోళన..

## పోలీసుల అదుపులో ఇద్దరు నేరగాళ్లు

**హైదరాబాద్, అక్టోబరు 14, ప్రభాతవార్త:** టాలీవుడ్‌లో బడా హీరోల సినిమాల్లో పెట్టుబడులు పెడుతున్నామని, అందులో దండిగా లాభాలు వస్తాయని నమ్మించి సాఫ్ట్‌వేర్ ఇంజినీర్లను లక్ష్యం చేసుకుని వారిని ఆరు కోట్ల రూపాయల వరకు ముంచిన కిలాడి నేరగాళ్ల ఉదంతమిది, ఈ కేసులో నిండా మునిగిన బాధిత సాఫ్ట్‌వేర్ ఇం జినీర్లు శుక్రవారం నాడు సిటీ సిసిఎస్ ఎదుట ఆందోళనకు దిగడం సంచలనం రేపింది. దీనికి సంబంధించిన వివరాలు ఇలావున్నాయి. శివార్లలోని కూకట్‌పల్లికి చెందిన అంజమ్మ చౌదరి, నాగం ఉమాశంకర్‌లతో పాటు అంజమ్మ కుటుంబ సభ్యులు నగరంలోని అనేక మంది సాఫ్ట్‌వేర్ ఇంజినీర్లకు తెలివిగా ఎరవేసి తాము టాలీవుడ్‌లోని బడా హీరోల సినిమాల్లో పెట్టుబడులు పెడు తున్నామని, ఇప్పటికే అనేక సినిమాల్లో పెట్టుబడులు పెట్టి దండిగా లాభాలు సంపాదించామని చెబుతూ వారి నుంచి ఐదు లక్షల రూపాయలు మొదలుకొని పది లక్షల రూపాయల వరకు వసూలు చేశారు. ఇలా వీరు 50 మంది సాఫ్ట్‌వేర్ ఇంజనీర్లను నిండా ముంచి ఆరు కోట్ల రూపాయలకు పైగా వసూలు చేశారు. అయితే ఈ మోసగాళ్లను నమ్మి మోసపోయిన సాఫ్ట్‌వేర్ ఇంజనీర్లు తమకు లాభాలు ఇవ్వాలని కోరితే అదిగో...ఇదిగో...అంటూ తప్పిం చుకుని తిరగసాగారు. దీంతో తాము మోసపోయామని నిర్ధారణకు వచ్చిన సాఫ్ట్‌వేర్ ఇంజనీర్లు శుక్రవారం మధ్యాహ్నం సిసిఎస్‌లో ఫిర్యాదు చేసి కొద్దిసేపు ఆందోళనకు దిగారు. బాధితుల ఫిర్యాదుపై వెంటనే స్పందించిన పోలీసులు సాఫ్ట్‌వేర్ ఇంజనీర్లను ముంచిన కొంగ అంజమ్మ చౌదరి, ఉమాశంకర్‌లను అదుపులోకి తీసుకుని విచారించసాగా రు. ఇతర నిందితుల కోసం గాలింపు చేబట్టారు.

# సిసిటిఎన్ ఎస్-2 సాఫ్ట్‌వేర్ ఆవిష్కరణ

## నేరగాళ్ల పట్టివేత, కేసుల విచారణ, సాక్ష్యాల సేకరణ మరింత సులభతరం: డిజిపి

**హైదరాబాద్, అక్టోబరు 14, ప్రభాతవార్త:** నేరాల నివారణ, కేసుల విచారణ, నేరగాళ్ల పట్టివేత, సాక్షాల సేకరణ, నిందితులకు త్వరితగతిన శిక్షలు పడేలా చేయడంలో పోలీసు శాఖకు ఎంతగానో ఉపకరిస్తున్న సిసిటిఎన్ఎస్‌ను రాష్ట్ర పోలీసు శాఖ మరింత ఆధునీకరించింది. దీనికి సంబంధించి కొత్తగా అందుబాటులోకి వచ్చిన సిసిటిఎన్ ఎస్ 2 సాఫ్ట్‌వేర్‌ను డిజిపి మహేందర్ రెడ్డి శుక్రవారం ఆవిష్కరించారు. డిజిపి కార్యాలయంలో ఈ సందర్భంగా జరిగిన ఓ కార్యక్రమంలో డిజిపి అన్ని జిల్లాల పోలీసు అధికారులతో వీడియో కాన్ఫరెన్స్‌లో మాట్లాడుతూ సిసిటిఎన్ఎస్ 2 సాఫ్ట్‌వేర్ అందుబాటులోకి రావడం వల్ల పోలీసు శాఖకు ఎంతో ప్రయోజనం చేకూరిందని అన్నారు.

ముఖ్యంగా నేరాలపై విచారణలో కొత్తగా అందుబాటులోకి వచ్చిన సాఫ్ట్‌వేర్ దర్యాప్తు అధికారులకు ఎంతగానో ఉపయోగపడుతుందని ఆయన తెలిపారు. నేరాలు జరిగిన ప్రాంతాలలో విచారణ అధికారులు వెళ్లి తమకు లభించిన ఆధారాలతో కొత్త సాఫ్ట్‌వేర్‌లో వున్న నేరగాళ్లతో పోల్చిచూసుకుని స్పష్టతకు రావచ్చని ఆయన తెలిపారు. కొత్త సాఫ్ట్‌వేర్‌లో పాత నేరగాళ్లకు సంబంధించిన డాటాతో పాటు అనేక నేరాల తాలూకు వివరా లలు వున్నాయని, ఇవన్నీ దర్యాప్తు అధికారులకు ఉపకరిస్తాయని ఆయన తెలిపారు.

దీనివల్ల నేరాల విచారణలో నాణ్యత పెరుగుతుందని, ఇదే సమయంలో నేరగాళ్లను వీలైనంత త్వరగా పట్టుకునేందుకు అవకాశం వుంటుందని, అంతిమంగా నే రగాళ్లకు స్వల్ప వ్యవధిలో శిక్షలు పడేందుకు వీలు కలుగుందని ఆయన తెలిపారు.

ఈ సమావేశంలో పోలీసు టెక్నికల్ విభాగం డిజి రవి గుప్తాతో పాటు శాంతి భద్రతల చీఫ్ జితేందర్, అదనపు డిజిలు విజయ్ కుమార్, నాగిరెడ్డి తదితరులు పాల్గొన్నారు.

# బిసిలకు తక్షణమే సబ్సిడీ రుణాలు విడుదల చేయాలి

## ● లేదంటే ప్రగతి భవన్ ముట్టడి: ఎంపి ఆర్.కృష్ణయ్య



సమావేశంలో మాట్లాడుతున్న ఆర్.కృష్ణయ్య. చిత్రంలో గుజ్జ కృష్ణ, నీల వెంకటేష్ తదితరులు

**హైదరాబాద్ (సైఫాబాద్), అక్టోబరు 14, ప్రభాతవార్త:** రాష్ట్ర ప్రభుత్వం తక్షణమే బిసి వ్యతిరేక చర్యలు విడనాడి బిసి కార్పొరేషన్ సబ్సిడీ రుణాలు మంజూరు చేయాలని, పెండింగ్‌లో ఉన్న 5 లక్షల 77 వేల దరఖాస్తుదారులకు రుణాలు పంపిణి చేయాలని రాజ్యసభ సభ్యుడు, జాతీయ బిసి సంక్షేమ సంఘం అధ్యక్షుడు ఆర్.కృష్ణయ్య డిమాండ్ చేశారు. లేని పక్షంలో వేలాది మంది దరఖాస్తు దారులతో ప్రగతి భవన్‌ను ముట్టడిస్తామని హెచ్చరించారు. శుక్రవారం నాడిక్కడ ఏర్పాటు చేసిన విలేకరుల సమావేశంలో ఆయన మాట్లాడుతూ టిఆర్ఎస్ ప్రభుత్వం అధికారంలోకి వచ్చి ఎనిమిదిన్నర సంవత్సరాలు గడుస్తున్నప్పటికి ఒక్క బిసికి కూడా సబ్సీడీ రుణం మంజూరు చేయలేదని, బిసిలంటే ఎందుకింత కక్షని ప్రశ్నించారు. బిసి కార్పోరేషన్, 12 బిసి కుల ఫెడరేషన్‌లకు సబ్సీడీ రుణాలు ఇవ్వకపోగా జిల్లా కార్పోరేషన్‌లకు ఇంతవరకు ఉన్న ఎగ్జిక్యూటివ్ ఆఫీసర్ పోస్టులను రద్దు చేసిందని పరిస్థితిని చూస్తుంటే ప్రభుత్వం చివరికి బిసి కార్పోరేషన్‌ను కూడా రద్దు చేసే ఆలోచనలో ఉన్నట్లు కనిపిస్తున్నదని ఆయన ధ్వజమెత్తారు. ఎస్సీ, ఎస్టీ, మైనార్టి కార్పోరేషన్ కార్యాలయాలకు రుణాలు మంజూరు చేస్తున్నదని ఎగ్జిక్యూటివ్ ఆఫీసర్ పోస్టులను యధావిధిగా కొనసాగిస్తున్న ప్రభుత్వం బిసిలకు రుణాలు ఇవ్వకుండా, ఎగ్జిక్యూటివ్ ఆఫీసర్ పోస్టులను రద్దు చేయడం ఎంతవరకు సమంజసమని, బిసి ఆగ్రహానికి ప్రభుత్వం గురికావద్దని హెచ్చరించారు. బిసి గురుకుల పాఠశాలల్లో కనీసం మౌలిక సౌకర్యాలు కల్పించాలని, సొంత భవనాలు నిర్మించాలని, పెరిగిన ధరలకు అనుగుణంగా విద్యార్థుల మెస్ చార్జీలు, స్కాలర్‌షిప్‌లను పెంచాలని, బిసి గురుకుల పాఠశాలలకు ఒక ఐఎఎస్ అధికారిని నియమించాలని ఆర్.కృష్ణయ్య డిమాండ్ చేశారు. ఈ సమావేశానికి సంఘం జాతీయ కన్వీనర్ గుజ్జ కృష్ణ అధ్యక్షత వహించగా, నాయకులు నీల వెంకటేష్, జిల్లపల్లి అంజీ, సుధాకర్, అనంతయ్య, చంటిముదిరాజ్ తదితరులు పాల్గొన్నారు.

# హబ్సిగూడలో జోయలుక్కాస్ కొత్త షోరూం

**హైదరాబాద్, అక్టోబరు 14, ప్రభాతవార్త:** వరల్డ్ ఫేవరెట్ జుయెలర్ జోయాలుక్కాస్ హైదరాబాద్‌లో తమ షోరూంల విస్తరణలో భాగంగా హబ్సిగూడలో మొదటి షోరూంను ప్రారంభించింది. శుక్రవారం ఉదయం 11.30 గంటలకు అధునాతన జోయాలుక్కాస్ షోరూంను ప్రారంభించింది. ఈ సందర్భంగా జుయెలరీని ఇష్టపడేవారికి ఉత్తేజభరితమైన ఆరంభపు



ఆఫర్స్ అందిస్తోంది. ఈ ఆధునిక షోరూం సిగ్నేచర్ జోయాలుక్కాస్ ప్రపంచ స్థాయికి చెందిన రూపంలో ప్రీమియం సౌకర్యాలు, సదుపాయాలను కలిగి ఉంది. షోరూం జుయెలరీ ప్రేమికులకు ఆనందకరమైన, సుసంపన్నమైన షాపింగ్ అనుభవం అందిస్తుంది. ఆధునిక అలంకరణతోపాటు, హబ్సిగూడ ప్రజలను దృష్టిలో ఉంచుకుని షాపింగ్ చేయడానికి, పార్కింగ్ కోసం విశాలమైన స్థలం కూడా జోయాలుక్కాస్ కేటాయించింది. షోరూం ఆరంభోత్సవానికి గుర్తుగా 14 నుండి 16 అక్టోబరు వరకూ ప్రతీ కొనుగోలుపై ఖాతాదారులకు ఉచిత బహుమతులు ఉంటాయని ఒక ప్రకటనలో షోరూం నిర్వాహకులు వెల్లడించారు. ప్రపంచం నలుమూలల నుండి సేకరించిన కొత్త, విలక్షణమైన కలక్షన్ల అన్వేషించడానికి ఖాతాదారులు షోరూంను సందర్శించి ఇంతకుముందు ఎన్నడూ లేనివిధంగా సాటిలేని జుయెలరీ షాపింగ్ అనుభవం ఆనందించవచ్చు. ఈ సందర్భంగా జాయ్ అలుక్కాస్ మేనేజింగ్ డైరెక్టర్ మాట్లాడుతూ సాటిలేని జూయెలరీ షాపింగ్ అనుభవాన్ని ఇవ్వడానికి తాము నిరంతరం ప్రయత్నిస్తున్నామన్నారు. కస్టమర్ల ప్రతీ జుయెలరీ అవసరాన్ని తీర్చే ఉత్తమమైన, విస్తృతశ్రేణి కలక్షన్ల గొప్ప కస్టమర్ల సర్వీస్‌తో పాటు, నిరంతరమైన ప్రీమియం అనుభవాన్ని తమ జుయెలరీ అభిమానులకు ఇవ్వడానికి తమ బృందం ఉత్సాహంగా ఎదురుచూస్తున్నట్లు తెలిపారు. షోరూం ఆరంభోత్సవ సమయంలో జోయాలుక్కాస్ దీపావళి ఆఫర్లు కూడా అందిస్తోందన్నారు. ఇది ఈ నెల 24వ తేదీ వరకూ వర్తిస్తుందని చెప్పారు. కొనుగోళ్లపై గిఫ్ట్ ఓచర్లు, క్యాష్‌బ్యాక్, ఎస్‌బిఐ కార్డ్స్‌పై 5 శాతం అదనపు క్యాష్ బ్యాక్ పొందుతారని వివరించారు. ఈ పండుగ ఆఫర్‌తోపాటు, 916 బిఐఎస్ హాల్‌మార్క్ గల జుయెలరీ, ఒక సంవత్సరం ఉచిత బీమా, జోయాలుక్కాస్‌లో కొనుగోలు చేసిన ఏ జుయెలరీ కైనా జీవితాంతం ఉచిత మెయింటెనెన్స్ భరోసా ప్లస్ వారికి బైబ్యాక్ గ్యారంటీ కూడా లభిస్తుందని తెలిపారు.

# ఇంటర్‌లో 100 శాతం సిలబస్

## ఆ మేరకే వార్షిక, అడ్వాన్స్‌డ్ సప్లిమెంటరీ పరీక్షలు

## ఇంటర్ బోర్డు కార్యదర్శి నవీన్‌మిట్టల్

**హైదరాబాద్, అక్టోబరు 14, ప్రభాతవార్త:** ఈ ఏడాది 2022-23 విద్యా సంవత్సరంలో రాష్ట్రంలోని ఇంటర్మీడియట్ విద్యార్థులకు 100 శాతం సిలబస్‌ను అమలు చేయనున్నట్టు ఇంటర్ బోర్డు కార్యదర్శి నవీన్ మిట్టలట్ల్ శుక్రవారం ఉత్తర్వులిచ్చారు. 2022-23 విద్యా సంవ త్సరంలో జరిగే వార్షిక పరీక్షలకు కూడా 100 శాతం సిలబస్‌నే అమలు చేయనున్నట్టు తెలిపారు. 2023లో జరిగే అడ్వాన్స్‌డ్ సప్లిమెంటరీ పరీక్షలను కూడా 100 శాతం సిలబస్‌కే నిర్వహించనున్నట్టు స్పష్టం చేశారు. గత ఏడాది కరోనా పరిస్థితుల నేపథ్యంలో 70 శాతం సిలబస్‌ను అమలు చేసి.. అదే 70 శాతం సిలబస్‌కు వార్షిక పరీక్షలను నిర్వహించామని.. కానీ ఈ ఏడాది ఇప్పటికే జూన్ 15 నుంచే విద్యా సంవత్సరం ప్రారంభం అయిన నేపథ్యంలో 100 శాతం సిలబస్ అమలు చేస్తూ.. 100 శాతం సిలబస్‌కే వార్షిక, అడ్వాన్స్‌డ్ సప్లిమెంటరీ పరీక్షలను నిర్వహించనున్నట్టు నవీన్ మిత్తల్ స్పష్టనం చేశారు. విద్యార్థులకు అందించే పాఠ్య పుస్తకాల్లో చివర్లో ఇందుకు సంబంధించిన మోడల్ ప్రశ్నాపత్రాలను కూడా ప్రింట్ చేసి ఇస్తున్నట్టు ఉత్తర్వులో పేర్కొన్నారు.

# ప్రతి నెలా 3వ శనివారం పేరెంట్, టీచర్ సమావేశం నిర్వహించాలి


## పాఠశాల విద్యా డైరెక్టర్ ఆదేశం

**హైదరాబాద్, అక్టోబరు 14, ప్రభాతవార్త:** రాష్ట్రంలోని ప్రభుత్వ, స్థానిక సంస్థల అధ్వర్యంలో కొనసాగుతున్న పాఠశాలల్లో ప్రతి నెలా 3వ శనివారం పేరెంట్ టీచర్స్ మీటింగ్(పీటీఎం) నిర్వహించాలని పాఠశాల విద్య డైరక్టర్ ఉత్తర్వులిచ్చారు. ప్రతి నెలా 3వ శనివారం తప్పకుండా పేరెంట్, టీచర్ మీటింగ్‌ను నిర్వహించేలా చర్యలు తీసుకోవాలని ఆర్‌జేడీలను, డీఈవోలను ఆదేశిస్తూ ఉత్తర్వులిచ్చారు. ఒకవేళ 3వ శనివారం ప్రభుత్వ సెలవుదినం అయితే 4వ శనివారం పీటీఎంను తప్పకుండా నిర్వహించాలని ఉత్తర్వులో స్పష్టం చేశారు. అక్టోబర్ 15వ తేది 3వ శనివారం కాబట్టి రాష్ట్ర వ్యాప్తంగా అన్ని ప్రభుత్వ, స్థానిక సంస్థల పాఠశాలల్లో పేరెంట్ టీచర్ మీటింగ్ నిర్వహించాలని ఉత్తర్వులో స్పష్టం చేశారు. నప్రతినెలా 3వ శనివారం పేరెంట్, టీచర్ మీటింగ్ నిర్వహించడం మోస్ట్ ఇంపార్టెంట్‌గా తీసుకోవాలని ఉత్తర్వులో స్పష్టం చేశారు.

# ఉప్పల్‌లో తండ్రీకొడుకుల దారుణహత్య

## గొడ్డలి, కత్తులతో నరికివేత

**హైదరాబాద్ (ఉప్పల్), అక్టోబరు 14, ప్రభాతవార్త :** నగర శివారులోని ఉప్పల్‌లో తండ్రీకొడుకులను దారుణంగా హత్య చేసిన సంఘటన తీవ్ర కలకలం రేపింది. కత్తులు, గొడ్డలితో విచక్షణారహితంగా దాడి చేయడంతో ఇద్దరు అక్కడికక్కడే మృతి చెందారు. శుక్రవారం తెల్లవారుజామున ఉప్పల్‌లో జరిగిన సంఘటన వివరాలు ఇలా ఉన్నాయి. ఉప్పల్ గాంధీ విగ్రహం వద్ద ఉన్న హనుమసాయికాలనీలో నివాసం ఉండే నరసింహులు నరసింహాశర్మ (78) పౌరోహిత్యం చేసుకుని జీవనం సాగిస్తున్నాడు. అతని కుమారుడు శ్రీనివాస్ (35) మలేసియాలో ఉంటూ రెండు నెలల క్రితం నగరానికి వచ్చి తండ్రి వద్దే ఉంటున్నాడు.



ఎన్.నరసింహాశర్మ (ఫైల్)

ఇంట్లో నరసింహాశర్మ, శ్రీనివాస్‌లు ఉండగా శుక్రవారం తెల్లవారుజామున 5.30 గంటల సమయంలో గుర్తుతెలియని వ్యక్తులు ఇంట్లోకి ప్రవేశించారు. ఇంటిముందు కుర్చీ వేసుకుని కూర్చుని ఉన్న నరసింహాశర్మపై కత్తులు, గొడ్డలితో దాడిచేసి విచక్షణారహితంగా దాడి చేయడంతో అక్కడికక్కడే మృతి చెందారు. ఇది గమనించిన నరసింహాశర్మ చిన్న కుమారుడు శ్రీనివాస్ అడ్డుకునేందుకు యత్నించడంతో అతనిపై దాడిచేసి తీవ్రంగా గాయపరిచారు. ఈ ఘటనలో తండ్రి కొడుకులిద్దరూ అక్కడిఅక్కడే ప్రాణాలు కోల్పోయారు. ఆ సమయంలో పని మనిషి ఇంట్లో ఉండగా దుండగులు బెదిరించడంతో పారిపోయింది. ఆనంతరం దండగులు అక్కడి నుంచి పారిపోయారు. స్థానికులు వెంటనే పోలీసులకు సమాచారం అందించగా ఘటనా స్థలానికి చేరుకున్న మల్కాజిగిరి డిసిపి రక్షితమూర్తి, ఎసిపి నరేష్‌రెడ్డి, సిఐ గోవిందరెడ్డి పరిస్థితి సమీక్షించారు. క్లూస్ టీమ్, డాగ్ టీమ్ సహాయంతో ఆధారాలు సేకరించారు. సంఘటన జరిగిన ఇంటికి కొద్ది దూరంలో నిందితుల బ్యాగ్, దుస్తులు, కారం పొడి, మరణాయుధాలను పోలీసులు స్వాధీనం చేసుకున్నారు.

### ఆస్తి తగాదాలే కారణమా?

హత్యకు గురైన శ్రీనివాస్ మలేషియాలో సాఫ్ట్‌వేర్ ఇంజనీర్‌గా పనిచేస్తుండగా రెండు నెలల క్రితమే ఇండియాకు వచ్చాడు. తండ్రిని కాపాడబోయి దుండగుల చేతిలో ప్రాణాలు కోల్పోయాడు. కాగా ఈ హత్యకు ఆస్తి తగాదాలే కారణమై ఉండవచ్చని పోలీసులు అనుమానిస్తున్నారు. మృతుడు నరసింహాశర్మ పెద్ద కుమారుడు వెంకటేశ్వర్లు, కుమార్తె తమ బంధువులపై అనుమానం వ్యక్తం చేశారు. గతంలో కూడా తమ తండ్రిపై హత్యాయత్నం చేశారని, అప్పట్లో పోలీసులకు ఫిర్యాదు చేసినట్లు తెలిపారు. ఆస్తి కోసం తమ అత్త శోభ, బాబాయి శేషయ్య, శోభ కుమారుడు శ్రీనివాస్ తమపై కోర్టులో కేసులు వేశారని తెలిపారు. ఇదిలా ఉండగా మృతుడు నరసింహాశర్మ పౌరోహిత్యం చేస్తూ పూజలుచేసి జాతకాలు చెప్పేవారని, స్థానికులతో కలిసిమెలిసి ఉండేవారని పలువురు పేర్కొన్నారు.



ఎన్.శ్రీనివాస్ (ఫైల్)

### కిరాయి హంతకుల పనేనా?

నరసింహాశర్మ, శ్రీనివాస్‌లను హత్య చేసిన ఘటనలో ముగ్గురు, లేదా నలుగురు వ్యక్తులు పాల్గొని ఉండవచ్చని పోలీసులు అనుమానిస్తున్నారు. ఇద్దరు వ్యక్తులు లోపలికి ప్రవేశించగా, మరో ఇద్దరు బయట ఉన్నట్లు స్థానికులు పేర్కొంటున్నారు. నిందితులు ముందుగా రెక్కీచేసి నరసింహాశర్మ ఇంటిబయట కూర్చున్న విషయం నిర్ధారించుకున్న తర్వాతే లోపలికి వచ్చినట్లు సిసి కెమెరాల్లో రికార్డు అయ్యింది. ముందుగా నరసింహాశర్మను గొడ్డలి, కత్తులతో పొడుస్తుండగా, కేకలు వేయడంతో ఆయన చిన్నకుమారుడు ఇంట్లో నుంచి బయటకు వచ్చినట్లు సమాచారం. పథకం ప్రకారం కత్తులు, గొడ్డలి ఉన్న స్కూల్ బ్యాగ్‌లతో వచ్చి హత్య చేసిన తర్వాత వాటిని అక్కడే వదిలి వెళ్లారు. కిరాయి హంతకులే ఈ హత్యలకు పాల్పడి ఉండవచ్చని పోలీసులు అనుమానిస్తున్నారు. నరసింహాశర్మ సోదరుడు, సోదరితోపాటు, మరికొందరిని పోలీసులు అదుపులోకి తీసుకుని ప్రశ్నిస్తున్నారు. ఈ మేరకు ఉప్పల్ పోలీసులు కేసు నమోదు చేసుకుని దర్యాప్తు చేస్తున్నారు.

# మోడీ సర్కార్‌కు ఇక చరమగీతం!



శుక్రవారం విజయవాడలో సిపిఐ జాతీయ సభలు ప్రారంభం సందర్భంగా ప్రజలకు అభివాదం చేస్తున్న ఆ పార్టీ నేతలు

## సిపిఐ జాతీయ ప్రధాన కార్యదర్శి డి.రాజా
## విజయవాడలో పార్టీ 24వ జాతీయమహాసభలు ప్రారంభం
## మోడీ విధానాలను వ్యతిరేకిస్తే అర్బన్ నక్సలైట్లా?
## భావసారూప్యతగల పార్టీలతో వామపక్షాల కూటమి: సురవరం, నారాయణ

**విజయవాడ,అక్టోబరు14,ప్రభాతవార్తప్రతినిధి:** భారత రాజ్యాంగ వ్యవస్థకు భిన్నంగా ప్రధాన మంత్రి నరేంద్రమోడీ పాలనా విధా నాలు కొనసాగుతున్నాయని భారత కమ్యూనిస్టుపార్టీ(సిపిఐ) జాతీ య ప్రధాన కార్యదర్శి డి.రాజా ఆరోపించారు.పెట్టుబడిదారులకు, విధ్వంసక శక్తులకు అనుకూలరీతిలో పాలనసాగిస్తున్న మోడీ ప్రభు త్వం గద్దె దిగాల్సిన అవసరం ఉందన్నారు.2024 ఎన్నికల్లో ఈ పరిణామం తప్పదన్నారు. అప్రజాస్వామిక విధానాలతో వివిధ రాష్ట్ర ప్రభుత్వాలను కూల్చివేసిన ఘటనలను ప్రజలు తీవ్రంగా పరి గణించాల్సి ఉందన్నారు. ఆర్ఎస్ఎస్,హిందుత్వ సంస్థలతో వ్యూహ రచనలో,మార్గదర్శనంలో మోడీ అనుసరిస్తున్న విధానాలపై ప్రజల నుంచి గట్టి ప్రతిఘటన ఇచ్చే సమయం దగ్గరపడింది. రాబోయే ఎన్నికలల్లో ఇది జరిగి తీరడం రావడం ఖాయమన్నారు. ఐదురో జులపాటు జరిగే సిపిఐ 24వ జాతీయ మహాసభలు విజ యవా డలో శుక్రవారం ప్రారంభమయ్యాయి.నగరం నడిబొడ్డునుంచి భారీ సంఖ్యలో వివిధరాష్ట్రాల నుంచి తరలివచ్చిన పార్టీ కార్యకర్తలు, నాయకులతో కూడిన భారీ ర్యాలీ తొలుత సింగ్‌నగర్‌లో సభాప్రాం గణంవరకు కొనసాగింది. కమ్యూనిస్టులకు ఒకప్పటి కంచు కోటగా ఉన్న విజయవాడ సుదీర్ఘకాలం తరువాత సిపిఐ జెండాలతోను, బ్యానర్లు,ప్లకార్డులతో కూడిన ఈ ర్యాలీతో ముందుకు సాగుతుంటే నగరం ఎరుపెక్కి నట్లు కన్పించింది. ప్రజానాట్యమండలి కార్యకర్తలు ఈ ర్యాలీ నడుమ ఉద్యమ గీతాలు పాడుతూ ముం దుకు సాగారు.పలు చోట్ల ప్రజానాట్యమండలి కళాకారులు సామాజికంశాలను వివరించే తక్కువ సమ యపు ప్రదర్శనలు చేసారు.సభా వేదిక సమీపంలో పార్టీ జెండాను ఆవిష్కరించిన అనంతరం వేదికపై పార్టీకి చెందిన నాయకులు ఆశీన్నులయ్యారు.అమరవీరులకు జోహార్లు సమర్పించారు.వేదికను అలంక రించిన సీపీఐ జాతీయ కార్యదర్శులు సురవరం ప్రతాప్‌రెడ్డి,డాక్టర్ కె,నారాయణ,ఏఐటీయుసీ జాతీయ ప్రధాన కార్యదర్శి కె.రామకృష్ణ, తెలంగాణా రాష్ట్ర కార్యదర్శి చాడ వెంకటరెడ్డి,సభకు సంఘీభావంగా వచ్చిన వామపక్ష నాయకులు దేశ సమగ్ర,భద్రత, ప్రజాస్వామ్యాన్ని పరిరక్షించేందుకు సంఘటితంగా ఉంటామని ప్రతిన చేస్తూ చేయి,చేయి కలిపి సభికులకు అభివాదం చేసారు.సభలో సీపీఐ ప్రధాన కార్య దర్శి డి,రాజా ప్రసంగిస్తూ ప్రధాన నరేంద్రమోడీ రైతాంగ వ్యతిరేక చర్యలతోను,పేదల అణచివేత విధా నాలతో వ్యవహరిస్తున్నారన్నారు.దేశంలోని లభాదాయకమైన ప్రతి వ్యవస్థను ప్రైవేటీకరణ చేసేందుకు కుట్రలు సాగిస్తున్నారు.ఈ విధానాలకు వ్యతిరేకంగా భావస్వారూప్యం కలిగిన రాజకీయ పార్టీలు, వామపక్ష ప్రజాతంత్ర పార్టీలతో కలిసి ఐక్యంగా పోరాడతామన్నారు. బిజెపిని గద్దెదించడంలో ప్రాంతీయ పార్టీలు ప్రధాన భూమిక పోషించాలన్నారు. దేశ రాజకీయాలను మార్చడం,బిజెపికి ప్రత్యామ్నాయం చూపడమే ప్రధాన అజెం డాగా మహా సభలో చర్చించనున్నట్లు పేర్కొన్నారు. మోడీ దేశాన్ని విచ్ఛిన్నం చేస్తూ, బహుళజాతి కంపెనీలకు ఊడిగం చేస్తున్నారని విమర్శించారు. కేంద్ర ప్రభుత్వం అన్ని రంగాల్లో విఫలమైందన్నారు. మోడీ ప్రజా వ్యతిరేక విధానాలను గమనించి బలీయమైన ప్రాంతీయులు ఎందుకు బిజెపి చేతిలో కీలుబొమ్మలుగా మారాయో ఆలోచించుకోవాలన్నారు. అన్ని ప్రాంతీయ పార్టీలు ఏక తాటిపైకి వచ్చి బిజెపిని గద్దెదించడంలో భాగస్వాములు కావాలన్నారు. కొత్తగా పార్టీలు పెట్టుకునే హక్కు అందరికీ ఉందని, భారతీయ రాష్ట్రసమితి పార్టీ విధి విధానాలను పరిశీలిస్తున్నామని ఒక ప్రశ్నకు జవా బుగా చెప్పారు,సిపిఐ జాతీయ కార్యదర్శి సురవరం సుధాకరరెడ్డి మాట్లాడుతూ లౌకికవాద, ప్రజా తంత్ర విధానాలకు అనుకూల రీతిలో స్థిరమైన వైఖరితో పోరు సాగిస్తున్న పార్టీ సీపిఐ అన్నారు. వామపక్షాలు ఎన్నడు పెట్టుబడిదారి,బహుళజాతి సంస్థలకు అనుకూలరీతిలో వ్యవహరించలేద న్నారు. సీపిఐ మరో జాతీయ కార్యదర్శి డాక్టర్ కె.నారాయణ మాట్లాడుతూ మోడీ ద్వారానే రాజ్యాంగాన్ని ప్రమాదం పొంచి ఉందన్నారు.దేశంలో ఆర్ఎస్ఎస్ భావాలను అమలు చేయాలనే కుట్ర జరుగు తుందన్నారు. బీజేపీకి వ్యతిరేకంగా పనిచేసే వారందరితో చర్చలు జరుపుతున్నామన్నారు. వాళ్ళతోనే సహవాసం చేస్తామన్నారు.భూదందాలు.మైన్స్,లిక్కర్, మాఫియాలను పెంచి పోషిస్తున్న ప్రభుత్వాలపై పోరాటం చేస్తామన్నారు.బిజెపికి వ్యతిరేకంగా విజయవాడ వేదికగా కూటమి ఏర్పాటు చేస్తామన్నారు.ఈ సభల్లో ప్రజానాట్యమండలి కళాకారుల ప్రద ర్శనలు ఆలోచింపచేసాయి.దాదాపు రాష్ట్రంలోని అన్ని రాష్ట్రాల నుంచి,వివిధ దేశాలను ఈ సభలకు ప్రతినిధులు హాజరయ్యారు,అయితే వర్ష కారణంగాను,విద్యుత్తు షార్ట్ సర్క్యూట్ సమస్యతో సీపీఐ తొలిరోజు బహిరంగ సభను అర్ధాం తరంగానే నిలిపివేసారు.

## బాసర, భద్రాచలానికి
## రూ. 1,000 కోట్లతో రహదారులు
### ఖమ్మం-కురవి మార్గం
### 2 లేన్లుగా అభివృద్ధికి కేంద్ర నిర్ణయం

**హైదరాబాద్, అక్టోబరు 14, ప్రభాతవార్త:** తెలంగాణకు కేంద్రం శుభవార్త చెప్పింది. రాష్ట్రంలోని మెదక్ జిల్లాలో జాతీయ రహదారి 765డి పరిధిలోని మెదక్-యల్లారెడ్డి రహదారిని 2 లేన్ల రహదారిగా మార్చే ప్రాజెక్టుకు కేంద్ర ప్రభుత్వం ఆమోదం తెలిపింది. ఈ మేరకు దీనికి సంబంధించిన వివరాలను కేంద్ర రవాణా, సహదారుల శాఖ మంత్రి నితిన్ గడ్కరీ ట్విట్టర్‌లో వెల్లడించారు. రెండేళ్లలో మొత్తం 399.01 కోట్ల రూపాయలతో 43.910 కిలోమీటర్ల రహదారి నిర్మాణాన్ని పూర్తి చేయాలని నిర్ణయించినట్లు తెలిపారు. ఈ రహదారి నిర్మాణం వల్ల వెనుకబడిన జిల్లాలైన కామారెడ్డి, నిజామాబాద్, నిర్మల్ మధ్య సౌకర్యవంతంగా మరింత రాకపోకలు పెరిగే అవకాశం ఉందని వెల్లడించారు. బాసర పట్టణానికి కూడా ఈ రహదారి మార్గం అనుసంధానం అవుతుందని పేర్కొన్నారు. అలాగే ఖమ్మం, ఆదిలాబాద్ జిల్లాల్లో జాతీయ రహదారి 365ఏకు చెందిన ఖమ్మం-కురవి రహదారిని 2 లేన్ల రహదారిగా అభివృద్ధి చేసేందుకు కేంద్ర ప్రభుత్వం నిర్ణయం తీసుకున్నట్లు చెప్పారు. రెండేళ్లలో మొత్తం445.76 కోట్ల రూపాయలతో 37.43 కిలోమీటర్ల రహదారి నిర్మాణం పూర్తి చేయాలనే లక్ష్యంగా ఉన్నట్లు తెలిపారు. ఖమ్మం పట్టణం చుట్టూ అనేక గ్రానైట్ పరిశ్రమలు ఉన్నాయని వాటి గుండా ఈ రహదారి వెళుతుందని చెప్పారు. ఈ రహదారి అభివృద్ధి వల్ల రవాణా పెరగడంతో పాటు, గ్రానైట్ ఉత్పత్తుల ఎగుమతులు కూడా పెరుగుతాయని వివరించారు. అంతేకాకుండా పర్యాటక క్షేత్రాలైన కురవి వీరభద్రస్వామి, భద్రకాళి దేవాలయాలకు మరింత సౌకర్యవంతమైన రహదారి మార్గం ఏర్పడుతుందని వెల్లడించారు.



శుక్రవారం అనంతపురం జిల్లాలో రాహుల్ పాదయాత్రదృశ్యం. చిత్రంలో పిసిసిచీఫ్ శైలజానాథ్ తదితరులు

## నగరంలో పలు షాపింగ్‌మాల్స్‌పై
# ఐటీ సోదాలు
### పెట్టుబడులు, వార్షిక ఆదాయ లెక్కలపై ఆరా

**ప్రభాతవార్త ప్రధాన ప్రతినిధి, హైదరాబాద్, అక్టోబరు 14:** హైదరాబాద్‌లో ఆదాయపన్ను శాఖ మరోసారి దాడులు నిర్వహించింది. సౌత్ ఇండియా తదితర షాపింగ్ మాల్స్‌లోనూ, బిగ్‌సీ,లాట్ మొబైల్ షోరూమ్స్‌లలో ఐటీ అధికారులు శుక్రవారంనాడు విస్తృతంగా తనిఖీలు చేశారు. షాపింగ్ మాల్స్ నిర్వహిస్తున్న ప్రముఖ సంస్థల కార్యాలయాల్లోనూ,యజమానుల నివాసాల్లోనూ సోదాలు నిర్వహించారు. రియల్ ఎస్టేట్‌లో పెట్టిన పెట్టుబడులు,వార్షిక ఆదాయ లెక్కలపై ఆరా తీశారు. ఈమేరకు జూబ్లీహిల్స్,దిల్‌సుఖ్‌నగర్,కూకట్‌పల్లి ప్రాంతాల్లో ఏకకాలంలో ఈ దాడులు నిర్వహించారు. షాపింగ్ మాల్స్ నిర్వహించే పలు సంస్థలు మరో పేర్లతో రియల్ ఎస్టేట్ రంగంలోకి దిగినట్లు తెలుస్తోంది. దీంతో షాపింగ్ మాల్స్ నిర్వహించే సంస్థలే కాకుండా వాటి రియల్ ఎస్టేట్ అనుబంధ సంస్థలకు చెందిన ఆస్తులు,నివాసాల్లోనూ ఐటీ అధికారులు తనిఖీలు చేపట్టింది. ఈ దాడుల్లో మొత్తం 15 ఐటీ బృందాలు పాలుపంచుకున్నాయి. లాభాల్లో ఉన్న కంపెనీలను నష్టాలో చూపించి... నిధులను వేరే సంస్థల్లోకి మళ్లించినట్లు పలు మాల్స్‌పై పెద్ద ఎత్తున ఆరోపణలు ఉన్నాయి. ఆర్థిక లావాదేవీలపైనా ఐటీ అధికారుల దగ్గర కీలక సమాచారం ఉన్నట్లు తెలుస్తోంది. ఒక సంస్థ ద్వారా ఒక పెద్ద షాపింగ్ మాల్ సంస్థ యాజమాన్యం భారీగా పెట్టుబడులు పెట్టినట్లు చెబుతున్నారు. ఇటీవల ఫినిక్స్, వాసవి కన్‌స్ట్రక్షన్స్‌తో పాటు వాటి అనుబంధ సంస్థల్లోనూ సోదాలు చేయగా, హానర్ రియల్ ఎస్టేట్ లావాదేవీలు బయట పడ్డాయి. హానర్ కంపెనీతో సౌత్ ఇండియా షాపింగ్ మాల్,బిగ్ సీ,లాట్ మొబైల్స్ మధ్య లావాదేవీలపై కూపీ లాగుతున్నారు. హానర్ రియల్ ఎస్టేట్,ఫినిక్స్ సంస్థల మధ్య గల్ఫ్ అయిల్ కంపెనీకి చెందిన ఓ స్థలం క్రయ విక్రయం జరిగినట్లు తెలుస్తోంది. కూకట్‌పల్లిలోని గల్ఫ్ అయిల్ ల్యాండ్ వివాదాల్లో హానర్ సంస్థ జోక్యం చేసుకున్నట్లు ఐటీ శాఖ అధికారులు గుర్తించారు. హానర్ సంస్థ పెద్ద ఎత్తున పెట్టుబడులు,వ్యాపార సమూహాలను ఏర్పాటు చేసుకున్నట్లు ఐటీ అధికారులు గుర్తించినట్లు సమాచారం. మరోవైపు కొంత మంది రాజకీయ ప్రముఖులు,తెలుగు రాష్ట్రాలో పేరు గాంచిన ఓ నిర్మాణ సంస్థకు, హానర్ రియల్ ఎస్టేట్ సంస్థకు అనుబంధంగా ఉన్నట్లు చెబుతున్నారు.

# హైదరాబాద్‌కు ప్రతిష్ఠాత్మక అవార్డులు

- వరల్డ్ గ్రీన్‌సిటీ, లివింగ్ గ్రీన్ ఫర్ ఎకనామిక్ రికవరీ అండ్ ఇన్‌క్లూజివ్ గ్రోత్ అవార్డులు
- సిఎం కెసిఆర్, మంత్రి కెటిఆర్ హర్షం

**ప్రభాతవార్త ప్రధాన ప్రతినిధి, హైదరాబాద్, అక్టోబరు 14:** హైదరాబాద్ నగరానికి ప్రతిష్ఠాత్మక ఇంటర్నేషనల్ అసోసియేషన్ ఆఫ్ హార్టికల్చర్ ప్రొడ్యూసర్స్ (ఎఐపిహెచ్) అవార్డులు దక్కడం పట్ల ముఖ్యమంత్రి కల్వకుంట్ల చంద్రశేఖరరావు హర్షం వ్యక్తం చేశారు. అంతర్జాతీయ గ్రిన్ సిటీ అవార్డు-2022, లివింగ్ గ్రీన్ ఫర్ ఎకనామిక్ రికవరీ అండ్ ఇన్‌క్లూజీవ్ గ్రోత్ అవార్డులను హైదరాబాద్ గెలుచుకున్న సందర్భంగా మున్సిపల్ శాఖ మంత్రి కెట్టి రామారావు, ప్రత్యేక ప్రధాన కార్యదర్శి అరవింద్‌కుమార్, జిహెచ్‌ఎంసీ సిబ్బందిని ముఖ్యమంత్రి కల్వకుంట్ల చంద్రశేఖరరావు అభినందిచారు. ఈ అంతర్జాతీయ అవార్డులు తెలంగాణతో దేశ ప్రతిష్టను మరింతగా ఇనుమడింప జేసిందన్నారు. రాష్ట్ర ప్రభుత్వం పటిష్టంగా అమలు చేస్తున్న హరితహారం,పట్టణాభివృద్ధి కార్యక్రమాలు దేశానికి పచ్చదనపు ఫలాలు అందిస్తున్నాయనడానికి ఈ అంతర్జాతీయ అవార్డులే నిదర్శనమని తెలిపారు. ప్రపంచంలోని నగరాలతో పోటీ పడి,భారత దేశం నుంచి ఈ అంతర్జాతీయ అవార్డుకు ఎంపికైన ఏకైక నగరం హైదరాబాద్ కావడం గర్వించదగ్గ విషయన్నారు. రాష్ట్ర ప్రభుత్వం హరితహారం ద్వారా చేస్తున్న కృషి,అవలంభిస్తున్న పర్యావరణ సానుకూలత విధానాలు, అటు తెలంగాణనే కాకుండా భారత దేశాన్ని,ప్రపంచ పచ్చదనం వేదికపై సగర్వంగా నిలిచేలా చేసిందని, ఇది యావత్ ప్రపంచం గర్వించదగ్గ విషయమని సిఎం కెసిఆర్ అన్నారు. రాష్ట్రాన్ని మరింతగా ఆకుపచ్చ తెలంగాణగా మార్చుతూ హరిత భారతాన్ని రూపుదిద్దే దిశగా కృషిని కొనసాగించాలని సిఎం కెసిఆర్ ఈ సందర్భంగా తెలంగాణ ప్రజలకు,ప్రజా ప్రతినిధులకు,అధికారులకు సిఎం కెసిఆర్ పిలుపునిచ్చారు.

తెలంగాణ రాజధాని హైదరాబాద్ మహానగరానికి వరల్డ్ గ్రీన్‌సిటి అవార్డు లభించడంపై మంత్రి కెటిఆర్ హెచ్‌ఎండిఏపై ప్రశంసల వర్షం కురిపించి ప్రత్యేక అభినందనలు తెలిపారు. లివింగ్ గ్రీన్ కేటగిరి కింద... ఓఆర్ఆర్ చుట్టూ ఉన్న గ్రీనరీకి వరల్డ్ గ్రీన్ సిటీ అవార్డు లభించింది. ఇంటర్నేషనల్ అసోసియేషన్ ఆఫ్ హార్టికల్చర్ ప్రొడ్యూసర్స్ ఆధ్వర్యంలో దక్షిణ కొరియాలో ప్రజెంట్ చేశారు. భారత్ నుంచి ఈ పురస్కారం అందుకున్న ఒకే ఒక్క సిటీ మన హైదరాబాద్ కావడం గమనార్హమని కెటిఆర్ ట్వీట్ ద్వారా తెలిపారు.





# 'అనంత'లో రాహుల్

- భారత్‌జోడో యాత్రకు అనూహ్యస్పందన
- భారీ పోలీసు బందోబస్తు
- వేలసంఖ్యలో యాత్రలో పాల్గొన్న ప్రజలు

**అనంతపురం, అక్టోబరు 14 ప్రభాతవార్త బ్యూరో:** కన్యాకుమారి నుంచి కశ్మీర్ వరకు కాంగ్రెస్ అధినేత రాహుల్ గాంధీ చేపట్టిన భారత్ జోడో పాదయాత్ర శుక్రవారం ఆంధ్రప్రదేశ్ రాష్ట్రం అనంతపురం జిల్లా లో కొనసాగింది. భారీగా ఆంధ్ర, కర్ణాటక పోలీస్ వలయం మధ్య రాహుల్ పాదయాత్ర కొనసాగింది. వేలసంఖ్యలో కాంగ్రెస్ అభిమానులు, నాయకులు పాల్గొన్నారు. దారి పొడవునా రాహుల్‌కి ప్రజలు నీరా జనాలు పలికారు. పోలీస్ ఆంక్షల మధ్య సామాన్య ప్రజలు ఇక్కట్లకి గురయ్యారు. కర్ణాటక రాష్ట్రంలో సాగుతున్న యాత్ర 37వ రోజు కర్ణాటకలోని రాంపురం గ్రామంనుంచి శుక్రవారం ఉదయం 7గంటలకు ప్రారంభమైంది. 150ఏ జాతీయ రహదారిపై సాగిన పాదయాత్ర జాజరకల్లు, మడేనహళ్లి, లక్ష్మీపురం మీదుగా అనంతపు రం జిల్లా హీరేహాల్‌లో ఆంధ్రప్రదేశ్‌లోకి ప్రవే శించింది. సుమారు ఏడు కిలోమీటర్లు నడిచి వచ్చిన రాహుల్ గాంధీ హీరేహాళ్ వద్ద ఏర్పాటు చేసిన బసలో కొద్ది సేపు విశ్రాంతి తీసుకున్నారు. ఆంధ్ర, కర్ణాటక సరిహద్దులో పార్టీ అధినాయ కుడికి కాంగ్రెస్‌శ్రేణులు ఘనస్వాగతం పలికారు. పిసిసి అధ్యక్షులు సాకే శైలజానాథ్, మాజీ మం త్రి రఘువీరారెడ్డి, కాంగ్రెస్ అగ్రనేతలు కను మూరి బాపిరాజు, తులసిరెడ్డి వంటి సీనియర్లు రాహుల్‌కి ఎదురు వెళ్లి స్వాగతం పలికారు. అనంతరం జాతీయ రహదారి పక్కన బస చేసిన రాహుల్ గాంధీ పార్టీ నాయకులతో రాష్ట్ర రాజకీ యాలు, జాతీయ అంశాలపై చర్చించినట్లు ఆ పార్టీనేతలు చెబుతున్నారు. ఆంధ్రలో పార్టీ పరిస్థితి గురించి పార్టీపరంగా అనుసరించాల్సిన తీరుపై దిశ నిర్దేశం చేసినట్లు తెలిసింది, కాగ్రెస్ సీనియర్ నేతలు జయరాం రమేష్, జెడి శీలం, డికె శివకుమార్ సహా కాంగ్రెస్ సీనియర్ నేతలు రాహుల్‌గాంధీ సమావేశంలో పాల్గొన్నారు. తిరిగి శుక్రవారం సాయంత్రం 4:30 గంటలకు తన పాదయాత్రను ప్రారంభించారు.డి.హీరేహాళ్ నుం చిప్రారంభమైనయాత్ర ఓబులాపురం గ్రామం, ఓబులాపురం చెక్ పోస్టుమీదుగా బళ్లారికి చేరు కుంది.పాదయాత్రకు ఆంధ్రప్రదేశ్ కర్ణాటక నుంచి ముఖ్యనేతలు,కార్యకర్తలు తరలివచ్చారు. పెద్ద ఎత్తున తరలివచ్చిన కాంగ్రెస్ పార్టీ నేతలు, కార్య కర్తలు పోలీసుల ఆంక్షలతో అధినేతను కలుసు కోలేకపోవడంతో కొందరు నిరాశకు గురయ్యారు. జడ్‌ప్లస్ కేటగిరి భద్రతకలిగిన వివిఐపి కావడం తో పోలీసులు పటిష్టమైన బందోబస్తు నిర్వహిం చారు. అనంతపురం ఎస్పీ పక్కీరప్ప కాగినెల్లి స్వ యంగాయాత్ర భద్రతను పర్యవేక్షించారు. ఆంధ్ర ప్రదేశ్ నుంచి ఇద్దరు అడిషనల్ ఎస్పీ స్థాయి అధి కారులు, నలుగురు డిఎస్పీలు, సుమారు 600 మంది పోలీసుబందోబస్తులో పాల్గొన్నారు. కాగా భారత్‌జోడో యాత్ర అధికారికంగా ఆంధ్ర ప్రదేశ్ లోకి ఈనెల 17న ప్రవేశించనుంది. కర్నూలు జిల్లా ఆలూరు నియోజకవర్గంలోకి పాదయాత్ర ప్రవేశించిన అనంతరం ఐదు రోజులపాటు ఆంధ్ర ప్రదేశ్‌లో భారత్ జోడో యాత్ర సాగనుంది. ఆలూరు నుంచి ఆధోని, ఎమ్మిగనూరు, మంత్రా లయం మీదుగా తిరిగి కర్ణాటకలో రాయచూరుకు పాదయాత్ర వెళ్ల నుంది. ఆంధ్ర ప్రదేశ్‌లో అధి కారికంగా కొనసాగే పాదయాత్రలో కాంగ్రెస్ శ్రేణు లు పెద్ద ఎత్తున పాల్గొంటారని అధినేత రాహుల్ గాంధీ పాదయాత్రతో పార్టీకి తిరిగి వైభవం వస్తుందని పార్టీ నేతలు ఆశిస్తున్నారు.

# భగవద్గీత బోధనలతో సమసమాజాభివృద్ధి



## సంపూర్ణానందగిరి స్వామి

**శ్రీకాళహస్తి,అక్టోబర్ 14 ప్రభాతవార్త** భగవద్గీత బోధనలతో సమాజంలో శాంతి సౌఖ్యం, సమ సమాజాభివృద్ధి సాధ్యమౌతుందని శ్రీ శుకబ్రహ్మాశ్రమ పీఠాధిపతి, వేదాన్తచార్య, విద్యావారధి సంపూర్ణానందగిరి స్వామి అన్నారు. శుక్రవారం నుంచి శ్రీకాళహస్తీశ్వరాలయంలోని జీవనది స్వర్ణముఃః నది ఒడ్డున ఏర్పడిన శుకబ్రహ్మాశ్రమం సారథ్యంలో ప్రతినెల ధార్మిక కార్యక్రమాల్ని నిర్వహిస్తున్నారు.ఈ నెల శ్రీమదభగవద్గీత ప్రవచనాలను ఏర్పాటు చేసారు.ఈ నేపథ్యంలో శుక్రవారం నుంచి ఈ నెల 20 వరకు ప్రతి రోజూ సాయంత్రం 6 గంటల నుంచి రాత్రి 7.30గంటల వరకు దార్మిక ప్రవచనాలను ఏర్పాటు చేసారు. మూడునెలల పాటు రామాయణ సప్తాహలు నిర్వహించిన ఆశ్రమం ప్రస్తుతం శ్రీమద్భ గవద్గీతలోని 6వ అధ్యాయంలోని అంశాలపై ప్రవచనాలు ఏర్పాటు చేసారు. శ్రీకాళహస్తీశ్వ రాలయానికి అనుబంధంగా ఉన్న ముత్యాలమ్మ కళ్యాణ మండపంలో ప్రవచనాలను ఏర్పాటు చేసారు. ఈ సందర్భంగా వక్త సంపూర్ణానందగిరి మాట్లాడుతూ భగవద్గీత 6 అధ్యాయం మానవుని జీవితానికి మార్గదర్శి అన్నారు.మానవుడు సన్మార్గంలో నడిపేందుకు భగవద్గీత ఎంతో ఉపయోగపడుతుందన్నారు.ప్రకృతిలో అన్ని నాశనం అయ్యేవని చేసే వాడు చేయించేవాడు భగవంతుడని మానవజీవితం ఆశాశ్వతమని వివరించారు.ప్రతి ఒక్కరు తన జీవిత రహస్యాన్ని ఎరిగి సమాజంలో మెలగాలన్నారు.మానవుడు ఆచరించాల్సిన అంశాలను గురించి వివరించారు.

ధ్యానయోగం జీవుని దేవుని వైపు మళ్ళిస్తుంది: భగవద్గీతలోని ఆరవ అధ్యాయంలో జీవుడు దేవుని ఫలాపేక్ష లేకుండా ధ్యానించి ముక్తి పొందుటకు అవసరమైన సాధనను వివరించారు.మనస్సు ను భగవంతుని వైపు ఎలా లగ్నం చేయాలి? ధ్యానం చేసే విధానంను గురించి సంపూర్ణానందగిరి స్వామి సోదాహరణంగా వివరించారు.లాభాపేక్ష లేకుండా ఎలా ధ్యానించాలి? భగవంతుని వైపు లగ్నం చేయటానికి శ్రీకృష్ణుడు అర్జునునికి ఎంతో చక్కగా వివరించారన్నారు. ధ్యానంతో దేవుని సాక్షాత్కారం చేసుకోవచ్చునని వివరించారు.గతంలో ఎందరో యోగులు ధ్యానంతో దేవుని సన్నిధానాన్ని చేరుకున్నారని మనుషులు ధ్యాన బలంతో మహనీయులయ్యారని కాబట్టి ప్రతి ఒక్కరు ప్రతిఫలాపేక్ష ఆశించక పూజించాలని సూచించారు. ఇలాంటి కార్యక్రమాలతో సమాజాన్ని చైతన్య పరచుటకు ఉపయోగపడతాయని ఆశించి నిర్వహిస్తున్నామన్నారు.

## రాజమండ్రి బ్రిడ్జి తాత్కాలికంగా మూసివేత

- రోడ్ కం రైల్వే వంతెనకు అత్యవసర మరమ్మతులు!
- రహదారుల శాఖ, రైల్వే శాఖల ఆధ్వర్యంలో పనులు

**రాజమహేంద్రవరం, అక్టోబర్ 14, ప్రభాతవార్త బ్యూరో:** జిల్లాలోని గోదావరి నది అందాలను తిలకించేందుకు ప్రధాన రహదారి మార్గం రోడ్ కం రైల్వే వంతెన. అయితే ఈ వంతెన మరమ్మతులతో స్టాఫ్ గేర్ పడింది. ఈ రైల్వే బ్రిడ్జ అత్యవసర మరమ్మతుల నిమిత్తం నేటి నుంచి వారం రోజుల పాటు మూసి వెయ్యడం జరుగుతుందని తూర్పుగోదావరి జిల్లా కలెక్టర్ కె.మాధవీలత వివరించారు. శుక్రవారం స్థానిక ఎంపి మార్గాని భరత్‌రామ్ ఎస్టేట్‌లో నిర వ్వహించిన కార్యక్రమంలో జిల్లా కలెక్టర్ హాజరయ్యారు. అనంతరం పాత్రికేయులతో సంభాషించారు. జిల్లా కలెక్టర్ డాక్టర్ కె.మాధవీలత మాట్లాడుతూ గోదావరి రోడ్ కం రైల్వే వంతెన అత్యవసర మరమ్మతుల కోసం గత నెలలో రాష్ట్ర ప్రభుత్వానికి నివేదిక అందించడం జరిగిందని వివరించారు.

ఇటీవల కురిసిన భారీ వర్షాల వల్ల రోడ్ కం రైల్వే వంతెనపై నీరు నిలిచిపోవడం, తదితర కారణాల వల్ల కొన్ని చోట్ల రెయిలింగ్స్ పడిపోయి ఉన్నాయని తెలిపారు. రోడ్ కం రైల్వే బ్రిడ్జిపై ప్రయాణించే ప్రయాణికులు తరచుగా ఆగి సెల్ఫీలు తీసుకోవడం జరుగుతుందన్నారు. ఈ వంతెనపై ఉన్న నడక దారీ కూడా దెబ్బతినడంతో ప్రస్తుతం తాత్కాలికంగా రెయిలింగ్ మరమ్మతులు చేపట్టేందుకు బ్రిడ్జిపై వాహన రాకపోకలు నిషేధించామన్నారు. పూర్తి స్థాయిలో మరమ్మతులు చేపట్టేందుకు ఇప్పటికే రైల్వే శాఖ ప్రభుత్వానికి ప్రతిపాదనలు కూడా పంపిందన్నారు. ఈ మేరకు స్థానిక ఎంపి మార్గాని భరత్‌రామ్‌తో పాటు రోడ్ కం రైల్వే వంతెన పూర్తి స్థాయి మరమ్మతుల కోసం ప్రభుత్వంతో సంప్రదిస్తున్నామని కలెక్టర్ తెలిపారు. ప్రజలు సహకరించి మరమ్మతులు పూర్తి అయ్యే వరకూ పోలీసు అధికారులు సూచించే ప్రత్యామ్నయ మార్గాల్లో ప్రయాణికులంతా ప్రయాణించాలని కోరారు.

# బూర నర్సయ్య గౌడ్ బిజెపిలోకి!

>> ఆయన ఆశించారు.అయితే పార్టీ అధిష్ఠానం టిక్కెట్‌ను మాజీ ఎమ్మెల్యే కూసుకుంట్ల ప్రభాకర్‌రెడ్డి ఇచ్చింది. ఈ పరిణామంతో అసంతృప్తి వ్యక్తం చేసిన నర్సయ్యగౌడ్‌ను ప్రగతి భవన్‌కు పిలిపించిన సిఎం కెసిఆర్ ఆయనను బుజ్జగించారు. ఈ క్రమంలో గురువారం కూసుకుంట్ల నామినేషన్ దాఖలు కార్యక్రమానికి కూడా నర్సయ్యగౌడ్ హాజరయ్యారు. కానీ ఇంకా ఆయన అసంతృప్తితో ఉన్నారు. ఈ క్రమంలో నర్సయ్యగౌడ్ గురువారం రాత్రి ఢిల్లీకి వెళ్లారు. శుక్రవారం బిజెపి తెలంగాణ అధ్యక్షులు బండి సంజయ్‌తో కలిసి తరుణ్‌చుగ్‌తో భేటి అయ్యారు. బిజెపిలోకి నర్సయ్యగౌడ్ ఎంట్రీకి తరుణ్‌చుగ్ గ్రీన్ సిగ్నల్ ఇవ్వగా బిజెపి జాతీయ అధ్యక్షులు జెపి నడ్డాకు కూడా చేరవేసినట్లు సమాచారం. మొత్తంగా నర్సయ్యగౌడ్ అమిత్‌షాతో భేటి కావడంతో పాటు బిజెపిలో చేరతారన్న వార్తలు వినిపిస్తున్నాయి.

టిఆర్ఎస్ నేత, భువనగిరి మాజీ ఎంపీ బూర నర్సయ్యగౌడ్ బిజెపిలో చేరనున్నట్లు జరుగుతున్న ప్రచారంపై బిజెపి రాష్ట్ర వ్యవహారాల ఇన్‌చార్జ్ తరుణ్‌చుగ్ స్పందించారు. నర్సయ్యగౌడ్ పార్టీలో చేరతారన్న విషయంపై తనకు ఎలాంటి సమాచారం లేదని చెప్పారు.

ఇప్పటి వరకు తనను కలవలేదని చెప్పిన ఆయన రాజకీయ క్షేత్రంలో ఏమైనా జరగొచ్చని వ్యాఖ్యానించారు. బిజెపి జాతీయ పార్టీ అని గుర్తు చేసిన తరుణ్‌చుగ్,ఎవరు ఎప్పుడైనా పార్టీలో చేరవచ్చని వ్యాఖ్యానించారు. పార్టీ జాతీయ అధ్యక్షుడు జేపీ నడ్డాతో సమావేశం అనంతరం తరుణ్‌చుగ్ మీడియాతో మాట్లాడారు. హిమాచల్‌ప్రదేశ్ ఎన్నికల వ్యవహారంపై నడ్డాతో చర్చించామని తెలిపారు.

బూర నర్సయ్యగౌడ్ తెలంగాణ ఉద్యమంలో కీలక పాత్ర పోషించారు. 2013లో ఆయన టిఆర్ఎస్ పార్టీలో చేరారు. 2014 లోక్‌సభ ఎన్నికలో భువనగిరి ఎంపీగా పోటీ చేసి గెలుపొందారు. 2019లో మళ్లీ పోటీ చేయగా, కోమటిరెడ్డి వెంకట్‌రెడ్డి (కాంగ్రెస్) చేతిలో ఓడిపోయారు. మునుగోడు ఉపఎన్నిక నేపథ్యంలో ఎమ్మెల్యే టికెట్ ఆశించారు. కానీ,టిఆర్ఎస్ అధిష్ఠానం కూసుకుంట్ల ప్రభాకర్‌రెడ్డినే అభ్యర్థిగా ఖరారు చేసింది. దీంతో అప్పటి నుంచి ఆయన అసంతృప్తితో ఉన్నట్లు తెలుస్తోంది.

**కొండా విశ్వేశ్వర్‌రెడ్డి ట్వీట్**

తెలంగాణలో అధికార పార్టీ టిఆర్ఎస్‌కు వీడ్కోలు పలికి బిజెపిలో చేరే దిశగా సాగుతున్న భువనగిరి మాజీ ఎంపీ నర్సయ్యగౌడ్‌పై... ఇటీవలే బిజెపిలో చేరిన చేవెళ్ల మాజీ ఎంపీ కొండా విశ్వేశ్వర్‌రెడ్డి శుక్రవారం ట్విట్టర్ వేదికగా ఓ ఆసక్తికర ట్వీట్‌ను పోస్ట్ చేశారు. ఈ ట్వీట్‌లో బూర నర్సయ్యగౌడ్ గుణగణాలను కీర్తిస్తూ విశ్వేశ్వర్‌రెడ్డి ఆసక్తికర అంశాలను ప్రస్తావించారు. డాక్టర్ బూర నర్సయ్య గౌడ్ ఎవరు? అంటూ ట్వీట్‌ను మొదలుపెట్టిన విశ్వేశ్వర్‌రెడ్డి... ఉన్నత విద్యావంతుడని, సీనియర్ గ్యాస్ట్రోఎంటరాలజిస్ట్ అని కొనియాడారు.

## గాడ్‌ఫాదర్ విజయం మరిన్ని వైవిధ్యమైన పాత్రలు చేయాలనే ఉత్సాహాన్ని ఇచ్చింది: మెగాస్టార్ చిరంజీవి



మెగాస్టార్ చిరంజీవి నటించిన ఆల్ టైమ్ బిగ్గెస్ట్ యాక్షన్ ఎంటర్‌టైనర్ గాడ్ ఫాదర్. బాలీవుడ్ సూపర్ స్టార్ సల్మాన్ ఖాన్ ఈ చిత్రంతో టాలీవుడ్‌కి పరిచయమయ్యారు. స్టైలిష్ ఫిల్మ్ మేకర్ మోహన్ రాజా దర్శకత్వం వహించారు. మ్యూజికల్ సెన్సేషన్ తమన్ సంగీతం అందించారు. కొణిదెల సురేఖ సమర్పణలో కొణిదెల ప్రొడక్షన్స్, సూపర్ గుడ్ ఫిలింస్ బ్యానర్‌లపై బి చౌదరి, ఎన్‌వి ప్రసాద్ ఈ చిత్రాన్ని గ్రాండ్‌గా నిర్మించారు. అక్టోబరు 5న దసరా కానుకగా ప్రపంచవ్యాప్తంగా గ్రాండ్‌గా విడుదలైన ఫాదర్ బ్లాక్ బస్టర్ విజయాన్ని అందుకొని సక్సెస్ ఫుల్‌గా రన్ అవుతున్న నేపథ్యంలో మెగాస్టార్ చిరంజీవి 'గాడ్ ఫాదర్' గ్రాండ్ సక్సెస్‌ని విలేకరుల సమావేశంలో పంచుకున్నారు.

**మీ జీవితంలో చాలా విజయాలని, బ్లాక్ బస్టర్స్‌ని చూశారు. గాడ్ ఫాదర్ విజయం ఎంత ప్రత్యేకమైనది?**

సినిమాని సమిష్టి కృషి అని నమ్ముతాను. ఒక విజయం వెనక సమిష్టి కృషి వుంటుంది. అందుకే ఒక విజయం కేవలం నాదీ అని అనుకోను. ఏప్రిల్‌లో వచ్చిన గత చిత్రం నిరాశపరిచింది. దానికి చేయాల్సిన ధర్మం చేశాను. దానిని చెప్పుకుంటే చిన్నదైపోతుంది. చాలా పెద్ద మొత్తం నాది కాదని వదిలేశాను. రామ్ చరణ్ కూడా వదిలేశాడు. నేను వదులుకున్నది బయ్యర్లని కాపాడుతుందనే సంతృప్తి నన్ను ఫ్లాఫ్‌కి కుంగిపోయేలా చేయలేదు. గాడ్ ఫాదర్ విజయం కూడా కేవలం నాదీ అని అనుకోను. గాడ్ ఫాదర్ విజయం సమిష్టి కృషి. లూసిఫర్‌ని చూసినప్పుడు అలాంటి పాత్రలు చేసి యాక్సప్టెన్సీ తెచ్చుకోగలిగితే మరిన్ని వైవిధ్యమైన కథలు, పాత్రలు చేసే అవకాశం ఉంటుందనే ఆలోచన ఉండేది. చరణ్ బాబు ఒక రోజు లూసిఫర్ ప్రస్తావన తీసుకొచ్చారు. దర్శకుడు సుకుమార్ చిన్న చిన్న మార్పులు చేస్తే లూసిఫర్ నాకు పర్ఫెక్ట్‌గా సెట్ అవుతుందని చెప్పారట. చరణ్ బాబు ఇలా చెప్పిన తర్వాత మరోసారి లూసిఫర్ చేశాను. సుకుమార్ ఐడియా ఇచ్చారు కానీ తర్వాత అందుబాటులో ఉండలేదు. తర్వాత ఒకరిద్దరు దర్శకులతో చర్చలు జరిపాం. ఒక రోజు చరణ్ బాబు దర్శకుడు మోహన్ రాజా పేరు చెప్పారు. తని వరువన్‌ని అద్భుతంగా తీసిన దర్శకుడు మోహన్ రాజా. లూసిఫర్ రీమేక్ మోహన్ రాజా న్యాయం చేస్తాడనే సంపూర్ణ నమ్మకం కలిగింది.

**గాడ్ ఫాదర్ చూసి ఇండస్ట్రీ నుంచి మీ మిత్రులు ఎలా స్పందించారు?**

నాగార్జున, వెంకటేష్...ఇలా దాదాపు అందరూ కాల్ చేసి మాట్లాడారు.

**సాంగ్స్, డ్యాన్స్‌లు లేవు కదా అభిమానుల నుంచి ఎలాంటి స్పందన ఉంది?**

పవర్ ఫుల్ సబ్జెక్ట్ ఇది. ఇలాంటి సబ్జెక్ట్‌లు చేస్తే బాగుంటుందనే మాటే తప్ప సాంగ్స్, డ్యాన్స్‌లు లేవని ఎక్కడా నెగిటివ్ ఫీడ్ బ్యాక్ రాలేదు. లూసిఫర్‌తో పోల్చుకుంటే గాడ్ ఫాదర్‌లో చాలా

**మార్పులు చేశారు? ఇలా మార్పులు చేసినప్పుడు ఒరిజినల్ దెబ్బ తింటుందనే భయం కలగలేదా?**

ఎలాంటి మార్పులు చేస్తే ఫ్రెష్‌గా ఆసక్తికరంగా ఉంటుందనే ఆలోచనతో పనిచేశాం.

**సత్యదేవ్, పూరి జగన్నాథ్, సర్వదమన్ బెనర్జీ పాత్రలు మీ ఎంపికేనా?**

సర్వదమన్, బెనర్జీ ఇందులో సిఎం పాత్ర ఆయన అయితే బావుటుందని అనుకున్నాం.అయితే తను చాలా కాలంగా నటకు దూరంగా ఉన్నారు. మా కోరిక మేరకు నటించడానికి ఒప్పుకున్నారు.

**మార్పులు విషయానికి వస్తే ఠాగూర్‌లో పాటలు డ్యాన్సులు పెట్టారు. కానీ లూసిఫర్‌లో ఆ హంగులు లేకుండా తీశారు కదా?**

ప్రేక్షకుల అభిరుచి కాలానికి తగ్గట్టు మారుతోంది. బలమైన కథనం ఉంటే పాటలు, ఫైట్లు లేకపోయిన దానికి అద్భుతంగా ఎంజాయ్ చేస్తున్నారు.

**సైరా మీ డ్రీమ్ కదా..అలాంటి పాత్రలు ఇంకేమైనా చేయాలనీ ఉందా?**

మైత్రీ మూవీ మేకర్స్, బాబీ దర్శకత్వంలో రాబోతున్న 154లో నా నుంచి కోరుకునే పూర్తిస్థాయి కమర్షియల్ ఎలిమెంట్స్ ఉండే చిత్రంగా ఆకట్టుకుంటుంది.

**ఇండస్ట్రీలో మెగాస్టార్‌గా ఉన్నారు. వరుసగా సినిమాలుచేస్తున్నారు. ఇండస్ట్రీ పెద్దగా ఉన్నారు. సేవా కార్యక్రమాలు చేస్తున్నారు. ఇన్ని బాధ్యతలు ఎలా నిర్వహిస్తున్నారు?**

ప్రేక్షకులు, ఇండస్ట్రీ నన్ను ఎంతగానో ఆదరించింది. వారు ఇచ్చిన ప్రేమ, అభిమానంతోనే ఈ స్థాయిలో ఉన్నాను. వారి పట్ల ఎప్పుడూ కృతజ్ఞతతోనే ఉంటాను.

**యువ దర్శకులతో పనిచేయడం ఎలా ఉంది?**

ఇప్పుడున్న యువ దర్శకులకు అన్ లిమిటెడ్ సమాచారం ఉంది. **కొత్త విషయాలని చాలా చక్కగా అపరిమితంగా నేర్చుకుంటున్నారు.**

**మీరు పవన్ కల్యాణ్ కలిసి నటించే అవకాశం ఉందా?**

మా తమ్ముడితో చేయాలనే సరదా నాకు ఉంటుంది. అన్నయ్యతో చేయాలని తనకీ ఉంటుంది. అన్నీ కుదిరిన రోజున కలిసి సినిమా చేయాలని నాకు చాలా ఉత్సాహంగా ఉంది.

**ఈ మధ్య దర్శకులు సెట్స్‌లో డైలాగులు రాస్తున్నారని అన్నారు కదా? ఇది చాలా వైరల్ అయ్యింది..దాని గురించి?**

ఈ మధ్య అనలేదండీ..నేను జనరల్‌గా ఆ మాట అన్నాను. కానీ దానిని వేరేలా ఆపాదించుకున్నారు.

**సల్మాన్ ఖాన్ గారు గాడ్ ఫాదర్ చేశారు కదా మీకూ వేరే పరిశ్రమ నుంచి అవకాశం వస్తే చేస్తారా?**

తప్పకుండా చేస్తాను. అందరూ చేయాలని కోరుతాను. ఎలాంటి భాషా, ప్రాంతీయ బేధాలు లేకుండా ఇండియన్ సినిమా అనే పేరు రావాలని నా కోరిక.

**చాలా విషయంలో తగ్గితే తప్పేంటనే విధానం ముందుకు వెళ్తారు కదా...కానీ అభిమానులకు మీరు తగ్గడం ఏమిటనే అభిప్రాయం ఉంటుంది..దీనిని ఎలా చూస్తారు?**

ఇక్కడ తగ్గడం అని కాదు..సంయమనం పాటించడం. నిజాలు నిలకడగా తెలుస్తుందనే మాటని నమ్మేవాడని నేను.

## 'క్రేజీ ఫెలో'లో మంచి మ్యాజిక్ ఉంది ఆడియన్స్‌కి కచ్చితంగా నచ్చుతుంది

### ఆది సాయికుమార్



మంచి స్క్రిప్ట్‌లు ఎంపిక చేసుకుంటూ, విభిన్నమైన సినిమాలు రూపొందించే నిర్మాత కె.కె. రాధా మోహన్. యంగ్ అండ్ టాలెంటెడ్ హీరో ఆది సాయికుమార్ కథానాయకుడిగా శ్రీ సత్య సాయి ఆర్ట్స్ లో ఫణి కృష్ణసిరికి

**క్రేజీ ఫెలో ఎలా ఉండబోతుంది?**

చాలా మంది ఎంటర్‌టైనర్. సినిమా పట్ల అందరం చాలా ఎక్సయిటింగ్‌గా ఉన్నాం. దర్శకుడు ఫణి చాలా మంది కథరాసుకున్నాడు. చాలా నీట్‌గా ప్రజంట్ చేశాడు. కామెడీ ఆర్గానిక్‌గా ఉంటుంది.

**మీ పాత్ర ఎలా ఉండబోతుంది?**

ఇందులో నా పాత్ర చాలా క్రేజీగా ఉంటుంది. తొందరపాటు క్యారెక్టర్. చెప్పింది పూర్తిగా వినకుండా కష్టాలు కొని తెచ్చుకునే క్యారెక్టర్.

**ఇందులో చాలా ఫ్రెష్ లుక్‌తో కనిపిస్తున్నారు కదా?**

దీనికి కారణం దర్శకుడే. ఒక చేంజ్ ఓవర్ కావాలని అడిగారు. ప్రేమ కావాలి సినిమాకి రామ్ అనే హెయిర్ స్టయిలీస్ట్ చేశారు.

**మీ పర్సనల్‌గా ఏ జోనర్ ఇష్టం?**

నాకు ఎంటర్‌టైనర్ ఇష్టం. ప్రేమ కావాలి, లవ్లీ సినిమాలు అలా విజయం సాధించినవే.

లవ్లీ, ప్రేమ కావాలి తర్వాత మీకు నచ్చిన సినిమాలు? ఆపరేషన్ గోల్డ్‌ఫిష్‌కి చాలా మంచి పేరు వచ్చింది. 'నెక్స్ నువ్వే' సినిమాకు కూడా మంచి రెస్పాన్స్ వచ్చింది.

**మీ కెరీర్ విషయంలో నాన్నగారి జోక్యం ఎలా ఉంటుంది?**

కొన్ని కథలు నాన్న వింటారు. కొన్ని నేను విని తొందరపాటు నిర్ణయాలు తీసుకుంటాను (నవ్వుతూ) ముందు చక్కగా వినమని చెబుతారు.

**హీరోయిన్స్ గురించి?**

ఇద్దరు హీరోయిన్స్ అద్భుతంగా చేశారు. దిగంగన సూర్యవంశికి మంచి పేరు వస్తుంది.

**కామెడీ చేయడంలో సవాల్ ఉంటుందా?**

ఈ సినిమా కామెడీ విషయంలో దర్శకుడు చాలా పర్టిక్యులర్. టైమింగ్ విషయంలో చాలా కచ్చితంగా ఉంటారు.కామెడీ చాలా సహజంగా చేశాం.

**మ్యూజిక్ డైరెక్టర్ గురించి?**

ఆర్ఆర్ ధ్రువన్ మంచి మ్యూజిక్ ఇచ్చాడు. పాటలన్నీ బావుంటాయి.

**ప్రేక్షకులకు క్రేజీఫెలో ఎలాంటి ఇంపాక్ట్‌ని ఇస్తుంది?**

మంచి ఎంటర్‌టైనర్ చూశామని ఫీలింగ్ ఇస్తుంది.తప్పకుండా ప్రేక్షకులకునచ్చుతుందనే నమ్మకం ఉంది.

**క్రేజీఫెలో మీ కెరీర్‌కి ఎంత ముఖ్యం?**

చాలా రోజుల తర్వాత మంచి చేంజ్ ఓవర్ వచ్చింది. లుక్ బాగుంది. పాటలు, డైలాగులు, కాస్టింగ్, గుడ్‌వైబ్‌తో ప్రేక్షకుల ముందుకు వెళుతుంది. సినిమాకి మంచి విజయం వస్తుందనే ఆశిస్తున్నాను.

**కొత్తగా చేయబోతున్న సినిమాలు?**

టాప్ గేర్ అనే థ్రిల్లర్, మరో క్రైమ్ థ్రిల్లర్ చేస్తున్నా. ఇంకొన్ని కథలు చర్చల్లో ఉన్నాయి. అలాగే 'పులి మేక' అనే వెబ్ సిరిస్‌కూడా చేస్తున్నా.



## డిఫరెంట్ కంటెంట్‌తో వస్తున్న 'నీతో'

పృధ్వీ క్రియేషన్స్, మిలియన్ డ్రీమ్స్ క్రియేషన్స్ బ్యానర్లపై అభిరామ్ వర్మ, సాత్వికా రాజ్ హీరో హీరోయిన్లుగా బాలు శర్మ దర్శకత్వంలో ఎవిఆర్ స్వామి, కీర్తన, స్నేహాల్ జంజాల సంయుక్తంగా కలిసి యూత్ ఆడియన్స్ మెచ్చే డిఫరెంట్ కంటెంట్‌తో నిర్మించిన చిత్రం 'నీతో'. ఈ చిత్రం ఈ నెల 14న ప్రేక్షకుల ముందుకు వస్తున్న సందర్భంగా.. గెస్ట్‌గా వచ్చిన నిర్మాత రాజ్ కందుకూరి మాట్లాడుతూ, బాలు శర్మ నేను చేసిన పెళ్లి చూపులు సినిమాకు వర్క్ చేశాడు. అప్పటి నుంచి పరిచయం. తను రాసుకునే కథలు బాగుంటాయి. తరుణ్ భాస్కర్ దగ్గర వర్క్ చేయడంతో ఆ ఫ్లవర్ తనలో ఉంటుందన్నారు.

గెస్ట్‌గా వచ్చిన హీరో శివ కందుకూరి మాట్లాడుతూ, నీతో మూవీ సింపుల్‌గా చాలా బాగా తీశారు. అభిరామ్ నాకు చాలా కాలంగా తెలుసు. తను మంచి యాక్టర్ అన్నారు.

గెస్ట్‌గా వచ్చిన నటుడు శివ మాట్లాడుతూ, ఈ చిత్ర నిర్మాతలు డిఫరెంట్ కాన్సెప్ట్ కథలు సినిమాలు తీస్తారు. టీజర్, ట్రైలర్ చాలా బాగున్నాయి అన్నారు.

చిత్ర నిర్మాత స్నేహాల్ మాట్లాడుతూ,ఇదొక ఫ్రెష్ లవ్ స్టోరీ. ఆనంద్ లాంటి మంచి లవ్ స్టోరీని దర్శకుడు చాలా బాగా తెరకెక్కించాడు అన్నారు.

మరో నిర్మాత ఎవిఆర్ స్వామి మాట్లాడుతూ, డిఫరెంట్ కంటెంట్‌తో వస్తున్న ఈ సినిమాకు నటీ నటులు, టెక్నిషియన్స్ అందరూ డెడికేటెడ్‌గా వర్క్‌తో సినిమా బాగా వచ్చిం దన్నారు.

చిత్ర దర్శకుడు బాలు శర్మ మాట్లాడుతూ, నేను చెప్పిన కథను నమ్మి సినిమా చేయడానికి ముందుకు వచ్చిన నిర్మాతలకు ధన్యవాదాలు. యూత్ ఆడియన్స్ మెచ్చే డిఫరెంట్ కంటెంట్‌తో వస్తున్న ఈ సినిమా నుంచి రిలీజ్ చేసిన ట్రైలర్ యూత్‌కి బాగా కనెక్ట్ అయ్యాయి అన్నారు.

చిత్ర హీరో అభిరామ్ వర్మ మాట్లాడుతూ ఇంతకుముందు నేను చేసిన సినిమాల ద్వారా లవ్ స్టోరీలకు పనికిరాడు అనడంతో మంచి లవ్ స్టోరీ తియ్యాలనే కసి పెరిగింది. దాంతో ఇప్పుడు వస్తున్న సినిమాలకు భిన్నంగా ఉండే మంచి లవ్ సబ్జెక్టును దర్శకుడు బాలుశర్మగారు చెప్పడంతో కచ్చితంగా ఈసినిమా చేయాలనుకున్నాను అన్నారు.

చిత్ర హీరోయిన్ సాత్వికా రాజ్ మాట్లాడుతూ, చాలా లవ్‌స్టోరీలు ఉన్నాయి, కానీ ఇప్పుడు ఒక ఫ్రెష్ అండ్ న్యూ లవ్ స్టోరీ రావాలంటే కష్టం, అయితే ఈ కథను విన్నప్పుడు నాకు చాలా బాగా నచ్చింది. అందుకే చాలా ఎంజాయ్ చేస్తూ సినిమా చేశాము అన్నారు.

పివిఆర్‌ఉదయ్ మాట్లాడుతూ, ఫ్యామిలీతో కలిసి చూసే విధంగా దర్శక, నిర్మాతలు నీతో సినిమాను చాలా బాగా తీశారు అన్నారు.

ఇంకా ఈ కార్యక్రమంలో పాల్గొన్న వారందరూ ఈ నెల 14న ప్రేక్షకుల ముందుకు వస్తున్న ఈ సినిమా బిగ్ హిట్ అవ్వాలి అన్నారు.

**నటీ నటులు:** అభిరామ్ వర్మ, సాత్విక రాజ్, రవివర్మ, నేహా కృష్ణ, కావ్య రామన్, అపూర్వ శ్రీనివాసన్, మోహిత్ బైద్, పవిత్రా లోకేష్, పద్మజా ఎల్, గురురాజ్ మానేపల్లి, సంజయ్ రాయచూర, లేట్. టిఎన్ఆర్, స్నేహాల్ జంగాల, ఎవిఆర్ స్వామి, సిఎస్ ప్రకాష్, సందీప్ విజయవర్ధన్, కృష్ణ మోహన్, రాజీవ్ కనకాల తదితరులు.

**సాంకేతిక నిపుణులు బ్యానర్:** పృధ్వి క్రియేషన్స్, మిలియన్ డ్రీమ్స్‌క్రి, నిర్మాత: ఎవిఆర్ స్వామి, కీర్తన, స్నేహాల్, కథ, స్క్రీన్ ప్లే, దర్శకత్వం: బాలు శర్మ, సంగీతం: వివేక్ సాగర్, సినిమాటోగ్రఫీ: సుందర్ రామ్ కృష్ణన్, ఎడిటింగ్: మార్తాండ్ కె వెంకటేశ్, కాస్ట్యూమ్ డిజైన్: సంజన శ్రీనివాస్, బ్యాక్‌గ్రౌండ్ స్కోర్: స్మరన్, సాహిత్యం: కిట్టు విస్సాప్రగడ, వరుణ్ వంశీ, బి, శ్రీనివాస మౌళి.

## 'బాయ్‌ఫ్రెండ్ ఫర్ హైర్'

### అవుట్ అండ్ ఫన్‌ఫుల్ మూవీ: హీరో విశ్వంత్



విశ్వంత్ దుడ్డుంపూడి, మాళవిక సతీషన్ ప్రధాన పాత్రలలో సంతోష్ కంభంపాటి దర్శకత్వంలో తెరకెక్కిన రోమ్-కామ్ 'బాయ్‌ఫ్రెండ్ ఫర్ హైర్'. స్వప్తిక సినిమా, ఫ్రైమ్ షో ఎంటర్‌టైన్‌మెంట్స్ పతాకాలపై వేణు మాధవ్ పెద్ది, కె నిరంజన్ రెడ్డి సంయుక్తంగా ఈ చిత్రాన్ని నిర్మిస్తున్నారు. ఈ నెల 14న చిత్రం విడుదల కానున్న నేపథ్యంలో విశ్వంత్ హీరో విలే.

**బాయ్‌ఫ్రెండ్ ఫర్ హైర్ లో కోర్ ఎమోషన్ ఏమిటీ?**

బాయ్‌ఫ్రెండ్ ఫర్ హైర్‌లో మంచి ప్రేమ కథ ఉంటుంది. ఇందులో బాయ్‌ఫ్రెండ్ ఫర్ హైర్ కాన్సెప్ట్‌ని చాలా ఇంట్రస్టింగ్ చూపిస్తున్నాం. చాలా ఫన్ ఉంటుంది.

**మీరు లవర్ బాయ్ పాత్రలు చేస్తారు ఇందులో ప్లే బాయ్ లా కనిపిస్తున్నారు?**

మొదటిసారి నా కంఫర్ట్ జోన్‌ని దాటి ఈ సినిమా చేస్తున్నా. అయితే పూర్తి ప్లే బాయ్‌లా ఇందులో నా పాత్ర ఉండదు. దీన్ని చాలా మంచి బోల్డ్ ఫిల్మ్ అనుకుంటారు. కానీ ఇందులో మోడరన్ కంటెంట్ ఉంటుంది.

**ఇందులో మీ పాత్రని మీ నిజ జీవితానికి దగ్గరగా ఉంటుందా?**

నా నిజ జీవితానికి దగ్గరగానే ఉంటుంది. నాకు కాస్త సిగ్గు, మొహమాటం ఎక్కువే.

**బాయ్‌ఫ్రెండ్ ఫర్ హైర్‌ని మీరు ఎంత వరకూ సపోర్ట్ చేస్తారు?**

బాయ్‌ఫ్రెండ్ ఫర్ హైర్ ఎమోషనల్ సపోర్ట్ యాప్. ఈ సినిమాలో నేను చేసింది కూడా ఒక ఎమోషనల్ సపోర్ట్‌గానే ఉంటుంది.

**ఈ సినిమాకి స్ఫూర్తి ఉందా?**

ఒక ఫన్ మూవీ చేయాలనే ఉద్దేశంతో చేసిన సినిమా ఇది.

**మీ పాత్రలని ఎలా ఎంచుకుంటారు?**

నేను కథలని నమ్ముతాను, మన కంటే సినిమా గొప్పది. ఒక సినిమా చేసిన తర్వాత అందులో మనం కాదు మన పాత్ర గుర్తుండాలి.

**హీరోయిన్ మాళవిక గురించి?**

చాలా వండర్‌ఫుల్‌గా చేసింది. తను కొత్తగా వచ్చినప్పటికీ అన్ని విషయాలు చాలా తొందరగా నేర్చుకుంది.

**కొత్తగా చేయబోతున్న చిత్రాలు?**

రామ్ చరణ్- శంకర్ గారి సినిమా చేస్తున్నా. కథ అనే సినిమా విడుదలకు రెడీగా ఉంది. నమో అనే ఎంటర్‌టైనర్ వస్తోంది. ఇది చాలా కొత్తగా ఉంటుంది. అలాగే కాదల్ అనే సినిమా.

**భవిష్యత్‌లో ఎలాంటి సినిమా చేయాలని అనుకుంటున్నారు?**

హారర్ తప్ప మిగతా జోనర్ సినిమాలన్నీ చేస్తా. గౌరవప్రదమైన సినిమాలు చేయాలనే ఉంటుంది.

**హైర్ కాకుండా ఇందులో ఇంకెలాంటి ఎలిమెంట్స్ ఉంటాయి?**

పెళ్లి గురించి కూడా ఇందులో ప్రస్తావన ఉంది. పెద్దలు కుదిర్చిన పెళ్లిలో కూడా ఇద్దరి మధ్య ఎలాంటి అండర్ స్టాండింగ్ ఉంటాలనేది ఇందులో చూపించాం.




## వైవిధ్యంగా ఉండి సినిమా మీద ఇంట్రెస్ట్ క్రియేట్ చేస్తున్న 'అరి'



అనసూయ భరద్వాజ్, సాయి కుమార్, సుమన్, ఆమని, శ్రీకాంత్ అయ్యంగార్, వైవా హర్ష, శ్రీనివాస రెడ్డి, చమ్మక్ చంద్ర తదితరులు ప్రధాన పాత్రల్లో నటిస్తున్న సినిమా అరి. మై నేమ్ ఈజ్ నో బడీ అనేది ఉప శీర్షిక. ఈ సినిమాకు పెట్టుకున్న బ్యాడ్ ఈజ్ న్యూ గుడ్ అనే క్యాప్షన్ ఇంట్రెస్ట్ క్రియేట్ చేసేలా ఉంది. ఈ చిత్రాన్ని ఆర్వీ రెడ్డి సమర్పణలో అర్వీ సినిమాస్ పతాకంపై శ్రీనివాస్ రామిరెడ్డి, శేషు మారం రెడ్డి నిర్మిస్తున్నారు. పేపర్ బాయ్ సినిమా ద్వారా ప్రతిభ గల దర్శకుడిగా పేరు తెచ్చుకున్న జయశంకర్ రూపొందిస్తున్నారు. ఈ సినిమాలోని ఒక్కో పాత్రను రివీల్ చేస్తున్నారు. ఈ క్యారెక్టర్స్ ఫస్ట్ లుక్స్, వాటి పేర్లు వైవిధ్యంగా ఉండి సినిమా మీద ఇంట్రెస్ట్ క్రియేట్ చేస్తున్నాయి. జలసీ పాత్రలో అనసూయ, ప్రైడ్‌గా సాయి కుమార్, ఆంగర్ క్యారెక్టర్‌లో శ్రీకాంత్ అయ్యంగార్, లస్ట్‌గా వైవా హర్ష, గ్రీడీ పాత్రలో శుభలేఖ సుధాకర్, అటాచ్‌మెంట్ క్యారెక్టర్‌లో సురభి ప్రభావతి నటిస్తున్నారు. వీరి క్యారెక్టర్ ఫస్ట్ లుక్స్ కొత్తగా ఉన్నాయి. మనిషి ఎలా బతకకూడదు అనే విషయాన్ని ఈ సినిమా ద్వారా ఆసక్తికరంగా చూపిస్తున్నారు.

రచన-దర్శకత్వం: జయశంకర్, సమర్పణ: ఆర్వీ రెడ్డి, నిర్మాతలు: శ్రీనివాస్ రామిరెడ్డి, శేషు మారం రెడ్డి, సంగీతం: అనుప్ రూబెన్స్, ఎడిటర్: జి.అవినాష్, సాహిత్యం: కాసర్ల శ్యాం, వనమాలి, కొరియోగ్రఫీ- భాను, జీతు, ప్రొడక్షన్ డిజైనర్: రాజీవ్ నాయర్, స్టైలిస్ట్: శ్రీజ రెడ్డి చిట్టిపోలు, సినిమాటోగ్రఫీ: శివశంకర వరప్రసాద్, పిఆర్వో-జిఎస్‌కె మీడియా.

నటీనటులు: అనసూయ భరద్వాజ్, సాయి కుమార్, శ్రీకాంత్ అయ్యంగార్, వైవా హర్ష, శ్రీనివాస రెడ్డి, చమ్మక్ చంద్ర, శుభలేక సుధాకర్, సురభి ప్రభావతి, తమిళ బిగ్‌బాస్ పావని రెడ్డి, జెమినీ సురేష్, ఐ డ్రీమ్ అంజలి, మనిక చిక్కాల, సుమన్, ఆమని, ప్రవల్లిక చుక్కల, సురభి విజయ్ తదితరులు.

## 20న 'మైఖేల్' టీజర్ విడుదల



వెర్సటైల్ స్టార్ సందీప్ కిషన్ తొలి పాన్ ఇండియా చిత్రం 'మైఖేల్' రంజిత్ జయకోడి దర్శకత్వంలో భారీ యాక్షన్ ఎంటర్‌టైనర్‌గా తెరకెక్కుతోంది. మక్కల్ సెల్వన్ విజయ్ సేతుపతి ఇందులో ప్రత్యేక యాక్షన్ రోల్‌లో కనిపించనున్నారు. సందీప్ కిషన్ పుట్టిన రోజు సందర్భంగా విడుదల చేసిన ఫస్ట్ లుక్‌తో అందరినీ ఆశ్చర్యపరిచాడు సందీప్ కిషన్.

నిర్మాతలు ఈ సినిమా టీజర్‌కి సంబంధించిన అప్‌డేట్‌ను అందించారు. మైఖేల్ టీజర్ అక్టోబరు 20న విడుదల కానుంది. అనౌన్స్‌మెంట్ పోస్టర్‌లో సందీప్, దివ్యాంశ కౌశిక్ పెదవులపై ముద్దు పెట్టుకోవడం, బ్యాక్‌గ్రౌండ్‌లో ఎగిరే పక్షులతో పోస్టర్ డిజైన్ చేయడం రొమాంటిక్‌గా ఉంది. ఈ చిత్రంలోస్టార్ డైరెక్టర్ గౌతమ్ వాసుదేవ్ మీనన్ విలన్ నటిస్తుండగా, వరలక్ష్మి శరత్ కుమార్, వరుణ్ సందేశ్ కీలక పాత్రల్లో కనిపించనున్నారు.

మోస్ట్ హ్యాపెనింగ్ ప్రొడక్షన్ హౌస్ శ్రీ వెంకటేశ్వర సినిమాస్ ఎల్ఎల్‌పి, కరణ్ సి ప్రొడక్షన్స్ ఎల్ఎల్‌పి సహా నిర్మాణంలో ఈ చిత్రాన్ని భారీ స్థాయిలో నిర్మిస్తున్నారు. పాన్ ఇండియాగా సినిమా తెరకెక్కుతున్న మైఖేల్ చిత్రాన్ని నారాయణ్ దాస్ కె.నారంగ్ సమర్పణలో భరత్ చౌదరి, పుస్కూర్ రామ్మోహన్ రావు నిర్మిస్తున్నారు.

తెలుగు, తమిళం, కన్నడ, మలయాళం, హిందీ భాషల్లో ఈ చిత్రం విడుదల కానుంది.

నటీనటులు: సందీప్ కిషన్, విజయ్ సేతుపతి, గౌతమ్ మీనన్, దివ్యాంశ కౌశిక్, వరలక్ష్మి శరత్ కుమార్, వరుణ్ సందేశ్ తదితరులు

దర్శకత్వం: రంజిత్ జయకొడి, నిర్మాతలు: భరత్ చౌదరి, పుస్కూర్ రామ్ మోహన్ రావు, సమర్పణ: నారాయణ్ దాస్ కె నారంగ్, బ్యానర్లు: శ్రీ వెంకటేశ్వర సినిమాస్ ఎల్ఎల్‌పి, కరణ్ సి ప్రొడక్షన్స్ ఎల్ఎల్‌పి, డిఒపి: కిరణ్ కౌశిక్, ఎగ్జిక్యూటివ్ ప్రొడ్యూసర్: శివచెర్రి.







# 400 మంది మహిళలకు సాధికారత..

**దర్శకురాలు కావాలనేది ఆమె కల. అంతలో వచ్చిన సునామీ ఆమె మార్గాన్నీ.. మళ్లించింది. భిక్షాటన చేసే సంచార జాతుల చిన్నారులను చూసి ఆమె మనసు ద్రవించింది. వారి ఆకలి తీర్చి, చదువు చెప్పించాలన్న ఆమె ఆలోచన వదల మందిని విద్యావంతులను చేసింది. ట్రస్టు స్థాపించి వందల మంది మహిళలకు.. సాధికారతను కల్పిస్తున్న రేవతి రాధాకృష్ణన్ స్ఫూర్తి తెలుసుకుందాం..**

ప్రముఖ సినీదర్శకుడు వాసుదేవ మీనన్ వద్ద అసోసియేట్‌గా చేరింది తమిళనాడుకు చెందిన రేవతి రాధాకృష్ణన్. 2004లో వేలాది మంది ప్రాణాలను పొట్టన పెట్టుకున్న సునామీ ఆమె జీవిత మార్గాన్ని మార్చకపోతే.. ఇప్పుడు తను దర్శకుల జాబితాలో ఉండేది. చిన్నప్పటి నుంచి సేవాభావం ఉన్న రేవతి, సునామీ సమయంలో నాగపట్టణం రేవులో గుట్టలుగా పడి ఉన్న శవాలను తొలగించడానికి వలంటీరుగా వెళ్లింది. అక్కడ భిక్షాటన చేస్తున్న ఓ చిన్నారి, ఆమె చేతిలో బలహీనంగా ఉన్న నెలల పసికందును చూసి చలించిపోయింది. తనకు సాయం చేద్దామని మరుసటి రోజు వాళ్లుండే చోటకి వెళ్లింది. అక్కడ బూంబూం మాట్టుకారణ అని పిలిచే సంచార గిరిజన జాతికి చెందిన 43 కుటుంబాలున్నాయి. తరాలుగా వారి జీవనోపాధి భిక్షాటనే అని తెలిసి విస్తుపోయింది. అక్కడ చిన్నారులందరూ పోషకాహార లోపంతో శుషించి ఉన్నారు. తనంతకు ముందు రోజు చూసిన పసికందు కనిపోయిందని తెలిసి రేవతి తీవ్ర వేదనకు గురైంది. వెంటనే వారందరికీ ఆహార పదార్థాలను అందించింది.

**విద్యతో..** అన్నటి వరకు వారిలో ఎవరూ చదువుకోలేదు. బాల్యవివాహాలెక్కువ. ఇవన్నీ చూసి ఆ చిన్నారులను భిక్షాటనకు దూరం చేయడం, పోషకాహారం అందించడం, చదివించడం.. ఈ మూడింటిని లక్ష్యాలుగా పెట్టుకున్నారు. ఆర్థికంగా, సామాజికంగా, విద్యాపరంగా వెనుకబడి ఉన్న వీరిని అందరిలో ఒకరిగా కలపాలనకున్నారు రేవతి. 'దానికోసమే 2005లో 'వానవిల్ ట్రస్టు' స్థాపించా. వెల్లూరు గ్రామంలో ఓ చిన్న స్థలం అద్దెకు తీసుకుని పాఠశాల ప్రారంభించా. ఆ కుటుంబాలను కలిసి పిల్లలను బడికి పంపించమని అడిగా. ఆహారం అందిస్తామని చెప్పా. చాలా కష్టమ్మీద వాళ్లను ఒప్పించి స్కూల్‌కు మొదటి బ్యాచ్‌లో 35 మందిని చేర్చగలిగా. అప్పటివరకు పాఠశాల ఎరగని వాళ్లకు బోధించడం ఛాలెంజ్‌గా నిలిచింది. తోటి వలంటీర్ల సాయంతో ప్రత్యేక పద్ధతిలో చదువు చెప్పడం ప్రారంభించాం' అని వివరిస్తారు రేవతి.



**17 ఏళ్లలో..** తర్వాత ఎన్నో సవాళ్లను ఎదుర్కొంటూ వానవిల్ ట్రస్టు ముందడుగు వేసింది. కొద్ది కాలంలోనే ఈ ట్రస్టు సేవలను ప్రభుత్వం గుర్తించింది. ప్రభుత్వ సాంఘిక సంక్షేమ శాఖ విద్యావిభాగంలో అనాథ చిన్నారులు, నిరుపేద పిల్లలనూ వీళ్లకు అప్పగిస్తోంది. అలా నాగపట్టణం, తిరువారూరు జిల్లాలో 6 గ్రామాల్లో ట్రస్టు ఆధ్వర్యంలో ప్రాథమిక పాఠశాల సహా చిల్డ్రన్ హోమ్స్‌ను రేవతి నిర్వహిస్తోంది. ఇక్కడ నుంచి విద్యార్థులు ప్రభుత్వ పాఠశాల, కళాశాలకు వెళుతుంటారు. ఇలా చదువుకున్న వారిలో సాఫ్ట్‌వేర్, విజువల్ కమ్యూనికేషన్ రంగాల్లో స్థిరపడ్డారు. ఇప్పటి వరకు ఈ ట్రస్టు 850 మందిని విద్యావంతులను చేయగా, వీరిలో సంచారజాతి పిల్లలు 437 మంది. వీరిలో 64మంది పట్టభద్రులయ్యారు. ప్రకృతి వైపరీత్యాల సమయాల్లో 15 వేల కుటుంబాలకు ఆహారపంపిణీ చేసిన ఈ ట్రస్టు మహిళలకూ చేయూతనందిస్తోంది. స్వయం సహాయక బృందాలను ఏర్పాటు చేసి మహిళలతో పాల కేంద్రాలు ప్రారంభింపజేసింది. అలా దాదాపు 400 మంది మహిళలకు సాధికారతను కల్పించింది. ఈ కుటుంబాలకు రేషన్, ఆధార్‌కార్డులు, కమ్యూనిటీ ధ్రువపత్రాలు వంటివి పొందేలా సాయపడుతోంది. తమిళనాడు వ్యాప్తంగా 19 జిల్లాల్లో ఈ గిరిజన జాతి నివసిస్తుండగా, ఇప్పటివరకు వానవిల్ ట్రాస్టు మూడు జిల్లాల్లో సేవలు అందిస్తోంది. తర్వలో మిగతా జిల్లాల్లోనూ సేవలను విస్తృతం చేయనున్నట్లు చెబుతున్న 46 ఏళ్ల రేవతి ఎందరో దాతల చేయూతతోనే ఇవన్నీ చేయగలుగుతున్నాయమని వినమ్రంగా చెబుతున్నారు. ❑

# ఇంట్లోనే... స్పా !



**బాగా అలసినప్పుడు అలా స్పా కెళితే బాగుంటుందని ఎన్నోసార్లు అనిపిస్తుంది కదూ! కానీ ఇదేమో ఖర్చుతో కూడుకున్న వ్యవహారం. ఇంట్లోనే ఇలా ప్రయత్నించేయండి.**

- బాదం, కొబ్బరి, ఆలివ్ నూనెల్లో ఏదో ఒకదాన్ని గోరువెచ్చగా చేసి, శరీరమంతా పట్టించండి. ఓ అయిదు నిమిషాలు మృదువుగా మర్దనా చేయండి. ఆపై నచ్చిన స్పెషల్ బాత్ సిద్ధం చేసుకుంటే సరి! ఎలాగంటే.. మృదువుగా మర్దనా చేయండి. ఆపై నచ్చిన స్పెషల్ బాత్ సిద్ధం చేసుకుంటే సరి! ఎలాగంటే మృదువుగా పట్టులాంటి చర్మం కావాలనుకుంటే స్నానం చేసే నీటిలో మూడు టేబుల్ స్పూన్ల తేనె కలపాలి. పొడి, దద్దుర్లు లాంటివి అనిపిస్తే వెనిగర్, ఒత్తిడి దూరం కావాలంటే ఆరోమా ఆయిల్, పొడి చర్మమైతే బాదం నూనె రెండు స్పూన్లు చొప్పున కలిపి, తక్కువ గాఢత గల సబ్బు లేదా బాడీవాష్‌తో స్నానం చేయాలి. నీరూ మరీ వేడిగా లేదా చల్లగా ఉండకుండా చూసుకోవాలి.
- 100 మి.లీ. గులాబీ నీటికి స్పూను గ్లిజరిన్ కలిపి, స్ప్రే బాటిల్‌లో పోసుకోండి. స్నానం అయ్యాక ఒళ్లంతా చల్లుకొని మృదువుగా రుద్దితే సరి. దీన్ని ఫ్రిజ్‌లో పెడితే తర్వాతా ఉపయోగించుకోవచ్చు.
- రెండు స్పూన్ల పచ్చిపాలు, కొన్ని చుక్కల వెజిటబుల్ ఆయిల్ కలిపి దూదితో ముఖాన్ని రుద్దండి. తర్వాత తడి వస్త్రంతో తుడిచేయాలి. ఆపై స్పూను బాదం పొడికి తగినంత తేనె, పెరుగు కలిపి ముఖానికి పట్టించి మృదువుగా రుద్దాలి. అయిదు నిమిషాలయ్యాక తడినీటితో కడిగేయాలి. చివరగా.. మూడు స్పూన్ల ఓట్స్‌కి స్పూను తేనె, రెండు స్పూన్ల పెరుగు కలిపి ముఖానికి మాస్క్‌లా వేయాలి. 20 నిమిషాలయ్యాక కడిగేస్తే సరిపోతుంది. ముఖానికి కొద్దిగా మాయిశ్చరైజర్ రాస్తే స్పా పూర్తయినట్లే. ❑








# అందమైన అల్లిన నగలు

నగలు వేసుకోవాలి.. కానీ అవి బరువుగా అనిపించకూడదు. ఇలా ఆలోచించేవారికి బీడ్స్ జ్యువెల్లరీ ఉత్తమ ఎంపిక. చేత్తో అల్లే ఈ నగలు చెవి కమ్మలు, నెక్లెస్, హారం, పట్టీలు.. అన్ని రకాల్లోనూ దొరికేస్తున్నాయి. సంప్రదాయ వస్త్రాలేకాదు ఆధునికమైన వాటికీ చక్కగా సరిపోవడం వీటికున్న అదనపు లాభం. భిన్న రంగుల్లోవి ఎంచుకుంటే ఏ రంగు దుస్తుల మీదకైనా ఇట్టే సరిపోతాయి. నచ్చాయా మరి?















**చెలి చిట్కా**




దోశలు రుచిగా కరకరలాడుతూ రావాలంటే పిండిలో కాస్త పంచదార వేసే సరి.

# సమయం మీ చేతిలోనే..

కొంత మంది మహిళలు లేచినప్పటి నుంచి ఎంత పరుగులు పెట్టినా పని ఆలస్యమవుతుంది. విధుల్లోనూ క్షణం కూడా వృథా చేయకపోయినా సమయానికి బాధ్యతలను పూర్తి చేయలేదు. దీనికి పరిష్కారం సరైన స్వీయ నిర్వహణే అంటున్నారు నిపుణులు.

సమయపాలన కొరవడితే ఇంటిపనులు, వ్యక్తిగతమైనవి కూడా వెనకబడతాయి. ముందుగా పని ఆధారంగా దానికెంత సమయం పడుతుందో అంచనా వేయగలగాలి. ఆఫీస్‌కు తొమ్మిది గంటలకు బయలుదేరాలంటే ఎన్ని గంటలకు మీరు నిద్రలేవాలి అనేది ప్రణాళిక వేసుకోవాలి. దానికి తగినట్లుగా అడుగులేయాలి. నాలుగైదు పనులను ఒకేసారి కాకుండా చిన్నచిన్న లక్ష్యాలుగా చేసుకొని విడివిడిగా పూర్తిచేయడానికి ప్రయత్నించాలి. లేదంటే అంతా అవకతవకలుగా మారుతుంది. స్వీయ నిర్వహణను పాటిస్తూ, సమయాన్ని వృథా చేయకుండా ఉంటే చాలు. అనుకున్నట్లుగా బాధ్యతలన్నీ పూర్తిచేయొచ్చు.



**సమస్య...** ఎంత వేగంగా పనిచేస్తున్నా.. ప్రయోజనం లేదనిపించినప్పుడు సమస్య ఎక్కడ ఉందో గుర్తించాలి. ఎక్కడ మీ వేగం తగ్గుతుందో లేదా పని సమయాన్ని వృథా చేస్తుందో తెలుసుకోవాలి. ఆ పనిని అవసరం లేకపోతే సాయంత్రానికి బదిలీ చేసుకోవాలి. ప్రతి నిమిషమూ విలువైనదే అని తెలుసుకుంటే దాన్ని ఎలా వినియోగించాలో అర్థమవుతుంది. మొత్తం బాధ్యతలన్నీ మీరే పూర్తి చేయకుండా ఇంట్లో మరొకరికి కూడా కొన్నింటిని పంచితే ఆ సమయం మీకు మరొక పనికి ఉపయోగపడి పని సులువు అవుతుంది.

**ఉద్యోగ బాధ్యతల్లో...** ఇంట్లో మిగిలిన పనిని తర్వాత చేయొచ్చు. మరొకరికి అందించొచ్చు. ఆఫీస్‌లో ఇలా బదిలీ చేయడం వీలుకాదు. ఇటువంటి చోట్ల స్వీయ నిర్వహణ పాటించాలి. ఇందుకోసం మీ నైపుణ్యాలను పెంచుకోవాలి. అలాగే చేసే పనిలో నాణ్యత లోపించకూడదంటే ఒత్తిడి, ఆందోళనవంటివి దరికి చేరనివ్వకూడదు. వీటి కారణంగా పనిలో వేగం తగ్గడమే కాదు. నాణ్యత లోపిస్తుంది. సమయాన్ని ప్రణాళికబద్ధంగా వినియోగించడంపై సాధనచేయాలి. అయితే దీనికి ఆరోగ్యం కూడా సహకరించాలి. నిండైన ఆరోగ్యం తోడైతేనే బాధ్యతలన్నింటినీ సక్రమంగా పూర్తిచేయొచ్చు. అదీ.. అనుకున్న సమయంలోపే. ❑

**ఆరోగ్య భాగ్యం**

# విరోచనాలు-2



డాక్టర్. కె.ఉమాదేవి, తిరుపతి

**లక్షణాలు** : విరేచనాలతో పాటు వాంతులు, నీరసం, గుండె దడ, కాళ్ళు చేతులు లాగడం, ఒళ్ళు చల్లబడడం, నోరెండిపోవడం, చర్మం పొడి బారడం, దాహం విపరీతంగా ఉండడం జ్వరం, కడుపునొప్పి, వికారం, మాటిమాటికి మలవిసర్జన వెళ్ళలనిపించడం, డిజ్జీనెస్, ఆకలి లేకపోవడం, పాలుత్రాగలేక పోవడం, పుణి కె భాగం గుంతలాగా ఏర్పడడం, బరువు తగ్గడం చిరాకు, మూత్ర విసర్జన సరిగా చేయపోవడం, ఏడ్చినా కంటి నుండి నీరు రాకపోవడం, కళ్ళు గుంతలు పడడం, డీహైడ్రేషన్ వంటి ఇతర లక్షణాలుంటాయి.

**రిస్క్:** మలంతో కలుషితమైన నీరు, ఆహారం, అపరిశుభ్ర పరిసరాలు, వాతావరణం, బహిరంగ మలవిసర్జన, పోషకాహార లోపం, కణతులు, దీర్ఘకాలిక రోగులు, లేమ్‌థిరపీ, రేడియో థిరపీ నిల్వ ఉన్న ఆహార పదార్థాల్ని తీసుకునే వారిలో రిస్క్ ఎక్కువ.

**కాంప్లికేషన్స్:** డీ హైడ్రేషన్, లాక్టోజ్ ఇంటాలరెన్స్, మాల్ అబ్జర్షన్, బి.పి. పల్స్ తగ్గడం, పోషకాహారలోపం బరువు తగ్గడం, ఇరిటబుల్ ఒవల్ సిండ్రోమ్, హోమ్‌లైటిక్ యురేమిక్ సిండ్రోమ్ మొదలైన కాంప్లికేషన్స్ ఏర్పడతాయి.

**వ్యాధి నిర్ధారణ పరీక్షలు :** రక్త, మల, మూత్ర పరీక్షలు, కల్చర్ టెస్ట్, సిగ్మాయిడో స్కోపీ కొలనోస్కోపీ, బయాప్సీ స్కిన్ పించ్ టెస్ట్ (పొట్ట మీద చర్మన్ని రెండు వేళ్ళతో పట్టి లాగితే యథాస్థితికి రావడానికి రెండు సెకన్ల కంటే ఎక్కువ టైమ్ పడుతుంది)

**జాగ్రత్తలు చికత్స :** వ్యాధి తీవ్రతను బట్ట చికిత్స ఇవ్వాలి. బిపి మెయిన్‌టైన్ చేయాలి. డయాబెటిస్ కంట్రోల్ ఉండాలి. మూత్రం సరిగా వచ్చేట్లు చూసుకోవాలి. ఎఆర్‌ఎస్ ద్రవం, పల్చని ద్రవపదార్థాలు. దానిమ్మ, అరటి, పెరుగు, మెంతులు, ఆపిల్,గంజి, పప్పు తేటలో ఉప్పు వేసి త్రాగించడం చేయాలి. ప్రో బయాటిక్స్-ఐవిఫ్లూయిడ్స్, జింక్ విటమిన్ ఎ సప్లిమెంట్స్ ఇవ్వాలి. నీళ్ళతో కాచిన సగ్గుబియ్యం జావ, ఓట్‌మీల్, మజ్జిగ, అన్నం, రాగి గంజి తేనే, ద్రాక్ష, పప్పులు తీసుకోవాలి. చెర్రీలు తినరాదు. వేపుళ్ళు, కూల్‌డ్రింక్స్, ఆల్కహాల్ ఆంటిబయాటిక్స్ లాంటివి తీసుకోరాదు. నీటిని, ఆహారాన్ని కొద్దికొద్దిగా తీసుకోవాలి. చేతుల పరిశుభ్రత, వ్యక్తిగత పరిశుభ్రత చాలా అవసరం, మలవిసర్జన తర్వాత, వంట చేసేముందు, ఆహారం తినే ముందు చేతులు పరిశుభ్రత అవసరం. 40% చేతుల పరిశుభ్రత ద్వారా తగ్గిపోతుంది. గోళ్ళు పెరగకుండా చూసుకోవాలి. సరిగా ఉడకని ఆహార పదార్థాలు తినడం, కొలాయి నీళ్ళు త్రాగడం చేయరాదు. కూల్‌డ్రింక్స్ పండ్ల రసాలు త్రాగరాదు. విశ్రాంతి చాలా అవసరం. స్విమ్మింగ్ పూల్స్, వాటర్ పార్క్స్‌కి తగ్గిన 10-15 రోజులు వరకు వెళ్ళరాదు. ఇన్ఫెక్షన్స్ లేకుండా చూసుకోవాలి. ఇది దానంతట అదే జాగ్రత్తలు తీసుకోవడం వల్ల తగ్గిపోతుంది. వర్షాకాలంలో



నిల్వ ఉన్న ఆహార పదార్థాల్ని తీసుకోరాదు. పిల్లలు ఆటవస్తువుల్ని నోటిలో పెట్టికోకుండా చూసుకోవాలి. డీ హైడ్రేషన్ లేకుండా చూసుకోవాలి. హోమియోలో కోలోసింత్, చైనా, ఆర్స్ ఆల్బ్ కార్బోవెజ్, పోడోఫైలం, యాలోస్, క్రోటన్ టిగ్ మందుల్ని 30 పొటెన్సీలో వ్యాధి లక్షణాన్ని బట్టి తీవ్రతను బట్టి వైద్య పర్యవేక్షణలో ఇవ్వాల్సి ఉంటుంది. ❑


# కాబోయే తల్లికి.. కంటినిండా నిద్ర !



**గర్భధారణలో నెలనెలా పెరిగే పొట్టే కాదు.. హార్మోనుల్లో మార్పులూ కాబోయే అమ్మకు కునుకు లేకుండా చేస్తాయి. కడుపుబ్బరం, పదే పదే మూత్రానికి వెళ్లాల్సి రావడం ఇలా బోలెడు సమస్యలు. వీటిని దాటి కంటి నిండా నిద్రపోవాలా.. వీటిని పాటించేయండి.**

- గర్భదారణలో హార్మోనుల్లో మార్పులు సాధారణంగానే గ్యాస్, గుండె పట్టేసినట్టు అనిపించడం లాంటి వాటికి దారితీస్తాయి. వీటికితోడు కూల్‌డ్రింక్‌లు, సిట్రస్ ఫలాలు, పెప్పర్‌మింట్, టొమాటో వంటివి తీసుకున్నారో సమస్య పెరగొచ్చు. ఫలితమే రాత్రుళ్లు సరిగా నిద్రపట్టకపోవడం. వీటికి వీలైనంత దూరంగా ఉండండి. కారం, ఎక్కువ కొవ్వులు ఉన్నవాటినీ తీసుకోవద్దు.
- నెలల నిండేకొద్దీ అరుగుదల మందగిస్తుంది. పడుకోవడానికి కనీసం మూడు గంటల ముందు ఏమీ తినకపోవడం మంచిది. ఆకలేస్తే త్వరగా జీర్ణమయ్యే పండ్లను తీసుకోవడం మేలు.
- భోజనం విషయంలో మూడు పూటలు అన్న లెక్కను పాటించొద్దు. ప్రతి రెండు గంటకోసారి కొద్దికొద్దిగా తీసుకోవడం మంచిది. తినేప్పుడు మంచినీరు తాగొద్దు. తప్పనిసరి అయితే కొద్దిగా తీసుకోవచ్చు. భోజనం పూర్తయ్యాక అరగంట తర్వాతే తాగాలి. అప్పుడే ఆహారం తేలిగ్గా జీర్ణమవుతుంది. పడుకోవడానికి కనీసం గంట ముందు నీళ్లు తాగకుండా ఉంటే మంచిది. మూత్రానికి పదే పదే లేవాల్సిన బాధ ఉండదు.
- కాఫీకి వీలైనంత దూరంగా ఉండండి. ఇది నిద్రకు భంగం కలిగించడమే కాదు. చిన్నారి ఎదుగుదలపైనా ప్రభావం చూపుతుంది. ❑

# అంతా రామమయం



**'రామత్త్వం జీవతత్త్వంగా,** జీవన తత్త్వంగా, జీవిత తత్త్వంగా, ప్రతి మనిషిలోను, మనసులో పరిమళించి, పరిమళాలు వెదజల్లే ప్రతి క్షణమూ శ్రీరామ సంబరమే. శ్రీరామ సంరంబమే' అన్నారో మహనీయుడు. జీవిత తత్త్వానికి అవతార తత్త్వాన్ని అనుసంధానం చేసి, అన్వయం చేసే లోత్తైన సందేశాత్మక అద్వితీయ నిర్వచనమిది. మాటలలో నడకలో నడతలో ధ్యాసలో శ్వాసలో జీవితంలోని అడుగడునా అణువణువునా మనం సత్యమయం కావాలి. ధర్మమయం కావాలి. కర్తవ్య మయం కావాలి. తేజోమయం కావాలి. ప్రేమమయం కావాలి. అప్పుడు జగత్తంతా స్వర్ణ మయం అవుతుంది. 'రామ మయం' అవుతుంది. రామ మయమై నిలుస్తుంది. రామరావణ సంగ్రామం అనంతరం సీతా లక్ష్మణ సమేతుడై శ్రీ రాముడు అయోధ్యకు వస్తున్నాడు. అప్పుడు రామునికి ఓ సందేహం వచ్చింది. తమ్ముడు భరతునితో పదునాలుగు సంవత్సరాల క్రితం కుదిరిన ఒప్పందం ప్రకారం రాముడు అయోధ్యకు వెళ్తున్నాడు. పదునాలుగు ఏళ్ళలో భరతుని మనసు ఏ మాత్రమైనా మారిన పక్షంలో రాముడు అయోధ్యకు వెళ్లడం ధర్మం కాదనేది రాముని అభిప్రాయం. భరతుని మనసు మారి ఉండవచ్చునేమో అనేది శ్రీరామునికి వచ్చిన సందేహం సందేహ నివృత్తి కోసం విషయం తెలుసుకోమని హనుమంతునికి ఆ పని అప్పచెప్పేడు శ్రీరాముడు హనుమంతుడు భరతుని వద్దకు వెళ్లి, అతా పరిశీలించి శ్రీరాముని దగ్గరకు వస్తాడు. 'రామా! నాకు భరతుని దగ్గర కూడా 'రాముడే' కనిపించేడు. అక్కడ అంతా రామమయమై ఉన్నది. 'అని రామునికి చెబుతాడు హనుమ హనుమకు అక్కడంతా రామమయమై ఉన్నది. ' అని రామునికి చెబుతాడు హనుమ. హనుమకు అక్కడంతా రామమయంగా కనిపించినప్పుడు, భరతునికి అస్థిత్వమే ఉండదు. భరతడు అస్థిత్వాన్ని కోల్పయిన తర్వాత, భరతునికి కోరిక ఎక్కడ ఉంటుంది? జగత్తంతా రామమయం అవడం అంటే యిదే.

- రమాప్రసాద్ ఆదిభట్ల

ఆధ్యాత్మికం

## హాట్‌కేకుల్లా పాక్ - భారత్ మ్యాచ్ టి20 టికెట్లు

**మెల్‌బోర్న్:** టి20 ప్రపంచకప్‌టోర్నీలో భారత్‌జట్టు తన మొదటి మ్యాచ్‌ను మెల్‌బోర్న్‌వేదికగా ప్రత్యర్థి పాకిస్థాన్‌తోనే తలపడుతోంది. ఈమ్యాచ్‌పై ఇప్పటికే క్రికెట్ అభిమానుల్లో అంచనాలుపెరిగిపోయాయి. టికెట్లు కూడా అన్నీ మాట్‌కేకుల్లా అమ్ముడు పోయాయి. మెల్‌బోర్న్ క్రికెట్‌గ్రౌండ్ సామర్థ్యం 1,00,024 కాగా మొత్తం అమ్ముడు పోయాయి. అదనపు స్టాండింగ్‌రూమ్ టికెట్లను విడుదలచేయగా అవికూడా పదినిమిషాల్లోనే ఆవిరి అయిపోయాయి.

ఓవరాల్‌గా ఆస్ట్రేలియాలోని ఏడు గ్రౌండ్‌లలో టి20 ప్రపంచకప్ టోర్నీ జరగనుం డగా ఇప్పటికే ఆరులక్షలకుపైగా టికెట్లు అమ్ముడు పోయినట్లు అంతర్జాతీయ క్రికెట్‌కౌన్సిల్ ప్రకటించింది. ఆస్ట్రేలియా, న్యూజిలాండ్, దక్షిణాఫ్రికా, ఇంగ్లండ్, భారత్, పాకిస్థాన్ మ్యాచ్‌లకోసం ఎక్కువగా అభిమానులనుంచి టికెట్లకోసం డిమాండ్ ఉన్నట్లు ఐసిసి వెల్లడించింది. ఈనెల 27న డబుల్ హీడర్ మ్యాచ్‌లుండగా దక్షిణాఫ్రికాతో ఆరోజు బంగ్లాదేశ్, భారత్‌జట్టుతో గ్రూప్‌ఎ రన్నరప్ టీమ్ పోటీ పడుతోంది. ఈ రెండు మ్యాచ్‌లు సిడ్నీ వేదికగా జరుగుతాయి.

# బుమ్రాస్థానంలో మహ్మద్‌షమీ

## టి20 ప్రపంచకప్‌కు భారత్ జట్టు రెడీ



**న్యూఢిల్లీ:** ఐసిసి పురుషుల టి20 ప్రపంచకప్‌లో ఆడేందుకు భారత పేసర్ మహ్మద్‌షమీకి పిలుపువచ్చింది. ఆస్ట్రేలియా గడ్డపై ఈనెల 16నుంచి టి20 ప్రపంచకప్ ప్రారంభం కానుంది. ఈ నేపథ్యంలో ఇప్పటికే కంగారూల గడ్డపైకి చేరుకున్న భారత టి20 జట్టు రెండు వార్మప్‌మ్యాచ్‌లు కూడా ఆడింది. జట్టులోకి ఎంపికైన పేసర్ జస్‌ప్రీత్‌బుమ్రా గాయంవల్ల భారత్‌లోనే ఉండిపోయాడు.

ఆతడిని జట్టునుంచి తప్పించినట్లు సెలక్టర్లుప్రకటించి ఆతనిస్థానంలో మహ్మద్ షమీని ఎంపికచేసారు. బిసిసిఐఅధికారికంగా నేడుప్రకటించింది. 2014లో టీ20 జట్టులోకి ఎంట్రీ ఇచ్చిన షమీ ఇప్పటివరకూ 17 అంతర్జాతీయ టి20లు మాత్రమే ఆడాడు. ఇటీవల ముగిసిన ఐపిఎల్ 2022లో గుజరాత్ టైటాన్స్ టీమ్ టైటిల్ గెలవడంలో బౌలర్‌గా షమీ క్రియాశీలకపాత్ర పోషించాడు. అన్నింటికీమించి ఆస్ట్రేలియా బౌన్సీపిచ్‌లకు మహ్మద్‌షమీ బౌలింగ్ అనుకూలంగా ఉంటుంది.

దాంతోబుమ్రాస్థానానికి మహ్మదషిరాజ్, దీపక్‌చాహర్, శార్దూల్‌ఠాకూర్ తదితరులుపోటీపడినా వీరిలో సీనియర్ మహ్మద్‌షమీకి భారత సెలక్టర్లు ఛాన్స్ ఇచ్చారు. ఇక పోతే టి20 ప్రపంచకప్‌కు భారత్‌జట్టు కెప్టెన్‌గా రోమిత్‌శర్మ, వైస్‌గా కెఎల్‌రాహుల్, విరాట్‌కోహ్లీ, సూర్యకుమార్‌యాదవ్, దీపక్‌హుడా, వికెట్ కీపర్‌లుగా రిషబ్ పంత్, దినేశ్ కార్తీక్, హార్థిక పాండ్య, రవిచంద్రన్ అశ్విన్, యుజ్వేందర్‌చాహల్, అక్షర్‌పటేల్, భువనేశ్వర్‌కుమార్, హార్షల్‌పటేల్, అర్షదీప్ సింగ్, మహ్మద్‌షమీలను ప్రకటించారు.

ఆట



## టి20 ప్రపంచకప్‌కు ఐసిసి షెడ్యూల్ ఇదే!

**మెల్‌బోర్న్:** క్రికెట్ అభిమానులు ఉత్కంఠతో ఎదురుచూస్తున్న టి20 ప్రపంచకప్ టోర్నీకి అంతా సిద్ధం అయింది. ఆసీస్‌గడ్డపై ఆదివారం ఐసిసి ఎనిమిదో ఎడిషన్ టోర్నీ ప్రారంభం అవుతుంది. మొత్తం 16 జట్లు పాల్గొంటున్నాయి. గ్రూప్‌ఎలో నమీబియా, నెదర్లాండ్స్, శ్రీలంక, యునైటెడ్ అరబ్ ఎమిరేట్స్, గ్రూప్‌బిలో ఐర్లాండ్, స్కాట్లాండ్, వెస్టిండీస్, జింబాబ్వే జట్లు ఉంటాయి. ఈ ఎనిమిదిజట్లు క్వాలిఫైయింగ్‌మ్యాచ్‌ల్లో తలపడతాయి. ఇక సూపర్12 జట్లలో ఆఫ్ఘనిస్తాన్,ఆస్ట్రేలియా, ఇంగ్లండ్, న్యూజిలాండ్, గ్రూప్‌ఎ విజేత, గ్రూప్‌బి రన్నరప్‌లుంటారు. గ్రూప్2లో బంగ్లాదేశ్, ఇండియా, పాకిస్థాన్, దక్షిణాఫ్రికా, గ్రూప్బఇ విజేత, గ్రూప్‌ఎ రన్నరప్‌జట్టు ఉంటుంది. ఆస్ట్రేలియాలోని ఏడు వేదికలపై ఈ మ్యాచ్‌జరుగుతుంది. బ్రిస్బేన్‌లోని గబ్బా, అడిలైడ్‌లోని ఓవల్, సిడ్నీక్రికెట్‌గ్రౌండ్, గీలాంగ్ లోని కర్దీనియాపార్క్, హోబర్ట్‌లోని బెలరివ్‌ఓవల్, పెర్త్‌స్టేడియం, మెల్‌బోర్న్‌క్రికెట్‌గ్రౌండ్‌లుంటాయి. ప్రత్యక్ష ప్రసారాలకు అన్ని ప్రముఖ క్రీడాఛానళ్లలోను ఉంటాయి. భారత్‌లో స్టార్‌స్పోర్ట్స్, డిస్నీ హాట్‌స్టార్‌లలో ఉంటాయి. ప్రసారభారతిలో హిందీలో వ్యాఖ్యానం కూడా ఉంటుంది. మూడుదశల్లో టోర్నీ ఉంటుంది. రౌండ్‌రాబిన్‌పద్ధతిలోగ్రూప్ ఎబి జట్లుపోటీపడతాయి. రెండుగ్రూపులనుంచి టాప్2లో నిలిచిన జట్లు సూపర్12కు అర్హత సాధిస్తాయి. సూపర్12లో టాప్4లో నిలిచిన జట్లు నాకౌట్‌స్టేజ్‌కు వస్తాయి. నాకౌట్‌స్టేజ్‌లో రెండు సెమీఫైనల్స్ ఉంటాయి. గెలిచిన జట్టు ఫైనల్‌కువెళతాయి. నవంబరు 13న మెల్‌బోర్న్ క్రికెట్‌గ్రౌండ్‌లో ఫైనల్ ఉంటుంది. ఫస్ట్‌రౌండ్, సూపర్12 స్టేజ్‌లో గెలిచిన ప్రతిమ్యాచ్‌కు రెండుపాయింట్లు, టైలేదంటే ఫలితం తేలకపోతే ఒక పాయింట్ ఇస్తారు. ఓడిన జట్టుకు పాయింట్లు ఇవ్వరు. సెమీఫైనల్స్, ఫైనల్ మ్యాచ్‌కు మాత్రమే రిజర్వుడేలుంటాయి. ఈనెల 16న మొదటిరౌండ్‌లో శ్రీలంక నమీబియా మధ్యమ్యాచ్‌తో టి20 ప్రారంభం అవుతుంది. సూపర్12లో మొదటి మ్యాచ్ 22న ఆస్ట్రేలియాతో న్యూజిలాండ్ ఉంటుంది. ఇక 23న భారత్ వర్సెస్‌పాకిస్థాన్‌తో ఉంటుంది.మధ్యాహ్నం ఒకటిన్నరగంటలకు ప్రారంభం అవుతుంది. ఫైనల్‌మ్యాచ్ నవంబరు 13న ఎంసిజిలో జరుగుతుంది.

## క్రికెట్‌లో నా రోల్‌మోడల్ సచిన్

### మాజీ కెప్టెన్ ఎంఎస్ ధోనీ



**ముంబయి:** భారత దిగ్గజ క్రికెటర్ సచిన్‌టెండూల్కర్‌గా తాను బ్యాటింగ్ చేయాలనుకునే వాడినని మాజీ కెప్టెన్ ఎంఎస్‌ధోనీ వెల్లడించాడు. 2004లో భారత జట్టులోకి ఎంట్రీ ఇచ్చిన ధోనీ 2007లో కెప్టెన్‌గా మారి అదే ఏడాదిభారత జట్టుకి టి20 ప్రపంచకప్‌ని అందించాడు. తర్వాత సచిన్‌టెండల్కూర్ కలను నెరవేరుస్తూ 2011 వన్డేప్రపంచకప్‌గెలిచి ఆతడికి గిఫ్ట్‌గా ఇచ్చాడు. అందరిలాగానే తన ఆరాధ్య క్రికెటర్ సచిన్ టెండూల్కర్ అని ధోనీ మరోసారి చెప్పాడు. క్రికెట్‌లో నాకు రోల్‌మోడల్ సచిన్ టెండూల్కర్. ఆతని బ్యాటింగ్‌చూస్తూ పెరిగాను. ఆతడిలాగే బ్యాటింగ్ చేయాలని ఆశించా. కానీ ఆ తర్వాత అదికష్టమని నాకు అర్థం అయింది. అయితే మనసులో మాత్రం సచిన్‌లా ఆడాలనే కోరిక అలాగే ఉందని ధోనీ గుర్తుచేసుకున్నాడు. 2013లో సచిన్ రిటైర్మెంట్‌ప్రకటించనిపుడు ధోనీయే కెప్టెన్. 2020 ఆగస్టు 15న ఇంటర్నేషనల్ క్రికెట్‌కు ధోనీ గుడ్‌బై చెప్పాడు. 1989లో భారత్ జట్టులోకి వచ్చిన సచిన్‌టెండూల్కర్ తన 24ఏళ్ల కెరీర్‌లో ఏకంగా ఆరు ప్రపంచకప్‌లు ఆడాడు. 2011 వన్డే ప్రపంచకప్ చివరిదికాగా శ్రీలంకతోజరిగిన ఫైనల్‌లో 18 పరుగులకే ఔట్ అయిన సచిన్ ఇక కప్‌ను ముద్దాడే అవకాశం రాదేమోఅని అనుకున్నాడట. చివరివరకూ క్రీజులో నిలిచిన ధోనీ సిక్స్‌తో మ్యాచ్‌ను ఫినిష్‌చేసి భారత్ 28 ఏళ్ల సుదీర్ఘనిరీక్షణకు తెరదించడమేకాకుండా సచిన్ కలను నిజంచేసాడు.

## బ్యాటర్లకు చుక్కలు చూపించిన అర్జున్‌టెండూల్కర్



**న్యూఢిల్లీ:** భారత దిగ్గజ క్రికెటర్ సచిన్‌టెండూల్కర్ కొడుకు అర్జున్ టెండూల్కర్ బౌలింగ్‌లో ఈరోజు చెలరేగిపోయాడు. ముస్తాక్ ఆలీ టి20 ట్రోఫీలో గోవా టీమ్‌కి ఆడుతున్న అర్జున్ టెండూల్కర్ శుక్రవారం హైదరాబాద్ టీమ్‌తోజరిగిన మ్యాచ్‌లో నిప్పులు చెరిగాడు. అర్జున్ ఓవర్‌లో పరుగులుచేయడం పక్కన పెట్టి వికెట్‌కాపాడుకోడానికే హైదరాబాద్ టీమ్ బ్యాటర్లు ఎక్కువ మొగ్గుచూపించారు. అయినాకూడా అర్జున్ టెండూల్కర్ నాలుగు వికెట్లుతీసాడు. దేశవాళి క్రికెట్‌లో ముంబయి టీమ్‌కి ఈ ఏడాదివరకూ అర్జున్ టెండూల్కర్‌ఆడాడు. ఆతడితండ్రి సచిన్‌కూడా ముంబయి జట్టుకి ఆడిన సంగతి తెలిసిందే. కానీ అర్జున్‌ని జట్టులోకి ఎంపికచేసినప్పటినుంచి తీవ్రస్థా యిలో విమర్శలువచ్చాయి. దాంతో అర్జున్‌కి ఎక్కువ మ్యాచ్‌ల్లో ముంబయి టీమ్ ఛాన్స్‌ఇవ్వలేదు. ఈ క్రమంలో అర్జున్ ఇటీవల ముంబయి జట్టుని వీడి గోవాటీమ్‌లో చేరాడు. అక్కడ గోవా మంచి ఛాన్స్ ఇస్తోంది. హైదరాబాద్‌తో మ్యాచ్‌లో నాలుగు ఓవర్ల స్పెల్‌వేసిన అర్జున్ కేవలం పది పరుగులే ఇచ్చి నాలుగు వికెట్లు తీసాడు. అర్జున్ టెండూల్కర్‌లు వేసిన 24 బంతుల్లో 17 బంతులో డాట్‌బాల్స్‌కావడం గమనార్మం. ఈ మ్యాచ్‌కంటే ముందు త్రిపుర, మణిపూర్‌జట్లపై కూడా అర్జున్ బౌలింగ్‌లో సత్తా చాటాడు.

## క్రీడా విజేతలకు 'టైమ్స్' అవార్డులు



**న్యూఢిల్లీ:** దేశంలోని ప్రతిభావంతులైన అథ్లెట్లను ప్రోత్సహించేందుకు టైమ్స్ గ్రూప్ ఇస్తున్న స్పోర్ట్స్ అవార్డుల్లో టోక్యో ఒలింపిక్స్ గోల్డ్ విన్నర్ బల్లెం వీరుడు నీరజ్‌చోప్రా అవార్డును అందుకున్నాడు. 2021లో వివిధ క్రీడారంగాల్లో సత్తా చాటిన అథ్లెట్లకు టైమ్స్‌గ్రూప్ మొత్తం 20 కేటగిరీల్లో అవార్డులను అందచేసింది. ఇందులో టోక్యో ఒలింపిక్స్ పతక విజేతలతో పాటు పారా ఒలింపిక్స్‌లోసత్తాచాటిన పారా అథ్లెట్స్‌కూడా ఉన్నారు. ఓవరాల్‌గా టైమ్స్‌ఆఫ్ ఇండియా స్పోర్ట్స్ అవార్డ్స్ 2021కార్యక్రమంలో మొత్తం 33 మంది అథ్లెట్లు అవార్డులు స్వీకరించారు. జ్యూరి సభ్యులుగా 1983 వరల్డ్‌కప్ గెలిచిన భారత జట్టులోని సభ్యుడుమదన్‌లాల్, ఒలింపిక్‌మెడల్ విన్నింగ్‌షూటర్ గగన్‌నారంగ్, భారత మాజీ హాకీ టీమ్‌కెప్టెన్ హర్యానా మంత్రి సందీప్‌సింగ్, భారత వెటరన్ అథ్లెట్ అంజుబాబీ, పారాలింపిక్స్ సిల్వర్ మెడలిస్టు దీప మాలిక్, ఒలింఇపక్‌మెడల్ విన్నింగ్ బాక్సర్ విజేందర్‌సింగ్, ఆకాశ్‌దేశ్‌గుప్త, ఆన్‌లైన్ క్రీడా ఎడిటర్ తదితరులున్నారు. అవార్డులుపొందినవారిలో నీరజ్‌చోప్రా, పివి సింధు, మీరాబాయి చాను, లవ్లీనా బోర్గోహైయిన్, ఆచింట, పిఆర్‌శ్రీజేష్, సవితపూనియా, అన్నురాణి, సుమిత్ ఆంటిల్, కృష్ణనగర్, ప్రమోద్‌భగత్, సపోరభ్‌చౌదరి, ఆవనిలేఖరా, ఆచంట శరత్‌కమల్, భవీనాబెన్‌పటేల్ తదితరులున్నారు.

# వర్క్ ఫ్రమ్ హోం పొడిగించిన ఇన్ఫోసిస్

**ముంబై, అక్టోబరు 14:** ఐటి దిగ్గజం ఇన్ఫోసిస్ ఉద్యోగులకు వర్క్ ఫ్రమ్ హోం విధానంపై కీలక నిర్ణయం తీసుకుంది. ఇప్పుడిప్పుడే ఉద్యోగులు ఆఫీసుకు రావడాన్ని తప్పనిసరి చేయబోమని సిఇఒ సలీల్ పరేఖ్ స్పష్టం చేశారు. ప్రస్తుతం తాము అవలంబిస్తున్న హైబ్రిడ్ పని విధానం వల్ల ఎలాంటఇ ఇబ్బంది రావడం లేదని తెలిపారు. ఈ నేపథ్యంలో దీన్ని మరికొంత కాలం కొనసాగించనున్నట్లు పేర్కొన్నారు. కచ్చితంగా ఇన్ని రోజులు ఆఫీసుకు రావాలని కూడా నియమం పెట్టబోమన్నారు. ఇంటి నుంచి పని విధానంపై ఇప్పటి వరకు కంపెనీ తీసుకున్న నిర్ణయాలపై ఉద్యోగుల స్పందన బాగుందని తెలిపారు. ప్రస్తుతం భారత్‌లోని తమ ఆఫీసుల్లో ఏ సమయం లోనైనా 45వేలకు తగ్గకుండా ఉద్యోగులు పనిచేస్తున్నారని పేర్కొన్నారు. కొన్ని నెలల క్రితంతో పోలిస్తే ఈ సంఖ్య చాలా ఎక్కువని తెలిపారు. పైగా ఇది క్రమంగా పెరుగుతోందన్నారు. అలాగే ఉద్యోగులు ఆఫీసుకు వచ్చేం దుకు అన్ని రకా లుగా సహకరిస్తామ న్నారు. ఫలితంగా ఎక్కువ మంది ఆఫీసుకు రావడాన్ని ప్రోత్సహిస్తామ న్నారు. కొన్ని సంద ర్భాల్లో క్లయింట్ల అవసరానికి అనుగుణంగా ఉద్యోగులు నడుచుకోవాల్సి ఉంటుందని తెలిపారు. మరోవైపు ప్రస్తుత ఆర్థిక సంవత్సరంలో 50వేల మంది ఫ్రెషర్లు నియమించుకుంటామని గతంలో ఇన్ఫోసిస్ ప్రకటించింది. ఇందులో తొలి 6 నెలల్లోనే 40వేల నియామకాలు పూర్తి చేసింది. సెప్టెంబరు త్రైమాసకంలో నికరంగా ఉద్యోగుల సంఖ్య 10,032 మేర పెరిగింది. దీంతో మొత్తం సిబ్బంది సఖ్య 3,45,218కి చేరింది. వలసల రేటు 27.1 శాతానికి తగ్గింది. మూన్‌లైటింగ్‌కు తాము వ్యతిరేకమని ఇన్ఫోసిస్ మరోసారి స్పష్టం చేసింది. ఇలా చేస్తున్న కొంతమందిని గత 12 నెలల్లో తొలగించినట్లు తెలిపింది.




## లాభాల్లో ముగిసిన స్టాక్ మార్కెట్లు

**ముంబై, అక్టోబరు 14:** దేశీయ స్టాక్ మార్కెట్లు శుక్రవారం లాభాల్లో ముగిసాయి. అంతర్జాతీయ ప్రతికూల సంకేతాలు, చమురు ధరలు దిగిరావడం మార్కెట్ల సెంటిమెంటుకు ఊతమిచ్చాయి. సెన్సెక్స్ ఉదయం 58,162.74 పాయింట్ల ప్రారంభమై చివరికి 684.64 పాయింట్లు పెరిగి 57,919.97 పాయింట్ల వద్ద నిలిచింది. మరోవైపు నిఫ్టీ కూడా 171 పాయింట్లు పెరిగి 17,185.70 పాయింట్ల వద్ద స్థిరపడింది. డాలరుతో మారకంలో రూపాయి విలువ రూ.82.29 వద్ద నిలిచింది. ఇన్ఫోసిస్, హెచ్‌డిఎఫ్‌సి బ్యాంకు, హెచ్‌డిఎఫ్‌సి, హెచ్‌సిఎల్ టెక్, ఐసిఐసిఐ బ్యాంకు, ఎల్‌అండ్‌టి, కోటక్ మహీంద్రా బ్యాంకు, బజాజ్ ఫైనాన్స్, డాక్టర్ రెడ్డీస్, ఎస్‌బిఐ వంటి షేర్లు లాభాల్లో ముగిసాయి. మహీంద్రా బ్యాంకు మహీంద్రా, ఏసియన్ పెయింట్స్, రిలయన్స్ ఇండస్ట్రీస్, విప్రో, భారతీఎయిర్‌టెల్, పవర్‌గ్రిడ్ కార్పొరేషన్, మారుతి సుజుకీ, ఇండస్ ఇండ్ బ్యాంకు, యాక్సిస్ బ్యాంకు, టిసిఎస్ వంటి షేర్లు నష్టాల్లో ముగిసాయి. ప్రపంచ వ్యాప్తంగా ఆర్థిక మాంద్యం భయా లు బలపడుతుండడంతో చమురుకు గిరాకీ తగ్గనుందన్న అంచనాలు వెలువడుతున్నాయి. మరోవైపు అమెరికా వ్యూహాత్మక నిల్వలను భారీగా పెంచుకుంది. దీంతో చమురు ధరలు దిగొస్తున్నాయి. ప్రస్తుతం అంతర్జాతీయ మార్కెట్లో బ్రెంట్ బ్యారెల్ ధర 94 డాలర్ల వద్ద ట్రేడవుతోంది. ఫెడరల్ బ్యాంకు శుక్రవారం త్రైమాసిక ఫలితాలను ప్రకటించింది. లాభాలు 52.89శాతం పెరిగాయి. బ్యాంకుకు ఇప్పటి వరకు ఇదే అత్యధిక త్రైమాసిక లాభం కావడం విశేషం. దీంతో కంపెనీ షేరు ఇంట్రాడేలో 6శాతం పెరిగింది. చివరకు 4.68శాతం పెరిగి 130.75 రూపాయల వద్ద స్థిరపడింది.



## వెన్‌కాబ్ ధరలు

Mobile No. 9849219870

(రూ. కిలోకు) (Rs. Per Kg)

| | | |
|---|---|---|
| ఫామ్‌గేట్ | (Farmgate) | 129 |
| డ్రెస్డ్ | (Dressed) | 151 |
| విత్ స్కిన్ | (with skin) | 219 |
| స్కిన్‌లెస్ | (Skinless) | 249 |

## ఇతర దేశాలకూ 5జి సేవలు ఇచ్చేందుకు రెడీ: ఆర్థిక మంత్రి

**వాషింగ్టన్, అక్టోబరు 14:** దేశీయంగా పూర్తిగా అభివృద్ధి చేసిన సాంకేతికతతో 5జి సేవలను భారత్ ప్రారంభించిందని కేంద్ర ఆర్థిక శాఖ మంత్రి నిర్మలా సీతారామన్ అన్నారు. కావాలంటే ఇతర దేశాలకూ ఈ సాంకేతికతను అందించేందకూ సిద్ధంగా ఉన్నామని ఆమె తెలిపారు. దేశంలో ఇటీవలే 5జి సేవలు ప్రారంభ మైన సంగతి విదితమే. ఈ నేపథ్యంలో అమెరికా పర్యటనలో ఉన్న నిర్మాలా సీతారామన్, జాన్ హాప్కిన్స్ స్కూల్ ఆఫ్ అడ్వాన్స్ ఇంటర్నేషనల్ స్టడీస్‌లో విద్యార్థులతో మాట్లాడారు. భారత్‌లో ప్రారంభించిన 5జి సేవలను తమ దేశం సొంతంగా అభివృద్ధి చేసిందని నిర్మతా సీతారామన్ చెప్పారు. కొన్ని పరికరాలు మాత్రమే దక్షిణ కొరియా వంటి ఇతర దేశాల నుంచి వచ్చాయని పేర్కొన్నారు. 5జి ఇంకా ప్రజలకు చేరువ కావాల్సి ఉందని తెలిపారు. పూర్తి దేశీయంగా అభివృద్ధి చేసిన ఈ సాంకేతికతను, ఇతర దేశాలకూ అందించేందుకూ భారత్ సిద్ధంగా ఉందని చెప్పారు. భారత్ సాధించిన ఈ ఘటన పట్ల ఎంతో గర్విస్తున్నట్లు పేర్కొన్నారు. అక్టోబరు 1న దేశీయంగా ప్రధాని నరేంద్ర మోడీ చేతుల మీదుగా 5జి సేవలు ప్రారంభించిన విషయం విదితమే.




# తగ్గిన టోకు ద్రవ్యోల్బణం

## వాణిజ్యం

**ముంబై, అక్టోబరు 14:** వస్తువులు, సేవల ధరలు ఉండాల్సిన పరిమితి స్థాయిల కంటే ఎక్కువ ఉంటేనే చేటు చేస్తుంది. అలా అని ధరలు పెరుగుదల, ద్రవ్యోల్బణం అనేవి చెడ్డవి కాదు. సెప్టెంబర్‌లో రిటైల్ ద్రవ్యోల్బణం 5 నెలల గరిష్టస్థాయి 7.41శాతానికి పెరగడం దీనికి సాక్ష్యంగా నిలుస్తోంది. ద్రవ్యోల్బణం ఆర్‌బిఐ టాలరెన్స్ బ్యాండ్ 2-6 శాతం కంటే ఎక్కువగా ఉండడం ఇది వరుసగా తొమ్మిదో నెల. ద్రవ్యోల్బణం పరిమితులకు మించి పెరగడం వల్ల మన జీవితాలను తీవ్రంగా ప్రభావితం చేస్తుంది. ఏ దేశ ఆర్థిక వ్యవస్థలోనైనా వస్తువులు, సేవల ధరలు పెరుగుతూనే ఉంటాయి. ధరలు పెరిగినప్పుడు ప్రజలు కొనుగోలు చేయడం మానేస్తారు. దీంతో ఆర్థిక వ్యవస్థ మందగిస్తుంది. దీని కారనంగా దేశంలో మాంద్యం ముప్పు పెరుగుతుంది. ద్రవ్యోల్బణాన్ని 2 నుంచి 6శాతం పరిధిలోకి తీసుకురావాలని కేంద్ర ప్రభుత్వం ఆర్‌బిఐని ఆదేశించింది. గత 9 నెలలుగా ద్రవ్యోల్బణం పరిమితులకు మించి పెరగడం పరిస్థితులను విషమించడానికి కారణంగా మారుతోంది. ధరలు పెరగడం అంటే కిరాణా సామాగ్రి నుంచి పెట్రోల్, డీజిల్ వరకు అన్ని రేట్లు పెరిగి ఖరీదైనవిగా మారతాయి. ఈ సమయంలో చాలా మంది వైద్యం వంటి ముఖ్యమైన ఖర్చులను కూడా వాయిదా వేసుకుంటున్నారు. ఇదే సమయంలో ఇన్వెస్ట్‌మెంట్స్ కూడా నెగటివ్ రాబడిని అందిస్తున్నాయి. చాలా మంది డబ్బు ఖర్చు చేయడానికి వెనకాడుతున్నందున వస్తుసేవలకు డిమాండ్ తగ్గుతోంది. ద్రవ్యోల్బణం కారణంగా ప్రజలు తమ జీవనశైలిని కూడా మార్చుకుంటున్నారు. అధిక ద్రవ్యోల్బణం వల్ల బ్యాంకులు లోన్స్ ఇవ్వడం తగ్గిస్తాయి. ఎందుకంటే రేట్లు అధికంగా ఉండడం వల్ల తప్పనిసరి అయిన కొందరు మాత్రమే రుణాలు తీసుకుంటున్నారు. కాబట్టి డీఫాల్ట్ అయ్యే రిస్క్ కూడా చాలా ఎక్కువగానే ఉంటుంది. ఉన్న డబ్బును సేఫ్ పెట్టుబడి మార్గాల్లో ఇన్వెస్ట్ చేయడం ఉత్తమమని, వడ్డీ ఆదాయం ఆశతో ఇతరులకు అప్పుగా ఇవ్వడం అంత సురక్షితం కాదని ఆర్థిక నిపుణులు సూచిస్తున్నారు.




# ముహురత్ ట్రేడింగ్ ఇలా..




**ముంబై, అక్టోబరు 14:** దీపావళి రోజు చేసే ముహురత్ ట్రేడింగ్ సమయాన్ని ప్రకటించారు. 2022 అక్టోబరు 24న దీపావళి ముహురత్ ట్రేడింగ్ కోసం స్టాక్ మార్కెట్లు గంట పాటు పనిచేస్తాయి. ఈక్విటీ, ఈక్విటీ డెరివేటివ్ విభాగంలో ట్రేడిం గ్ సాయంత్రం 6:15 గంటలకు ప్రారంభమై రాత్రి 7:15 గంటలకు ముగుస్తుంది. ప్రీ-ఓపెన్ సెషన్ 6:00 ప్రారంభమై 6:08 ముగుస్తుంది. ఇక కమోడిటీ డెరివేటివ్ విభాగంలో ముహురత్‌ట్రేడింగ్ కూడా సాయంత్రం 6:15 గంటలకు ప్రారంభమై రాత్రి 7:15 గంటలకు ముగుస్తుంది. ట్రేడ్ సవరణకు 7:25 సాయంత్రం వరకు సమయం ఉంటుంది.

## మాంద్యానికి చేరువలో ఆర్థిక వ్యవస్థ: వరల్డ్ బ్యాంక్

**వాషింగ్టన్, అక్టోబరు 14:** ప్రపంచ ఆర్థిక వ్యవస్థ మాంద్యానికి అత్యంత దగ్గరగా ఉందని ప్రపంచ బ్యాంకు అధ్య క్షుడు డేవిడ్ మాల్‌పాస్ హెచ్చరించారు. ఈ నేపథ్యంలో పేదలను లక్ష్యంగా చేసుకొని వారికి మద్దతునందించాలని ప్రపంచ దేశాలకు పిలిపునిచ్చారు. 2023లో ప్రపంచ ఆర్థిక వృద్ధిరేటును 3శాతం నుంచి 1.9శాతానికి కుదించిన విషయాన్ని ఈ సందర్భంగా గుర్తుచేశారు. వాషింగ్టన్‌లో ప్రపంచ బ్యాంకు, అంతర్జాతీయ ద్రవ్యనిధి సంయుక్తంగా నిర్వహిస్తున్న వార్షిక సదస్సు సందర్భంగా విలేకరులతో మాట్లాడుతూ ఆయన ఈ వ్యాఖ్యలు చేశారు. అభివృద్ధి చెందుతున్న దేశాల్లో ద్రవ్యోల్బణం, వడ్డీరేట్ల పెంపు, పెట్టుబడుల కోత వంటి సమస్యలు పేదవర్గాలపై తీవ్ర ప్రభావం చూపుతాయని మల్‌పాస్ అన్నారు. ఇది ప్రపంచ బ్యాంక్ ఎదు ర్కొంటు న్న అతిపెద్ద సవాల్ అని తెలిపారు. దీని పరిష్కారానికి కృషి చేస్తున్నామని పేర్కొన్నారు. ఒక్కో దేశంలో ఒక్కో తరహా సమస్య ఉందని, వాటికి అనుగుణంగా పరిష్కారాలను కనుగొనే ప్రయత్నం చేస్తున్నామన్నారు. ఇప్పటికే కొన్ని దేశాలు వడ్డీ రేట్లను పెంచడం ప్రారంభించినట్లు తెలిపారు. వీటిలో కొన్ని మరిన్ని పెంపులు చేపట్టలేని స్థితికి చేరాయన్నారు.




## పెన్నార్‌కు రూ.1,167 కోట్ల ఆర్డర్లు

**ముంబై, అక్టోబరు 14:** ఇంజినీరింగ్ పరికరాల తయారీ సంస్థ పెన్నార్ గ్రూప్ సెప్టెంబర్‌లో రూ.1,167 కోట్ల ఆర్డర్లను దక్కించుకుంది. వీటిలో ఎన్‌టిపిసి రెనివేబుల్ ఎనర్జీ నుంచి కూడా ఆర్డర్ పొందామని పెన్నార్ ఇండస్ట్రీస్ కార్పొరేట్ స్ట్రాటజీ వైస్ ప్రెసిడెంట్ తెలిపారు. రాజస్థాన్‌లో ఎన్‌టిపిసి 500 మెగావాట్ల ఎసీ /625 మెగావాట్ల డిసిసోలార్ పివి ప్రాజెక్టు ఏర్పాటు చేస్తోంది. డిజైన్, సరఫరా, నిర్మాణం ప్రాతిపదికన పెన్నార్ ఇండస్ట్రీస్ 12.5 నెలల్లో ఈ ప్రాజెక్టును పూర్తి చేయాల్సి ఉంటుంది. మూడేళ్లపాటు కార్యకలాపాలు, నిర్వహణ బాధ్యతలు సంస్థ స్వీకరిస్తుంది అని వివరించారు.




Printed and Published by Gireesh Sanghi, CMD and Managing Editor on behalf of AGA Publications Ltd., at D.No. 396, Lower Tankbund, Hyderabad - 500 080 Phone : 2764 4999. Fax: 040-27642512, RNI No. 62142/95, Editor : *Damerla Sai Baba, *Responsible for selection of News under the PRB Act. Regd.: No.HSD/337/21-22 **Air Surcharge:** Delhi : 40 Ps.